RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :252 మంగళవారం, జనవరి 06, 2026 పేజీలు 20, వెల 5/-





## ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఐనవోలు మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. సిఎంను సోమవారం కలిసిన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆహ్వానపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఐనవోలు పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు.

## పోలవరం- నల్లమల్ల సాగర్

# ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

### ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం-నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. -మిగతా2లో



## మహిళా సాధికారితకు పెద్దపీట

- -మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి
- -ఉచిత బస్సుతో మహిళలకు దక్కిన భరోసా
- -ప్రతి మహిళను సభ్యురాలుగా చేర్చాలన్నదే లక్ష్యం
- -ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం వడ్డీలేని రుణాలు
- -అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సీతక్క సమాధానం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మహిళా సాధికారతకు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు. -మిగతా2లో

## రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

- •వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగం
- • పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల్లో స్పందన అంతంత మాత్రమే
- •మండలిలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకు రావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా



సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. -మిగతా2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

### ప్రభుత్వ పటిషన్ కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం





**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

•శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలి పెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ -మిగతా2లో



## అధికారులు హైదరాబాదుకు కేంద్ర జూట్ కార్పొరేషన్

### కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ లో ప్రశ్నించిన ఫలితం

### జనుము పంటతో రైతులకు మేలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో జూట్ ఎందుకు ప్రొడక్షన్ జరగడం లేదని డిసెంబర్లో జరిగిన పార్లమెంట్ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీలోని కేంద్ర జూట్ కార్పొరేషన్ స్పందించి అధికారులు హైదరాబాద్ తరలివచ్చి రాష్ట్ర అగ్రికల్చర్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సోమవారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరి మిర్చి పత్తి వంటి పంటలు వరుసగా వేయడం వల్ల పంట మార్పుడి లేకపోవడంతో -మిగతా2లో



## అతి త్వరలోనే వికలాంగులకు పెన్షన్ పెంచుతాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. అతి త్వరలోనే దివ్యాంగుల పెన్షన్లను పెంచుతామని, బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి బధిర విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ కళాశాలలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు దివ్యాంగుల పెన్షన్లను రూ.4,016 నుంచి రూ.6వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది.

## కొత్త సర్పంచ్‌లతో నేడు కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం

దమ్ముంటే జడ్పీ ఎన్నికలు పెట్టాలని దయాకర్రావు డిమాండ్

వివరాలు2లో

## ప్రశ్నిస్తే.. కారణం లేకుండా బయటకు పంపారు

### బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు



- వ్యక్తిగా వెళుతున్నా..శక్తిగా తిరిగి వస్తా
- హరీష్ రావు అవినీతికి అంతు లేదు
- సిద్దిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి
- కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కెసిఆర్
- ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగంతో కన్నీరు
- కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ పార్టీపై కవిత వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. -మిగతా2లో

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

•మరిన్ని టారిఫ్‌లు విధిస్తానంటూ హెచ్చరికలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను టార్గెట్ చేశారు. రష్యాతో భారత్ స్నేహంగా ఉండటాన్ని.. మరీ ముఖ్యంగా చమురు దిగుమతి చేసుకోవటాన్ని ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎలాగైనా రష్యా నుంచి భారత్‌ను దూరం చేయాలని భావిస్తున్నారు. -2లో



## సాహితీ ఇన్‌ఫ్రా స్కాం రూ. 3000 కోట్లుగా తేల్చిన సిసిఎస్ పోలీసులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రియల్ ఎస్టేట్ పేరిట భారీ మోసానికి పాల్పడ్డ సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు నాలుగేళ్ల విచారణ అనంతరం మొత్తం రూ. 3000 కోట్ల రూపాయల స్కామ్‌గా దీనిని తేల్చారు. 'ప్రీ లాంచ్ ఆఫర్' పేరుతో అతి తక్కువ ధరకు ప్లాట్లు, ఫ్లాట్లు ఇస్తామంటూ వేలాది మంది కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేశారు సాహితీ యాజమాన్యం. -మిగతా2లో





## తెలంగాణలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం

### నాటి బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ విధానాలే కారణం

### ఎబివిపి మహాసభల్లో కేంద్రమంత్రి బండి సంజయ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండేళ్ల పాలన ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ





చిన్నాభిన్నమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే కాంగ్రెస్ పాలనలో -12

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

**-మొదటిపేజీ తరువాయి:** ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించా రంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎస్ఎల్పీలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రాధాకిషన్‌రావు, హరీశ్‌రావులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరీశ్‌రావు, రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కూడా చేపట్టారు. అయితే ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు అదే ఏడాది డిసెంబర్ 4న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ గత ఏడాది మార్చి 20వ తేదీన ఆదేశాలిచ్చింది. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జూన్ 18న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ పిటిషన్లను కొట్టివేసింది.

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

**-మొదటిపేజీ తరువాయి:**ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు.ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇక ఈ కేసులో దర్యాప్తు పూర్తిచేయడానికి సిట్‌కు కేరళ హైకోర్టు మరో ఆరువారాల గడువు ఇచ్చింది. జనవరి 19న ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికను న్యాయస్థానానికి సమర్పించనుంది.

## కొత్త సర్పంచ్‌ల్తో నేడు కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం

**-మొదటిపేజీ తరువాయి:** దమ్ముంటే జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సవాలు విసిరారు. అప్పుడే కేసీఆర్ పాలన బాగుందో, రేవంత్ పాలన బాగుందో తేలిపోతుందని స్పష్టం చేశారు. జనగామలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పెంబర్తి నుంచి జనగామ చౌరస్తా మీదుగా సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ కన్వెన్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లతో కేటీఆర్ ఆత్మీయ సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏర్పాట్లను సోమవారం నాడు ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 50 శాతానికిపైగా సర్పంచ్‌లను గెలుచుకున్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల డైవర్షన్ కోసమే కేసీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు.

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

**-మొదటిపేజీ తరువాయి:** అధిక సుంకాలు విధిస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే భారత్‌నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న చాలా వస్తువులపై 50 శాతం టారిఫ్‌లు విధించారు. భారత వ్యాపారాన్ని దెబ్బ తీసేలా దారుణంగా వ్యవహరిస్తున్నారు. మరోసారి భారత్, రష్యా వాణిజ్య ఒప్పందాలపై ఆయన ఫైర్ అయ్యారు. మేరకు వైట్ హౌస్.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఆడియోను సోమవారం మీడియాకు విడుదల చేసింది. ఆ ఆడియోలో ఏముందంటే..' అమెరికాతో భారత్ వాణిజ్య లావాదేవీలు కొనసాగిస్తోంది. భారత్ వాణిజ్య లావాదేవీలపై త్వరలో సుంకాలు పెంచుతా. భారత్ నన్ను సంతోషపెట్టాలని కోరుకుంటోంది. ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ప్రధాని మోదీకి తెలుసు. నన్ను సంతోషపెట్టడం భారత్‌కు చాలా ముఖ్యం' అని చెప్పుకొచ్చారు. కాగా, గతంలో భారత్‌పై అమెరికా 50 శాతం టారిఫ్‌లు విధించింది. ఇందులో 25 శాతం టారిఫ్‌లు కేవలం రష్యాతో ఆయిల్ దిగుమతి చేసుకుంటున్న కారణంగా విధించింది. డొనాల్డ్ ట్రంప్ చెబుతున్న దాని ప్రకారం అమెరికా అత్యధిక టారిఫ్‌లు వేసిన దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంది. రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటున్న నేపథ్యంలో బైలటెరల్ ట్రేడ్ అగ్రిమెంట్స్ (బీటీఏ) చేసుకోవాలని ఇండియా చూస్తోంది. అతి త్వరలో ఇందుకు సంబంధించిన అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది.భారత్‌పై మరిన్ని టారిఫ్‌లు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

## సాహితీ ఇన్‌ఫ్రా స్కాం రూ. 3000 కోట్లుగా తేల్చిన సిసిఎస్ పోలీసులు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ కేసులో మొత్తం 64 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా అమీన్‌పూర్‌లోని శర్వాణి ఎలైట్ ప్రాజెక్ట్‌కు సంబంధించి 17 కేసులు ఉన్నాయి. ఈ 17 కేసుల్లో రూ. 500 కోట్లు పైగా వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.కంపెనీ యాజమాన్యంలోని సాహితీ లక్ష్మీనారాయణ వసూలు చేసిన డబ్బులను సొంత ప్రయోజనాలకు ఉపయోగించారని ఆరోపణలు ఉన్నాయి. మొత్తం 13 మంది నిందితులపై అభియోగాలు నమోదు చేసిన జజూ టీం, పలు కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ స్కాం వల్ల వేలాది మంది మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయి. బాధితులు గతంలో ధర్నాలు, నిరసనలు చేశారు. పోలీసుల విచారణ కొనసాగుతోంది. మిగతా కేసుల్లోనూ త్వరలో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని అధికారులు తెలిపారు.

## పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

**-మొదటిపేజీ తరువాయి:** సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్షంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ- గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మహిళా సాధికారితకు పెద్దపీట

**-మొదటిపేజీ తరువాయి:** మహిళా సాధికారత, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ప్రతి మహిళ ఎస్‌జీహెచ్ సభ్యురాలుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి పండు ముదుసలి వరకు మహిళా సంఘం సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 250 ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ మంత్రి సీతక్క తెలిపారు. క్యాంటీన్ల నిర్వహణ, పెట్టుబడి కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు 10 రోజులపాటు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 130 క్యాంటీన్లు చేసినట్లు వివరించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇది మహిళలకు భద్రతతో పాటు ఆర్థికంగా ఉపశమనాన్ని కలిగించే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళల రోజువారీ జీవనాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన అవకాశాలు, వనరులు కల్పిస్తూ వారి ఆర్థిక బలాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి వృద్ధ మహిళల వరకు అందరినీ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. ఈ విధంగా మహిళలందరినీ ఒక వ్యవస్థలోకి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగ మహిళల కోసం ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. వీరి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి.. వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయితే సోమవారం కూడా బీఆర్ఎస్ సభకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. శాసనసభ, శాసనమండలి సమావేశాలకు హాజరుకావొద్దని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. సభలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వటంలేదని.. అందుకు నిరసనగా బీఆర్ఎస్ అసెంబ్లీని బహిష్కరించిన విషయం తెలిసిందే.

## రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

**-మొదటిపేజీ తరువాయి:** శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు. పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బోనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. 'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలక్ట్రికల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పిడిసీఎల్లో 41 086 కనెక్షన్లు.. మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదు' అని డిప్యూటీ సీఎం చెప్పారు.

## ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు

**-మొదటిపేజీ తరువాయి:** బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకు పడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించ లేదన్నారు. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు. 'ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు. ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీసుకెళ్ళాను.నీళ్ళ విషంలో గత పాలకులు చేస్తోన్న తప్పునే.. ప్రస్తుత పాలకులు చేస్తున్నారు.' అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవితఅన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది. ఒక్క వర్షానికే సిద్దిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను. అమరవీరులను బీఆర్ఎస్ ఎప్పుడూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాలనూ పట్టించుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నోసార్లు అడిగాను. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగా. కాళేశ్వరం విషయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలపై పార్టీలో ఉన్న ఒక్క పెద్ద నాయకుడు కూడా మాట్లాడలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేరు చెప్పాను'అని కవిత అన్నారు. ఈ క్రమంలో కవిత కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక రాబోతోందని చెప్పారు. రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి మారుతుందని ఆమె ప్రకటించారు. 'ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. రాష్ట్రంలో ఓ కొత్త రాజకీయ వేదిక రాబోతోంది. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా. అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతా. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా తిరిగివస్తా' అని కవిత వ్యాఖ్యానించారు.

## అధికారులు హైదరాబాదుకు కేంద్ర జూట్ కార్పొరేషన్

**-మొదటిపేజీ తరువాయి:** ఎక్కువయ్యాయని అదేవిధంగా భూసారైనా దెబ్బతింటుందని ఆయా పంటలకు విపరీతంగా పురుగుమందులు రైతులు కొట్టడంతో ఆర్థికంగా నష్టపోవడంతో పాటు భూసారం దెబ్బ తినడం వాతావరణం కలుషితమవుతుందన్నారు.ప్రత్యామ్నాయ పంటను కేంద్ర జూట్ అధికారులు రాష్ట్ర అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులను జనుము పంట వేసే విధంగా ప్రోత్సహించినట్లయితే ప్రోత్సహించి రైతులు కు మేలు జరుగుతుందన్నారు.రైతుల్లో అవగాహన లేకపోవడం వల్లనే సాంప్రదాయ పంటలు వేసి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జలువ పంట వేసినట్లయితే వంద రోజుల్లో కూతకు వస్తుందని అదే విధంగా వాటి విత్తనాలకు బంగ్లాదేశ్ దేశంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రం లాంటి వీటి విత్తనాలకు విపరీతమైన గిరాకీ ఉందన్నారు. కేవలం గోన సంచులే తయారీ కాదు ఆ ప్రాంతాల్లో పంట వేసిన 30 రోజుల తర్వాత కోసి ఆకుకూరగా తింటారని మన ప్రాంతంలో పాలకూర చుక్కకూర గంగబాయలు కూర లాగా అక్కడ నిత్యం వాడుతారని చెప్పారు.పత్తి మిరప వరి వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటగా జనుము సాగు చేస్తున్నట్లయితే రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు రెండో పంటగా ఇతర పంటలు కూడా వేస్తే భూసారం పెరిగి ఉండడం వల్ల ఆ పంటలు కూడా దిగుబడి బాగా వచ్చి ఆదాయం పొందుతారు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని పత్తిలో గులాబీ రంగు తెగులు మిర్చిలో బొబ్బెర తెగులు గత 15లుగా విధులు మించిన పట్టించుకోలేదన్నారు. వ్యవసాయ శాఖని నిర్వీర్యపరచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే సబ్సిడీతో తైవాన్ స్పెయర్లు కల్టివేటర్లు రోటవేటర్లు పవర్ టిల్లర్లు సబ్సిడీపై అందించిన విషయం గుర్తు చేశారు. కేంద్రం నుండి జూట్ కార్పొరేషన్ అధికారులు తెలంగాణ రాష్ట్రంలో జనుము పంటపై ప్రోత్సహించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించేందుకు వచ్చిన. కళ్యాణ్ కుమార్, మహదేవ్ దత్తలతో తాజ్ దక్కన్ హోటల్లో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర జూట్ కార్పొరేషన్ రాష్ట్ర వ్యవసాయ అధికారులు రైతులను చైతన్యపరిచి తెలంగాణ రాష్ట్రంలోజనుము పంట విరివిగా పండించే విధంగా అదేవిధంగా గోనె సంచులు తయారయ్యే పరిశ్రమను ఏర్పాటు చేయాలని రైతులను ఆదుకోవాలని అన్నారు.

# 'అందరివాడు' కు ఆత్మీయ సన్మానం

-ఆర్యవైశ్య మహాసభ వేదికగా సేవా సంకల్పం
-టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సత్కారం

తెలంగాణ పత్రిక జనవరి 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం గుట్టల బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం, అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య సమాజానికి చెందిన నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభకు విశేష ప్రాధాన్యత లభించింది. ఐక్యతే బలమనే భావన సమావేశమంతా ప్రతిధ్వనించింది. సమావేశంలో ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ ఆర్యవైశ్య చైర్మన్లు, వార్డు సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్, జూబ్లీ క్లబ్, వివిధ దేవాలయాల పాలకవర్గాలకు ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధులను వేదికపై ఘనంగా సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత





ప్రయోజనాలకంటే సమాజ హితానికే ప్రాధాన్యం ఇవ్వాలని, సమిష్టి కృషితోనే ఆర్యవైశ్య సమాజానికి గౌరవం పెరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ । హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తిను ఆహ్వానించి, 'అందరి వాడు' గా గుర్తింపు పొందిన ఆయనను సభ వేదికపై ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. నిష్పక్షపాత జర్నలిజంతో ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి స్వరంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బాధ్యతాయుతమైన మీడియా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిపారు. సేవా కార్యక్రమాల విస్తరణ, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, సాంస్కృతిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగాలని తీర్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ఇల్లంతకుంట వాసవి వనిత క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం

-పదిమందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తాం.

హుజూరాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక)

ఇల్లందకుంట ఆర్య వైశ్య సేవా సంస్థాన్ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 107ఎ రీజియన్ వి జోన్ ×× లో వాసవి క్లబ్ ఇల్లందకుంట ప్రెసిడెండ్ కండెం వేణు స్పాన్సర్ ద్వారా వాసవి వనిత క్లబ్ ఇల్లందకుంట నూతన క్లబ్ ఇనాగ్రేషన్, ఇన్స్టలేషన్ చేసుకోవడం జరిగినది. అధ్యక్షులు గా నూక సరిత కార్యదర్శి గుండా రజిని కోశాధికారి గా గోలి శకుంతల ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశాన్ని కల్పించిన వాసవి వనిత క్లబ్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు మాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్నామని వాసవి వనిత క్లబ్ సేవలను పదిమందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ (మల్టిపుల్) ఇల్లందుల కిశోర్ కుమార్ ,జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్, రీజియన్ 5 ఇంచార్జ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) పవిత్రం శ్రీనివాస్,జిల్లా కోశాధికారి కుంకుమట్టి వెంకటేశ్వర్లు ,వైస్ గవర్నర్ తంగళ్లపల్లి రాజభాస్కర్ , ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గంప సురేందర్ ,రీజియన్ చైర్పర్సన్ రామిడి శ్రీనివాస్, రీజియన్ సెక్రటరీ గుండా కేదారి,జోన్ చైర్పర్సన్ అయితు రమేష్, ఇల్లందకుంట సెక్రటరీ చిదురాల వెంకటేశ్వర్లు కోశాధికారి గుండా అన్వేష్ సభ్యులు పాల్గొన్నారు.




# ప్రజావాణి సమస్యల పరిష్కార వేదికగా నిలవాలి --- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య









-ప్రజావాణి కి 39 అర్జీలు.

సంగారెడ్డి, డిసెంబర్ జనవరి 05

ప్రజావాణి కార్యక్రమము ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిలవాలని, అందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకుసూచించారు . కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డి ఆర్ వో పద్మజారాణిలతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఉద్యోగ కల్పన,తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనిరింగ్, విద్యుత్, వ్యవసాయ, హార్టికల్చర్, విద్య, హౌసింగ్, లేబర్, పి డబ్ల్యూ డి, మిషన్ భగీరథ, మున్సిపల్, పోలీస్, మైనారిటి వెల్ఫేర్ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకుఆదేశించారు.ప్రజావాణి లో 39 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమమని , అర్జి దారుల సమస్యలను వేగ వంతంగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి ఆర్ ఓ పద్మజారాణి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు .

# విద్యుత్‌నగర్ అంశాన్ని రాజకీయంగా మలచొద్దు : ప్రభాకర్ రెడ్డి, రవీందర్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 5 తెలంగాణ పత్రిక

విద్యుత్‌నగర్‌ను తెల్లాపూర్ సర్కిల్‌లో కలపాలన్న అంశాన్ని రాజకీయ వేదికగా మార్చడం సరికాదని తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకమరి ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రవీందర్ అన్నారు. తెల్లాపూర్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్షను తాము వ్యతిరేకించడం లేదని, అయితే ఈ సమస్యను పార్టీలకతీతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చామని తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులపై అసత్య ప్రచారం చేయడం తగదని హెచ్చరించారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా తెల్లాపూర్ మున్సిపాలిటీని జీహెచ్‌ఎంసీలో కలపడం ఆనందకరమని పేర్కొన్నారు. భారతీనగర్ డివిజన్‌లో వార్డు మెంబర్లు ఉండటంతో పాటు, ఆన్‌లైన్ సేవల ద్వారా ప్రజలకు పనులు సులభంగా జరుగుతున్నాయని, పరిపాలనా పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు స్పష్టం చేసినట్లు తెలిపారు. అయితే డివిజన్ కార్యాలయం తెల్లాపూర్‌లో ఉంటే ప్రజలకు మరింత అనుకూలంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేదా జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట కలిసి ధర్నా చేద్దామని సవాల్ విసిరారు. ఎమ్మెల్యేకు వినతిపత్రాలు ఇచ్చింది కూడా వారేనని గుర్తు చేశారు. సమావేశంలో భారతి నగర్ కార్పొరేటర్ సిందు ఆదర్శ్ రెడ్డి ఒకటే డివిజన్‌గా కొనసాగించాలని కోరిన విషయాన్ని వెల్లడించారు. తెల్లాపూర్‌ను తండ్రితో, బీహెచ్ఈఎల్‌ను తల్లితో పోల్చుతూ, విద్యుత్‌నగర్‌ను భారతీనగర్ డివిజన్‌లో కలపడం తప్ప మరెక్కడికీ కలపలేదని వ్యాఖ్యానించారు. గత పాలకుల వైఫల్యాల వల్లే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని విమర్శించారు. ఎంఐజీ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుండటంతోనే కొందరు ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. నిజాయితీ ఉంటే ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. ఎంఐజీ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రవీందర్, తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలకమరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వాజిద్, మాజీ వార్డు సభ్యుడు తూర్పు శీను, కాలనీ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీమ్, నాయకులు కృష్ణ, అరుణ్ గౌడ్, బాబు గౌడ్, సీనియర్ నాయకులు మాధవ రెడ్డి, మురళి, అక్రమ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఎంఐజీ ఫేజ్2 నివాసితులు పాల్గొన్నారు.



# నిషేధిత చైనా మాంజ అమ్మకాలు.. ముగ్గురిపై కేసులు నమోదు

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 5 తెలంగాణ పత్రిక




బొల్లారం పరిధిలోని మల్లన్న బస్తీలో నిషేధిత చైనా మాంజను అక్రమంగా విక్రయిస్తూ, నిల్వ ఉంచిన ముగ్గురు దుకాణదారులపై బొల్లారం పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీసుల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఈ అక్రమ వ్యాపారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, చిల్కుల వినోద్ రెడ్డి (జ్యోతి డిజిటల్ సర్వీస్ షాప్), శివ జనమ్ విశ్వకర్మ (శ్రీహాన్స్ స్టేషనరీ షాప్), బీరమ్ అశోక్ రెడ్డి (హిందూ కిరాణా షాప్)లు నిషేధిత చైనా మాంజను విక్రయిస్తూ, నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఈ ఘటనలో దీచీూ యాక్ట్‌తో పాటు పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం మూడు కేసులు నమోదు చేసి, మొత్తం 318 నిషేధిత చైనా మాంజ బండల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు బొల్లారం ప్రాంత వ్యాపారస్థులకు హెచ్చరిక జారీ చేశారు. నిషేధిత చైనా మాంజను విక్రయించినా లేదా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిషేధిత చైనా మాంజ వల్ల మనుషులకే కాకుండా పక్షుల ప్రాణాలకు కూడా తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతుందని పోలీసులు తెలిపారు.

# పశువుల ఆసుపత్రిలో డాక్టర్ నియామకం కోసం వినతి పత్రం

బుగ్గారం మండలం (తెలంగాణ పత్రిక) జనవరి 5



బుగ్గారం మండలం మద్దునూరు గ్రామంలో గల పశువుల ఆసుపత్రికి పూర్తిస్థాయి డాక్టర్ లేక,ఉన్న ఇన్చార్జి డాక్టర్ సరిగా ఆసుపత్రికి రాకపోవడంతో రైతులు పశువులకు వైద్యం చేయించ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పూర్తిస్థాయి డాక్టర్ ను నియమించాలని గ్రామ సర్పంచ్ గాలిపెల్లి భారతి మహేష్ గ్రామస్తులతో కలిసి ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# జ్ఞాపకాలను గుర్తుచేసిన 'హోంకమింగ్2025'



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 5 తెలంగాణ పత్రిక

హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఇటీవల పూర్వ విద్యార్థుల సమ్మేళనం 'హోంకమింగ్2025'ను ఘనంగా నిర్వహించినట్లు డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రస్తుత విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, ఉమ్మడి వారసత్వం, శాశ్వత బంధాలను స్మరించుకునే చిరస్మరణీయ మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుని, వ్యక్తిగత అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. అలాగే తమ వృత్తిపరమైన ప్రయాణాలపై అవగాహనను ప్రస్తుత విద్యార్థులకు అందించినట్లు డైరెక్టర్ తెలిపారు. అర్థవంతమైన సంభాషణలకు ఈ హోంకమింగ్ శక్తివంతమైన వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. ఇది విద్యార్థుల్లో ప్రేరణను పెంపొందించడంతో పాటు, విద్యాసంస్థ మరియు దాని పూర్వ విద్యార్థుల మధ్య జీవితకాల బంధాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ శాశ్వత వారసత్వానికి, బలమైన విద్యా సమాజాన్ని నిర్మించాలనే దాని నిబద్ధతకు ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా, మధుర జ్ఞాపకంగా మార్చిన పూర్వ విద్యార్థులు, అతిథులందరికీ డైరెక్టర్ మిశ్రా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ముఖ్యంగా పూర్వ విద్యార్థుల సమన్వయకర్త స్నేహ ఎస్. రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆమె చేసిన సూక్ష్మ ప్రణాళిక, సమన్వయం ఈ కార్యక్రమం విజయానికి కీలకంగా నిలిచాయని ప్రశంసించారు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సమాజం, ఉమ్మడి చరిత్ర, సామూహిక వృద్ధి ప్రాముఖ్యతను గుర్తుచేసే శక్తివంతమైన సాధనంగా ఈ హోంకమింగ్ నిలిచిందని డైరెక్టర్ తెలిపారు. ఈ సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ, రాబోయే తరాల్లో చెందిన భావాన్ని పెంపొందించేందుకు గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాలు గొన్న శంషుద్దీన్పూర్ సర్పంచ్ నరేష్ కుమార్



తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్:జనవరి 5:న్యూస్ :-

ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శంషుద్దీన్పూర్ గ్రామంలో అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గారు మరియు గ్రామ సర్పంచ్ డ్వాక్రా మహిళలు పాల్గొనడం జరిగింది.

# కొండగట్టు గిరిప్రదక్షిణ కొరకు రోడ్డు పరిశీలన

-అరుణాచలం, సింహాచలం తరహాలో గిరిప్రదక్షిణ ఏర్పాట్లకు ప్రణాళిక రూపకల్పన.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.



మల్యాల మండలం (తెలంగాణ పత్రిక) జనవరి 5

ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంతంలో భక్తులు గిరిప్రదక్షిణ చేయడానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సోమవారం కొండగట్టులోని రోడ్డు మార్గాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండగట్టు ఆలయం చుట్టూ భక్తులు గిరిప్రదక్షిణ చేయడానికి కావాల్సిన ఏర్పాట్ల గురించి రెవిన్యూ,ఫారెస్ట్, ఆర్ & బి.పంచాయతీ రాజ్,సంబంధిత అధికారులతో పరిశీలించడం జరిగిందని తెలిపారు.గిరి ప్రదక్షిణ కొరకు ముఖ్యంగా రోడ్డు విస్తారంగా ఉండాలని మార్గ మధ్యలో భక్తులకు త్రాగునీరు, శౌచాలయాలు,విశ్రాంత కేంద్రాలు, తదితర అంశాల గురించి సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.అలాగే గిరిప్రదక్షిణ కొరకు అంచనా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అరుణాచలం, సింహాచలం తరహాలో గిరిప్రదక్షిణ ఏర్పాట్ల కు ప్రణాళిక చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఇందుకుగాను దాదాపు 40 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు,విద్యుత్ దీపాలు,అటవీ శాఖ అనుమతుల గురించి, పనుల అంచనా వ్యయాల గురించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్,జిల్లా అటవీ శాఖ అధికారి మాదాసు రవి ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్,కొండగట్టు ఈవో శ్రీకాంత్ రావు,సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న హుల్గెర సర్పంచ్

-గొల్ల. నరసింహ యాదవ్ సర్పంచ్





తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ :జనవరి 5:న్యూస్ :-

నేటి కాలంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత పనులు చేయడానికి ఆలస్యం చేస్తారు. కానీ హులగేరా సర్పంచ్ గారు. తను ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాడు. అందులో భాగంగా గ్రామంలో ఉన్న వీధి దీపాలను తన సొంత డబ్బులతో వేయించడం జరిగింది. ఉల్గేరా సర్పంచ్ గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని గ్రామ ప్రజలు సంతోషపడుతున్నారు.

# పటాన్చెరు కేంద్రంగా నూతన ఏసిపి కార్యాలయం ఏర్పాటు చేయండి

-సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డిని కోరిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 5 తెలంగాణ పత్రిక

పటాన్చెరు నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు డివిజన్ పరిధిలో పరిపాలన సౌలభ్యం, ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన ఏసిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సైబరాబాద్ కమిషనర్ రమేష్ రెడ్డిని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం ఉదయం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ రమేష్ రెడ్డితో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొంది.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా చేపడుతున్న పోలీస్ స్టేషన్ల విభజన ప్రక్రియను ప్రజల అవసరాలకు, అభిప్రాయాలకు అనుగుణంగా చేపట్టాలని ఇప్పటికే డిజిపి శివధర్ రెడ్డికి సైతం విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ప్రధానంగా.. పటాన్చెరు నియోజకవర్గ కేంద్రంగా పనిచేయాల్సిన ఏసిపి కార్యాలయాన్ని.. ఆర్సీపురం పేరుతో ఆర్ సి పురం కేంద్రంగా ఏర్పాటు చేశారని.. దీని మూలంగా స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. పటాన్చెరు పట్టణంలో జాతీయ రహదారికి అనుకొని.. ప్రజలందరికీ అనువుగా అధునాతన సౌకర్యాలతో ఇటీవల 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో డీఎస్పీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని.. పనులు సైతం ప్రారంభమయ్యాయని తెలిపారు. నూతన భవనంలో పటాన్చెరు పేరుతో ఏసిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్ ను నార్సింగి ఏసిపి కార్యాలయం పరిధిలోకి చేర్చారని.. రామచంద్రపురం ఏసిపి పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్ కి బదులుగా కొల్లూరు పోలీస్ స్టేషన్ ను చేర్చాలని కోరారు. దీని మూలంగా పరిపాలనా పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. పటాన్చెరు కేంద్రంగా పనిచేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ విభజన ప్రక్రియలో ఇస్నాపూర్ పరిధిలోకి వెళ్లడం



జరిగిందని.. పటాన్చెరు కేంద్రంగా నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ రమేష్ రెడ్డి .. త్వరలోనే ఇందుకు సంబంధించి సానుకూల నిర్ణయాలు తీసుకోవడంతోపాటు.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

# ఘనంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 5

జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు జీవన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రేన్ సాయంతో జీవన్ రెడ్డి కి భారీ గజమాల వేసి అభిమానం చాటుకున్నారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డి పై రూపొందించిన పాటను ఆవిష్కరించారు.అభిమానుల
నినాదాలు,చప్పట్లు,కేరింతల మధ్య జీవన్ రెడ్డి భారీ కేక్ కట్ చేశారు.విద్యార్థి దశలో ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి అడుగుపెట్టాను. రాజకీయాలకు,మతాలు,కులాలకు అతీతంగా ప్రజలు మద్దతు తెలుపడంతో మల్యాల పంచాయతీ సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యను.ప్రగతిశీల భావాలతో ప్రజల మన్ననలు పొందాను. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవ చేసి జగిత్యాల ప్రాంతానికి గుర్తింపు తీసుకువచ్చాను. జవాబుదారీతనం తో జగిత్యాల అభివృద్ధికి కృషి చేశాను. నిరుపేద వర్గాల ప్రజలు ఇందిరమ్మ ఇళ్లు అందించి, ఆత్మ స్థైర్యం నింపారు.శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ తో సాగు నీరు, త్రాగు నీరు అందుబాటులోకి తీసుకురావడంతో సస్యశ్యామలం అయింది.దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసే రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. యువకులను ప్రజా స్వామ్యం లో భాగస్వాములను చేయాలనే సంకల్పంతో రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సు 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించారు. 73,74 రాజ్యాంగ సవరణలతో స్థానిక సంస్థలను బలోపేతం చేశారు. స్థానిక సంస్థల బలోపేతం కోసం నిధులు మంజూరు చేసారు.కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానంతో ప్రజా స్వామ్యం పరిఢవిల్లుతోంది.ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని కేసిఆర్ కూడా ఒప్పుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల జన్మ హక్కు అని తెలంగాణ కోసం ఉద్యమించారు అని గుర్తు చేశారు.దశాబ్ద కాలంగా కాంగ్రెస్ కార్యకర్తల పోరాట ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.సుదీర్ఘ ప్రజా జీవితంలో ప్రజా సమస్యల కోసం పోరాటం చేయడం నా బాధ్యతగా భావించి, ప్రజాసేవలో నాలుగు దశాబ్దాలు పదవి ఉన్న లేకున్న,రాజ్యాంగం పట్ల నిబద్ధకలిగిన పౌరుడిగా సేవ చేస్తున్న.రాజ్యాంగ పరిరక్షణ కోసం రాజ్యాంగానికి తూట్లు పొడిచే వారిని నిలువరించడం,ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాధ్యత అని పిలుపు నిచ్చారు.ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్రం అంతా టీడీపీ గెలుపొందితే,జగిత్యాలలో మాత్రం కాంగ్రెస్ జెండా ఎగురవేసింది. పాండవులు అజ్ఞాత వాసం ముగిసిన తర్వాత విజయం సాధించారని గుర్తు చేశారు.మున్సిపల్ ఎన్నికలతో మన అజ్ఞాతవాసం ముగుస్తుంది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.వలసదారులు అడ్డదారిలో రావాలని చూస్తే సహించేది లేదు.శ్రీరామ చంద్ర మూర్తి ఆదర్శం.అందరికీ సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టం.50 ఏళ్లుగా అవిశ్రాంతంగా ప్రజా సేవ చేస్తున్న. జీవితం ఉన్నంత కాలం ప్రజల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తా అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.




# భిక్కనూరులో 'పరిశ్రమ' సెగ:
# ఊపిరి పీల్చుకోనివ్వండి మహాప్రభో అంటున్న ప్రజలు!

కామారెడ్డి, జనవరి 05, ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రం ప్రస్తుతం ఒక రణరంగాన్ని తలపిస్తోంది. ఫ్యూజెస్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన 'పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ' ఇప్పుడు స్థానిక ప్రజలు, యువత మరియు అధికారుల మధ్య తీవ్ర ఉద్రిక్తతకు దారితీసే అవకాశం ఉంది. పట్టణానికి చెందిన యువత గళం ఒక తాటిపైకి వచ్చి పరిశ్రమలు వద్దు పల్లెటూరు ముద్దు అంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా 7వ తారీకు భిక్కనూరు బంద్! పిలుపునివ్వడం జరిగింది. కొత్త కంపెనీ ఏర్పాటును ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టుగా సమాచారం. గ్రామంలో ఇప్పటికే ఉన్న పరిశ్రమల వల్ల వాయు, జల కాలుష్యం పెరిగిపోయిందని, కొత్తగా మరో హెల్త్ కేర్ (ఫార్మా/కెమికల్) కంపెనీ వస్తే తమ భవిష్యత్తు అంధకారమవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బంద్ పిలుపుతో వ్యాపార, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూతపడే పరిస్థితి కనిపిస్తోంది. ఇట్టి విషయాన్ని ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు.

**ప్రజల ఆవేదన: "ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతకలేం"**

గ్రామస్తుల వాదన ప్రకారం.. ప్రస్తుతం ఉన్న ఒక్క పరిశ్రమతోనే భూగర్భ జలాలు కలుషితమై, వింత వ్యాధుల బారిన పడుతున్నారు. "ఉన్న పరిశ్రమతోనే పడరాని పాట్లు పడుతుంటే, మళ్ళీ ఇంకో కంపెనీ తెచ్చి మా ప్రాణాలతో చెలగాటం ఆడుతారా?" అని స్థానికులు అధికారులకు ప్రశ్నలు సంధిస్తున్నారు. అభివృద్ధి పేరుతో వినాశనాన్ని ఆహ్వానించలేమని వారు స్పష్టం చేస్తున్నారు. రాబోయే తరాలకు అయినా ఒక మంచి గ్రామాన్ని అందిద్దాము అనే ఉద్దేశంతో ఇప్పుడు ఈ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంటున్నారు.

**ప్రజాభిప్రాయమా? ప్రభుత్వ నిర్ణయమా?**

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ అనేది కేవలం కాగితాలకే పరిమితం అవుతుందా లేక ప్రజల ఆకాంక్షలకు విలువనిస్తుందా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. కంపెనీల నుండి వెలువడే వ్యర్థాలు సరైన పద్ధతిలో శుద్ధి చేయకపోతే స్థానిక వ్యవసాయం, పశుగ్రాసంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అంతటితో ఆగకుండా భూగర్భ జలాలు పూర్తిగా కలుషితం అయిపోయి రానున్న కాలంలో రానున్న కాలంలో తాగడానికి మంచి నీరు కూడా లేనటువంటి పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు భావిస్తున్నారు. గతంలో వచ్చిన పరిశ్రమలు ఇచ్చిన హామీలను (ఉద్యోగ అవకాశాలు, కాలుష్య నివారణ) నెరవేర్చకపోవడం వల్లే ప్రజల్లో ఈ స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఒకవైపు నరకం అనుభవిస్తూనే మళ్లీ ఇంకో పరిశ్రమకు పురుడు పోసుకోవడం తమ వల్ల కాదని తాము భరించలేమని ప్రజలందరూ ముక్తకంఠంతో నినదిస్తున్నారు. ఒకవైపు పారిశ్రామికాభివృద్ధి, మరోవైపు ప్రజారోగ్యం.. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడంలో యంత్రాంగం విఫలమైతే ప్రజాపోరాటం మరింత ఉధృతమయ్యే ప్రమాదం ఉంది.

**గెలుపు ఎవరిది?**

నిర్బంధాల మధ్య పరిశ్రమలు వస్తాయా? లేక ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల నిరసన విజయం సాధిస్తుందా? భిక్కనూరు యువత పట్టుదల చూస్తుంటే ఈ పోరాటం అంత సులువుగా ముగిసేలా లేదు. రేపు జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణలో అధికారులు ప్రజల గళాన్ని వింటారో లేక కంపెనీ వైపే మొగ్గు చూపుతారో వేచి చూడాలి.

## కలిమిచెర్ల రమేష్ గుప్తని పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 05

కల్వకుర్తి పట్టణంలో ఇటీవల రమేష్ గుప్త కుమారుడు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రమేష్ గుప్త నివాసానికి వెళ్లి మరియు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,ఇలాంటి సమయంలో మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి ప్రెసిడెంట్ శ్రీధర్ గుప్త తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యూసఫ్ బాబా,శ్రీపతి, శేఖర్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా పద్ధతులు పాటించాలి. సబ్ జడ్జి కె. సురేష్






కోదాడ: జనవరి 05(తెలంగాణ పత్రిక)

జాతీయ రోడ్డు భద్రతా దినోత్సవం సందర్భంగా సోమవారం మండల లీగల్ సర్వీసు కమిటీ ఆధ్వర్యంలో జడ్జీలు,న్యాయవాదులు ట్రాఫిక్ పోలీసులు,పారాలీగల్ వాలంటీర్లు,డ్రైవర్లు కోదాడ కోర్టు నుండి గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా తెలంగాణ తల్లి(నాగార్జున హోటల్) సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ మాట్లాడుతూ. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పిలుపు మేరకు రోడ్డు సురక్షా అభియాన్ లో భాగంగా రోడ్డు భద్రతపై, చట్టపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. రోడ్డు సేఫ్టీ మెథడ్స్ను పాటించాలన్నారు. రోడ్డుకు ఎడమవైపున డ్రైవ్ చేయాలని, మద్యం సేవించిగాని,ట్రిపుల్ రైడ్ గాని చేయరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని,హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన సూచించారు. రోడ్డు భద్రతా విషయంలో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య,1వ,2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఎండి. ఉమర్, సయ్యద్ జాకీయా సుల్తానా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్. సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కోదూరు వెంకటేశ్వరరావు, చలం, గట్లనర్సింహారావు, ఎస్.కె రహీం, పాషా, బండి వీరభద్రరావు, ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి,హెడ్ కానిస్టేబుల్ గంటసత్యనారాయణ ,కోర్టు, పోలీసు సిబ్బంది మరియు మండల లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది మౌనిక, ఫర్వీన్,శైలజ వాలంటీర్లు మజార్, సైదమ్మ, విజయరావు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం బస్టాండ్: అగమ్యగోచరంగా ప్రయాణికుల ప్రస్థానం





**-అధికారుల నిర్లక్ష్యంపై దళిత సేన నిప్పులు!**

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 5 :

ప్రయాణికులకు సేవ చేయడమే లక్ష్యమని గొప్పలు చెప్పుకునే రవాణా శాఖకు, జన్నారం బస్టాండ్ దుస్థితి మాత్రం కనిపించడం లేదు. మండల కేంద్రమైన జన్నారంలో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. ఏ బస్సు ఎప్పుడు వస్తుందో, ఏ రూట్ బస్సు ఎటు వెళ్తుందో తెలియక వేలాది మంది ప్రయాణికులు నిత్యం సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. అధికారుల అలసత్వం వల్ల జన్నారం బస్టాండ్ ఒక 'సమస్యల గూడు'గా మారిందని దళిత సేన నేత శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.

**కంట్రోలర్ లేరు.. సమాచారం లేదు**

బస్టాండ్‌లో బస్సుల రాకపోకలను పర్యవేక్షించేందుకు కనీసం ఒక 'కంట్రోలర్' లేకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన బస్టాండ్‌లో పర్యటించి, ప్రయాణికులతో నేరుగా మాట్లాడారు. గంటల కొద్దీ నిరీక్షణ: సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి నగరాలకు వెళ్లే వారు, బస్సు సమయం తెలియక గంటల తరబడి ప్లాట్‌ఫారమ్‌లపై కూర్చుండిపోతున్నారు. దిక్కుతోచని ప్రయాణికులు: బస్సు ఎప్పుడు వస్తుందని అడిగితే సమాధానం చెప్పే నాథుడే లేడని, కనీసం టైమ్ టేబుల్ కూడా సరిగ్గా ప్రదర్శించడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

**అధికారుల తీరుపై పదునైన విమర్శలు**

శ్రీనివాస్ బస్టాండ్ పరిసరాలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ అధికారుల తీరును ఎండగట్టారు. "అధికారులు ఏసీ గదులకే పరిమితమవుతున్నారే తప్ప, సామాన్యుడి ప్రయాణం ఎంత దుర్భరంగా ఉందో గ్రహించడం లేదు. కంట్రోలర్ లేకపోవడం వల్ల బస్సు డ్రైవర్లు తమకు నచ్చిన చోట బస్సులు ఆపుతున్నారు, దీనివల్ల ప్రయాణికులు బస్సుల వెనుక పరుగులు తీయాల్సి వస్తోంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "బస్టాండ్‌కు వస్తున్నామంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఆడబిడ్డలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు సమాచారం లేక పడే అవస్థలు చూస్తుంటే బాధాకరంగా ఉంది. ఇది అధికారుల వైఫల్యం కాదా?" అని ఆయన ప్రశ్నించారు.

**ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం!**

కేవలం కంట్రోలర్ సమస్యే కాకుండా, బస్టాండ్‌లో తాగునీరు, పారిశుధ్యం వంటి కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

**దళిత సేన డిమాండ్లు:**

-తక్షణమే జన్నారం బస్టాండ్‌లో షిఫ్టుల వారీగా కంట్రోలర్లను నియమించాలి.

-బస్సుల రాకపోకల గురించి మైక్ ద్వారా అనౌన్స్‌మెంట్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

-ప్రయాణికుల సౌకర్యార్థం డిజిటల్ టైమ్ టేబుల్ బోర్డులను ఏర్పాటు చేయాలి.

ఒకవేళ అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే, దళిత సేన ఆధ్వర్యంలో బస్టాండ్ ముట్టడి లేదా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత సేన నాయకులు, కార్యకర్తలు మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

# గచ్చు బావి శివాలయం అభివృద్ధికి కృషి చేస్తాం

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం) జనవరి 05





కల్వకుర్తి పట్టణంలో పురాతన ఆలయం గచ్చుబావి శివాలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న శివాలయం గచ్చు బావి ప్రస్తుతం గొప్ప సంకల్పంతో పునరుద్ధరణ పనుల జరుగుతున్నాయని తరతరాల భక్తి ప్రతీకగా నిలిచిన శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గత 50 రోజుల నుండి జరుగుతున్న గచ్చుబావి పునరుద్ధరణ పనులను పరిశీలిస్తూ ఈ మహోత్తర కార్యంలో భాగ్యస్వామ్యం చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో కోనేరు అభివృద్ధికి తన వంతు కృషి సహాయ సహకారాలు అందిస్తానని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గచ్చుబావి పునరుద్ధరణ కమిటీ సభ్యులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన జడ్పీహెచ్ఎస్ పుల్లెంల

చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 5

పాఠశాలలో పుల్లెంల లోని జెడ్పిహెచ్ఎస్ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ప్రథమ స్థాయిలో ఎంపికైన గ్లానూ పుల్లెంల పాఠశాల విద్యార్థినిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు,హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ సర్పంచ్ ముక్కాముల వెంకన్న, ఉప సర్పంచ్ చెడు బుద్ధి ఉష వార్డ్ మెంబర్ భూతరాజు బాలరాజు గ్రామ సెక్రెటరీ ఈ కార్యక్రమం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలు విద్యలో మంచిగా రాణించాలి రేపటి మన భవిష్యత్తుకు విద్య ప్రధానమైన ఆయుధమని విద్యార్థులకు తెలియజేశారు అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరెన్నో ఔరోదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గ్రామ సర్పంచ్ గా నా వంతు సహకారం మీకు ఎల్లవేళలా అందిస్తానని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# తొగర్రాయి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ తొలి గ్రామ సభ సమావేశం

**-గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య, గ్రామ ఉప సర్పంచ్ అమరబోయిన ఉమా**



కోదాడ : జనవరి 05( తెలంగాణ పత్రిక )

తొగర్రాయి గ్రామపంచాయతీకి నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన లిక్కి గురువమ్మ వెంకటయ్య అధ్యక్షతలో తొలి గ్రామ సభ సమావేశం సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు కలిసి పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామంలోకి కొత్త దిశ ఆవిష్కరిస్తుంది.ఈ సందర్భంగా సర్పంచ్ లిక్కి గురువమ్మ వెంకటయ్య మాట్లాడుతూ. తొలి గ్రామ సభ సమావేశంలో గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు, గ్రామంలో నూతనంగా ప్రభుత్వంచే గ్రామంలో స్వయం సహాయక సంఘాల సామాఖ్య కు నూతన భవన పనుల నిర్మాణాన్ని ఏర్పాటుకు స్థలానికి సంబంధించిన అంశాలను మరియు గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులకై ఐక్యతగా అందరం కలిసి అభివృద్ధికై కృషి చేయాలన్నారు. మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధికై కృషి చేయాలని గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా నిలిచి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నడవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అన్వేష్, గ్రామ ఉప సర్పంచ్ అమరబోయిన ఉమా, మరియు వార్డ్ మెంబర్లు పోటు వినోద్ కుమార్ (విక్కీ), బాల బోయిన నరేష్, పోతురాజు పుణ్యవతి, జడ కనకలక్ష్మి, కాంపెల్లి కొండలు, చెడపంగు కిషోర్, కొండపల్లి నాగమ్మ, కుక్కడపు చిన్న వీరయ్య, పులి సంధ్య, కొండ కొండలు, బాలబోయిన శాంతి మరియు కాంగ్రెస్ నాయకులు పగిడిమర్రి మదన్ తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరపాలి




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 5

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ లు,ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బిఎస్ లత,రాజ గౌడ్,మెట్ పెల్లి ఆర్డీవో,వివిధ శాఖల జిల్లా అధికారులు,తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలి'



చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 5

చండూరు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్లను ఎంపీడీవో యాదగిరి ఆధ్వర్యంలో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. సర్పంచులు తమ తమ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రభుత్వ పథకాల విషయంలో సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పెద్దలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చండూరు మున్సిపల్ కమిషనర్ ను కలిసిన సిపిఎస్ నాయకులు

చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 5

చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశంను చండూరు చేనేత పరిరక్షణ సేవా సమితి (సీపీఎస్) నాయకులు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు. మున్సిపాలిటీలోని సమస్యలను తెలిపిన వెంటనే స్పందిస్తున్నందుకు సిపిఎస్ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. సిపిఎస్ నాయకులు తెలిపిన వెంటనే చండూరు మున్సిపాలిటీకి స్వర్గపురి వాహనం సమకూర్చుడంలో భాగంగా ప్రాధాన్యత జాబితాలో వాహన ఏర్పాటును చేర్చినందుకు సిపిఎస్ నాయకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. 10న ఓటర్ తుది జాబితా విడుదల ఉంటుందని... రిజర్వేషన్ల విషయమై పైనుంచి ఇప్పటికి ఎలాంటి ఉత్తర్వులు లేవని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్,అధ్యక్షుడు చెరిపెల్లి కృష్ణ, నాయకులు రాపోలు జగదీష్,సంగెపు శ్రీనివాసులు, అప్పం శంకర్,మార్కండేయ యువజన సంఘం అధ్యక్షప్రధాన కార్యదర్శులు గంజి గంగాధర్,గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**- ఎంపీడీవో వంశీధర్, మండల విద్యాధికారి వెంకటమ్మ గారి చేతుల మీదుగా కాలమానిని ఆవిష్కరణ**



మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 5:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాడుగులపల్లి యందు స్థానిక ఎంపీడీవో వంశీధర్ మరియు మండల విద్యాధికారి వెంకటమ్మ మరియు కన్నేకల్ ఎఫ్ ఎ సి హెడ్మాస్టర్ కార్లోస్ పి ఆర్ టి యు టి ఎస్ 2026 కాలమానిని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియు అధ్యక్షులు మద్దిరాల నిరంజన్ రెడ్డి, మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ముందుండి పరిష్కరించే ఏకైక సంఘం మన పిఆర్టియు అని ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలున్న వాటిని పరిష్కరించడానికి పిఆర్టియు కృషి చేస్తుందని తెలియజేస్తూ, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాల నుంచి మండలంలో ఉండే ఉపాధ్యాయ సమస్యలన్నింటినీ పరిష్కరించి ఉపాధ్యాయులకు మెరుగైన సేవలందిస్తున్నమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవూఫ్ మరియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రాథమిక సభ్యులు ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెనిజూల పై అమెరికా దురాక్రమణలను ఆపాలి

**- మిర్యాలగూడలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ నిరసన**

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 5:(తెలంగాణ పత్రిక):-



వెనిజులా పై అమెరికా చేస్తున్న దురాక్రమనను ఆపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సాగర్ రోడ్డులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్లజెండాలతో నిరసన తెలిపారు. అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనిజుల దేశంలో అధికార మార్పు తెచ్చేందుకు ఆ దేశ అధ్యక్షులు మధురో ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు అమెరికా ప్రభుత్వం కుటిలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రపంచ శాంతి కాముకుడిగా గొప్పలు జరుపుకుంటున్న డోనాల్డ్ ట్రంప్ పక్క దేశాలపై బాంబు దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం దురాక్రమలను దేశ పౌరులు ఖండించాలని పిలుపునిచ్చారు. వెలుజులలో ఉన్న చమురును తమ ఆధీనంలోకి తీసుకోవాలని ట్రంపు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వెలుజుల చుట్టూ తన సైనిక నావిక దళాలను అమెరికా మోహరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమార్థ గోళంలో అమెరికా ప్రాంతాన్ని తమ నియంత్రలోకి తెచ్చుకోవాలని కంపు ఉన్నారని విమర్శించారు. ఈ చర్యలను పొరుగు దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. వెలుజులా నికరాగువ, క్యూబా దేశాలకు వ్యతిరేకంగా అమెరికా దాడులను ప్రయత్నిస్తుందని చెప్పారు. అమెరికా దురాక్రమనను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు బి ఎం నాయుడు, మంద రాజు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాషా, గోవర్ధన్ రెడ్డి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో 174 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

అందరి సంక్షేమానికై అనునిత్యం కృషి చేస్తున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి.వివేకానంద్ నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 174 మంది లబ్ధిదారులకు రూ.64,57,000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన వివిధ డివిజన్ల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా 125 నుంచి 132 డివిజన్లు,





నిజాంపేట్ సర్కిల్, దుండిగల్ సర్కిల్ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. డివిజన్‌కు చెందిన కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## కీర్తిశేషులు మూగు దామోదర్ శర్మ జయంతి సందర్భంగా వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఇల్లంతకుంట, జనవరి 5 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో కీర్తిశేషులు మూగు దామోదర్ శర్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు, ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ తన సొంత ఖర్చులతో రూ.2 లక్షల 50 వేల రూపాయలతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. గాంధీ విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌ను సోమవారం సర్పంచ్ మామిడి రాజు, గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు .గ్రామ ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్‌ను అనంతరం గ్రామపంచాయతీకి అప్పగించారు. భవిష్యత్తులో ప్లాంట్ నిర్వహణను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగించనున్నారు. ఈ సందర్భంగా దామోదర శర్మ జయంతిని పురస్కరించుకొని ఎల్లమ్మ గుడి ఆవరణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ మామిడి రాజు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ మాట్లాడుతూ, తమ నాన్నగారి జ్ఞాపకార్థంగా గ్రామానికి శాశ్వత



ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతో ఈ వాటం ప్లాంట్‌ను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీకి అప్పగించినట్లు తెలిపారు. సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ, ప్రజలకు మేలు చేసే సేవా కార్యక్రమాలు చేపట్టిన ఉపసర్పంచ్ నాగరాజు శర్మను అభినందించారు. గ్రామాభివృద్ధికి ముందుకు వచ్చే వారికి గ్రామపంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# శ్రీరంగనాథ గోదాదేవికి ప్రత్యేక పూజలు

**- గ్రామపంచాయతీ కార్యాలయంలో మాలా దీక్షదారులకు ఘనంగా భిక్ష కార్యక్రమం**

**- గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి**

**- సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు**

ఆత్మకూరు, జనవరి 05, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి, శ్రీరంగనాథ గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి, అయ్యప్ప దీక్షదారులకు భిక్ష కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటేశ్వర



స్వాములకు, అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి అనంతరం భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీక్షదారులు సాంప్రదాయబద్ధంగా కూర్చొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ, స్వామి వారి ఆశీస్సుల తో గ్రామ ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భిక్ష కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ సంతోష్, ఎస్సై తిరుపతి, ఉప సర్పంచ్ భాష బోయిన పైడిద్ద, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ప్రముఖ న్యాయవాది టింగిల్కారి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు తణుగల సందీప్ , భయ్యా కుమారస్వామి, కోల రమేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అయ్యప్ప వెంకటేశ్వర స్వామి దీక్షదారులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చౌళ్ళపల్లి గ్రామంలో భాగస్వామ్య గ్రామీణ అంచనా సమీక్ష

**- రైతులకు ఆధునిక సాగు, చీడపీడల యాజమాన్యం పై అవగాహన కల్పించిన వరంగల్ వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం**

ఆత్మకూరు, జనవరి 05: (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (కేవీకే), వరంగల్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందం సోమవారం ఆత్మకూరు మండలంలోని చౌళ్ళపల్లి గ్రామంలో భాగస్వామ్య గ్రామీణ అంచనా పిఆర్ఏ కార్యక్రమాన్ని నిర్వహించారు. దత్తత గ్రామం కార్యక్రమంలో భాగంగా చౌళ్ళపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని, గ్రామాభివృద్ధి దిశగా చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళిక రూపొందించారు. ఈ క్రమంలో రైతులకు వివిధ అంశాలపై శిక్షణా కార్యక్రమాలు, క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించడం, పంటల వారీగా చీడపీడల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం కోసం కార్యాచరణను రూపొందించారు. భాగస్వామ్య గ్రామీణ అంచనాలో భాగంగా గ్రామంలోని స్థానిక నివాసితులతో చర్చించి, వారి వ్యవసాయ సమస్యలను గుర్తించడం, పరిష్కార మార్గాలను సూచించడం, అమలు విధానాలను నిర్ణయించడం మరియు వాటి పురోగతిని పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా



శాస్త్రవేత్తల బృందం మొక్కజొన్న పంటతో పాటు వరి నారుమడులను సందర్శించి క్షేత్రస్థాయిలో రైతులకు సూచనలు అందించారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మరియు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఏ. విజయ భాస్కర్ గారు మాట్లాడుతూ, యాసంగి మొక్కజొన్న పంటలో తొలిదశలో ఆశించే కత్తెరపురుగు నివారణకు వేపనూనె (1500 పీపీఎం)ను ఒక లీటరు నీటికి 5 మిల్లీలీటర్లు కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కీటక తీవ్రత ఎక్కువగా ఉన్నచో క్లోరాంట్రానిలిప్రోల్ గుళికలను ఎకరానికి 4 కిలోల చొప్పున మొవ్వులో వేయాలని లేదా క్లోరాంట్రానిలిప్రోల్ మందును 60 మిల్లీలీటర్లు ఒక ఎకరానికి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. అలాగే యాసంగి కాలంలో చలి ఉధృతికి వరి నారుమడుల్లో ఆకుల అంచులు ఎర్రబడడం, నారు చనిపోవడం



వంటి సమస్యలు ఎదురవు తాయని పేర్కొన్నారు. దీనిని నివారించేందుకు సాయంత్రం పూట నారుమడికి కొత్త నీరు పెట్టి, ఉదయం ఆ నీటిని పూర్తిగా తీసివేసి మళ్లీ తాజా నీరు పెట్టుకోవాలని సూచించారు. ఇలా చేయడం వల్ల చలి ప్రభావం తగ్గి నారు ఆరోగ్యంగా ఎదుగుతుందని తెలిపారు. రైతులు వరి నాట్లను జనవరి 20వ తేదీలోపు పూర్తిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. విజయ భాస్కర్ , శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్. కిషోర్ కుమార్ , డాక్టర్ పి. గోన్యా నాయక్ , డాక్టర్ బి. వెంకట రాజకుమార్ , డాక్టర్ ఎం. మధు , డాక్టర్ డి. వీరన్న , వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవళిక , గ్రామ సర్పంచ్ రాజేశ్వర రావు, గ్రామ అభ్యుదయ రైతులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత దినోత్సవం సీటుబెల్ట్ పై అవగాహన

**– మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని**

**కోదాడ : జనవరి 05(తెలంగాణ పత్రిక)**

జాతీయ రోడ్డు భద్రతా దినోత్సవ సందర్భంగా సోమవారం కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర వద్ద గల రవాణా శాఖ కార్యాలయం నందు రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రవాణా శాఖ ఆధ్వర్యంలో సీటుబెల్ట్ వినియోగంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. యూనిట్ ఆఫీసర్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) జిలానీ షేక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంవీఐ జిలానీ షేక్ మాట్లాడుతూ. కారును నడిపే ప్రతి డ్రైవర్‌తో పాటు ముందు సీటులో కూర్చునే ప్రయాణికుడు కూడా తప్పనిసరిగా సీటు



బెల్ట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. సీటుబెల్ట్ వాడకం వలన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం తీవ్రత గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. సీటుబెల్ట్ ధరించకపోవడం చట్ట ఉల్లంఘనతో పాటు ప్రాణాలకు ప్రమాదమని హెచ్చరించారు. కార్యక్రమంలో భాగంగా కార్ డ్రైవర్లతో సీటుబెల్ట్ ధరించడంపై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం సీటుబెల్ట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జి ఆర్. చరణ్ పాల్గొన్నారు. అలాగే యూనిట్ ఆఫీస్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. రవాణా శాఖ సలహా మండలి సభ్యుడు (ఆర్టిఏ మెంబర్) పారా సీతయ్య కార్యక్రమానికి హాజరై, రోడ్డు భద్రతపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు సీటుబెల్ట్ వినియోగం అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు.

# నీరున్నా తీరని దాహం జన్నారం సాగు కాలువలకు 'పూడిక' ఉరి!

**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 5 :**

అది ఒకప్పుడు పంట పొలాలకు ప్రాణధార. కానీ నేడు కంపచెట్లు, బురద మేటలతో నిండిపోయి మృత్యుధారలా కనిపిస్తోంది. జన్నారం మండలంలోని సాగునీటి కాలువల దుస్థితి ఇది. కాలువల్లో నీరున్నా, అవి పొలాలకు చేరక రైతన్న కళ్లల్లో కన్నీరు పారుతోంది. ఈ దారుణ పరిస్థితిని మారుస్తారని ఆశిస్తూ సామాజికవేత్త విజయ్ సోమవారం ప్రజావాణి గడప తొక్కారు.

**అడవిని తలపిస్తున్న కాలువలు**

కాలువ అంటే గలగల పారే నీళ్లు గుర్తుకు రావాలి. కానీ జన్నారం మండలంలో కాలువ ఎక్కడుందో వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గుర్రపుడెక్క, పిచ్చిమొక్కలు కాలువలను కమ్మేశాయి. బురద మేటలు వేయడంతో కాలువల అసలు రూపమే మారిపోయింది. "కాలువలు ఉన్నది నీరు పారడానికా




లేక పిచ్చిమొక్కలు పెంచడానికా?" అని సామాజికవేత్త విజయ్ అధికారులను నిలదీశారు.

**ప్రజావాణిలో గోడు.. ఎంపీడీవోకు వినతి**

సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్ గారికి విజయ్ వినతిపత్రం అందజేశారు. రైతులు పడుతున్న ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు వివరించారు: నీటి సరఫరా బంద్: కాలువల్లో అడ్డంకుల వల్ల చివరి ఆయకట్టు రైతుకు చుక్క నీరు కూడా అందడం లేదు. పెట్టుబడి వృథా: వేలాది రూపాయలు ఖర్చు చేసి సాగు చేస్తున్న పంటలు నీరందక ఎండిపోతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం: ఏళ్లు గడుస్తున్నా పూడికతీత పనులు చేపట్టకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**యుద్ధం ప్రకటించాల్సిందే!**

రైతుల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఇకనైనా కునుకు వీడాలని విజయ్ డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన యంత్రాలను రంగంలోకి దించి, కాలువలను ప్రక్షాళన చేయాలని కోరారు. రైతు కంట కన్నీరు రాకముందే యంత్రాంగం స్పందించాలని హితవు పలికారు. దీనిపై ఎంపీడీవో ఉమర్ షరీఫ్ సానుకూలంగా స్పందిస్తూ.. క్షేత్రస్థాయిలో పరిశీలించి సాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఘనంగా ముగిసిన జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు

**– ఓవరాల్ ఛాంపియన్‌గా ఓం ప్రకాష్ మెన్స్ ఫిజిక్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్‌గా షోయబ్**

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 5 తెలంగాణ పత్రిక**

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహించిన జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం రాత్రి అట్టహాసంగా ముగిశాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 250 మంది బాడీ బిల్డర్లు ఈ పోటీల్లో పాల్గొని తమ దేహదారుఢ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆదివారం రాత్రి ప్రారంభమైన పోటీలు సోమవారం తెల్లవారుజాము రెండు గంటల వరకు హోరాహోరీగా కొనసాగాయి. పటాన్చెరు నియోజకవర్గ చరిత్రలో తొలిసారిగా నిర్వహించిన ఈ జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు క్రీడాభిమానులను విశేషంగా అలరించాయి. బాడీ బిల్డర్ల ప్రదర్శనలు ప్రతి ఒక్కరినీ మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ పోటీల్లో ఓవరాల్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌గా ఓం ప్రకాష్, మెన్స్ ఫిజిక్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్‌గా షోయబ్ ఘన




విజయం సాధించారు. విజేతలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఆయన కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డి చేతులమీదుగా ట్రోఫీలు మరియు రూ.50 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. పోటీల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ఓమర్,షకీల్లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

**క్రీడల అభివృద్ధికి జీఎంఆర్ కృషి అభినందనీయం**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్,



వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ పటాన్చెరు పట్టణంలో జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రస్తుత కాలంలో క్రికెట్ వంటి క్రీడలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న తరుణంలో, బాడీ బిల్డింగ్ వంటి క్రీడలపై అవగాహన కల్పిస్తూ యువతలో ఆసక్తి పెంపొందించేలా ఇలాంటి జాతీయ స్థాయి పోటీలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడల పట్ల అపారమైన ఆసక్తితో నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఉండటం పటాన్చెరు ప్రజల అదృష్టమని పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**– రహదారి భద్రతపై అవగాహన తప్పనిసరి**

**– హుజురాబాద్ రవాణా అధికారి కంచి వేణు**

**హుజురాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక)**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు పేర్కొన్నారు. సోమవారం రోజు స్థానిక ప్రభుత్వ పాఠశాల మైదాన ఆవరణంలో బస్సులో తనిఖీలో భాగంగా స్కూల్ బస్సులన్నింటికీ తనిఖీ నిర్వహించారు. అనంతరం డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేణు మాట్లాడుతూ విద్యాసంస్థల బస్సులను పరిశీలించి బస్సుల కండీషన్‌తో పాటు బస్సు పత్రాలు, డ్రైవర్ సామర్థ్యం అన్ని సరిగ్గా చూసుకోవాలని సూచిస్తున్నారు. విద్యాసంస్థలకు చెందిన బస్సులను నిబంధనలకు అనుగుణంగా నడిపించాలి. ఈ నిబంధనలు తప్పనిసరి. మోటారు వాహన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్, పన్ను చెల్లింపు రసీదు, పొల్యూషన్ అండ్ కంట్రోల్ సర్టిఫికెట్‌తో పాటు డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. డ్రైవర్ ఫొటోను తప్పనిసరిగా బస్సులో ఏర్పాటు చేయాలి. డ్రైవర్‌కు ఐదేండ్ల అనుభవం ఉండాలి. 60 ఏండ్ల వయసు మించకుండా చూసుకోవాలి. తప్పక కంటి




పరీక్షలు జరిపించాలి. ప్రతి మూడు నెలలకోసారి వైద్యపరీక్షలు చేయించాలి.డ్రైవర్ లైసెన్స్‌ను స్కూల్ యాజమాన్యం తప్పక తనిఖీ చేయాలి. బస్సు నిర్వహణపై రిజిస్ట్రర్ ఏర్పాటు చేయాలి.డ్రైవర్ వద్ద ఫిర్యాదు పుస్తకం ఉండేలా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలి.బస్సుల్లో అత్యవసర ద్వారాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, సైడ్ అద్దాలు ఉండేలా చూసుకోవాలి.

**పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదు.**

బస్సుకు సంబంధించి బ్యాటరీ, వైపర్స్, రెండువైపులా ఇండికేటర్లు పని చేసేలా చూసుకోవాలి.బస్సులకు తప్పక పసుపు రంగు వేయాలి.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపడం మరియు సెల్ ఫోన్ తో మాట్లాడుతూ నడపకూడదని తెలియజేశారు. వాహనము మలుపు తిరుగుతున్నప్పుడు నిలుపు ఉన్నప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలి. ముందు వెళ్లే వాహన డ్రైవరు దారీ ఇవ్వనిచో వాహనము దాటుటకు ప్రయత్నించకండి. కదులుతున్న వాహనం ఎక్కడం కానీ దిగడం కానీ చేయకూడదు. రాత్రి సమయంలో ఎదురుగా వాహనములు వచ్చినప్పుడు హెడ్లైట్ డిమ్ చేయాలి. ఇరుకు వంతెన వద్ద ట్రాఫిక్ ను గమనించి సహనముతో దాటాలి. క్షేమంగా చేరుటకు ఏకైక మార్గం. తడిగా ఉన్న ఆయిల్ ఉన్న ఇసుక దుమ్ము బురద రోడ్డుపై వేగంగా వెళ్ళుట ప్రమాదకరం. రోడ్డు నిబంధనలు సూచనలకు డ్రైవర్లకే కాదు కుండా పాదాచారుల కూడా వర్తింపచేస్తాయి. పాదాచార్యులు రోడ్డుకు ఇరువైపులా చూసి వాహనము రానప్పుడు జీబ్రా లైన్లో వద్దనే రోడ్డును దాటాలి. నిర్ధారిత స్థలంలో మాత్రమే వాహనాన్ని పార్కింగ్ చెయ్యాలి.మార్గం రాత్రి వేళలో వాహనాన్ని నిలిపించినప్పుడు పార్కింగ్ లేటు తప్పనిసరిగా వెయ్యాలి. పరిమితిని మించి విద్యార్థులు విద్యార్థులను బస్సుల్లో అనుమతించరాదు. బస్సు సరైన కండిషన్లో ఉన్నప్పుడు మాత్రమే దాన్ని విద్యార్థులకు ప్రయాణానికి ఉపయోగించాలి. మంచి నైపుణ్యం గల డ్రైవర్ను మాత్రమే స్కూల్ బస్సు నడపడానికి విధుల్లోకి తీసుకోవాలని యాజమాన్యానికి తెలియజేశారు. అనంతరం డ్రైవర్లతో రోడ్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో హుజురాబాద్ తస్మా అధ్యక్షులు వెంకటేశ్వర్, జిల్లా తస్మా నాయకులు కోరం సంజీవరెడ్డి, హుజురాబాద్ పాఠశాల ప్రిన్సిపల్స్ రవీందర్, కిరణ్, కోటి రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు హోంగార్డ్ బుర్ర సురేష్ బస్సు డ్రైవర్లు క్లీనర్లు పాల్గొన్నారు....

## ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయకులతో సమావేశం...




**హుజురాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక)**

జమ్మికుంట రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితాలో డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో ఓటర్ జాబితాను ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పునః పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీల నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన ఓటర్ జాబితాలోని సమస్యలను ఆయన విశదీకరించి,చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణి లతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...



**హుజురాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక)**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలు నిర్వహించు సమయంలో వార్డుల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూం, ఎన్నికల కౌంటింగ్ చేసే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో 60 పోలింగ్ కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సర్పంచులకు వార్డుమెంబెర్ లకు జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**తెలంగాణ పత్రిక జనవరి 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం : ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలిచిన ఆర్య వైశ్య సర్పంచుల కు వార్డ్ మెంబెర్ లకు వర్తక సంఘ ఎన్నికలలో గెలిచిన ఆర్య వైశ్య నాయకులకు జూబ్లీ క్లబ్ లో ఎన్నికయిన ఆర్య వైశ్య నాయకులకు మరియు ఇతర ఆర్గనైసేషన్ లలో నియమితులైన ఆర్య వైశ్య నాయకులకు ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంఘం తరపున ఘనంగా సన్మానం చేసినారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్రావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని మాకెందుకులే రాజకీయాలు అని ఆలోచనలో ఉన్నారని ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్యవైశ్యులు రాజకీయాల్లోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని అలా వచ్చినప్పుడు మాత్రమే సమాజానికి మనం చేయాల్సిన సాయం చేయగలుగుతామని ప్రతి ఒక్కరు కూడా మన ఆర్యవైశ్య రాజకీయ నాయకులు కొంజేటి రోశయ్య టీజీ వెంకటేష్ ని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో ముందుకు పోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా పాలకవర్గం వనమా కిరణ్ కుమార్ , గోళ్ళ రాధాకృష్ణ మూర్తి , పాల్వయి వెంకటేశ్వర రావు , పాల్వాయి సీతయ్య , చారగుండ్ల లక్ష్మీ , నరసింహమూర్తి , జిల్లా మహిళ అధ్యక్షురాలు దోసపాటి సంధ్యా రాణి , పసుమర్తి గోపాలరావు , గంగిశెట్టి గంగాధర , జగదీష్ కుమార్ , చారుగుండ్ల నగేష్ కుమార్ , నూకల వాసు , వీరవెల్లి రాజేష్ మరియు ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంఘం గౌరవ సలహాదారులు మాజీ అధ్యక్షులు మాజీ జిల్లా కార్యవర్గం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జులు జిల్లాలోని వివిధ విభాగాల కార్యవర్గాలు ఇతర కార్యవర్గం అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## మ్యాక సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

వీణవంక ప్రతినిధి, జనవరి 4 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఇటీవలే మరణించగా, సోమవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతుని చిత్ర పటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మృతికి గల కారణాలను చర్చించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఈ పరామర్శలో సీనియర్ నాయకులు గెల్లు మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రేణుకా తిరుపతిరెడ్డి,గెల్లు రమేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రీ సాంస్కృతిక రంగంలో జాతీయ కవి సమ్మేళనం



తెలంగాణ పత్రిక జనవరి 5 ఉమ్మడి కుటుంబం జిల్లా బ్యూరో

సాహితీసాంస్కృతిక రంగంలో ఒక ప్రభంజనంగా నిలిచేలా జాతీయ స్థాయి కవి సమ్మేళనం సంగీత విభావరి కార్యక్రమాన్ని జనవరి 5, 2026 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లోని టౌన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ కవులు, రచయితలు,కళాకారులు పాల్గొని తమ సాహితీ సృజనతో ప్రేక్షకులను విశేషంగా అలరించారు. ముఖ్య అతిథులు, విశిష్ట అతిథుల సమక్షంలో సాహితీ సేవలకు గాను బోయల్ల లక్ష్మణ్ అవార్డును ప్రదానం చేశారు. సాహితీ ప్రేమికులకు మరపురాని అనుభూతిని అందించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను పలువురు అభినందించారు.

## కొల్లమద్దిలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం

- ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ఉపసర్పంచ్ శాత్రబోయిన లక్ష్మణ్ వార్డ్ మెంబర్లు శత్రబోయిన కిషన్ చిన్న పిడుగు మమత శ్రీనివాస్ లను ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సభ్యుల సమక్షంలో సన్మానించాను అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ కోళ్లమద్ది గ్రామంలో కాకుండా మండలంలో జిల్లాల వారీగా ముదిరాజులు పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటారు రానున్న మండల జిల్లా పరిషత్ ఎన్నికల్లో అన్ని ఎంపీటీసీగా జడ్పిటిసిలుగా పోటీలో ఉండాలని మరోసారి ముదిరాజులు ఐక్యతగా ఉండి ఎక్కువ స్థానాలు గెలిపించుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాస్త్ర బోయిన దేవయ్య ఉప సర్పంచ్ శత్రబోయిన లక్ష్మణ్ సభ్యులు శత్రబోయిన కిషన్ చిన్న పిడుగు మమత వార్డ్ నెంబర్, పోశయ్య, ప్రశాంత్, బాలరాజు, శ్రీనివాస్, స్వామి తోపాటు పాల్గొన్నారు..

## పీఆర్టీయూ టీఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరుప్పుల, జనవరి 5 (తెలంగాణ పత్రిక):



పీఆర్టీయూ టిఎస్ దేవరుప్పుల మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల తహసిల్దార్ అస్మాన్ అమ్మద్, మండల ఎంపీడీవో మేనక పౌడెల్ , మండల విద్యాశాఖ అధికారి గుంటిపల్లి కళావతి చేతుల మీదుగా 2026 సంవత్సరానికి చెందిన నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. దేవరుప్పుల మండల విద్యాశాఖ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఉపాధ్యాయు లుగా ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని సూచించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో ఉపాధ్యాయులు అందించిన సేవలను స్థానిక ఎంపీడీవో మేనక పౌడెల్ కొనియాడారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గోలి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఓడపల్లి ప్రవీణ్ కుమార్, రాష్ట్రబాధ్యులు శోభా రాణి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, సోమరాజు, అశోక్, జిల్లా బాధ్యులు ఏం. రాజు మదన్మోహన్ రెడ్డి, మండల అసోసియేట్ ప్రెసిడెంట్ శివ గారి కిరణ్ కుమార్, బాధ్యులు జ్యోతి, సుహాసిని, సునీత, స్వప్న, వెంకన్న, రాజ నారాయణ, పాండ్య, ప్రావెంకన్న, శంకర్, మాలతీ లత, లలిత భాగ్యలక్ష్మి, ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం, ఎన్ ఎస్ ఎస్ శీతాకాల శిబిరం నాలుగవ రోజు

- ప్లాస్టిక్ వద్దు.... చేతి సంచులు ముద్దు..
- ప్లాస్టిక్కు నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం.

తెలంగాణ పత్రిక జనవరి 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో






తిరుమలాయపాలెం గ్రామంలో ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్లాస్టిక్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం, భవిష్యత్తు కాపాడుకుందాం, ప్లాస్టిక్ వద్దు ప్రకృతి ముద్దు, నా చేతిలో సంచి ప్రకృతి భవిష్యత్తు , చెట్లు పెంచండి ఆరోగ్యంగా జీవించండి , ప్లాస్టిక్ కాదు జీవితం కావాలి , మీ వాహనంలో ఎల్లప్పుడూ రెండు క్లాత్ బ్యాగ్స్. స్టీల్ వాటర్ బాటిల్, గ్లాసులను తీసుకెళ్లండి, ప్లాస్టిక్ లేకుంటే కాలుష్యం ఉండదు, చెట్లు నాటుదాం ఆరోగ్యంగా ఉందాం అనే స్లోగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తిరుమలాయపాలెం లో శ్రమదానం నిర్వహించి హాస్పిటల్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కల్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు , గ్రామ సర్పంచి సుజాత , ఉప సర్పంచ్ శ్రీనివాస్ ,వార్డు మెంబర్లు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్లు జి కనకలక్ష్మి సిబ్బంది, సెక్రెటరీ సుజాత పాల్గొన్నారు. సర్పంచ్ ధరావత్ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుంటు , సమాజం పట్ల మంచి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మా గ్రామంలో శీతాకాల శిబిరం నిర్వహించడం మాకు ఆనందంగా ఉందని విద్యార్థులు మంచి మార్కులతో పరీక్షలు పాస్ కావాలని కోరారు . ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్యామలాదేవి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని, సమాజం పట్ల సేవాభావం అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి చెట్లను పెంచాలని పిలుపు ఇచ్చారు. ఎన్ఎస్ఎస్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి మాట్లాడుతూ , తల్లి గర్భంలో శిశువు 9 నెలలు మాత్రమే ప్రాణంతో ఉంటుందని , మనిషిని 90 సంవత్సరాలు ప్రాణంతో ఉంచేది చెట్లు ఇచ్చే ఆక్సిజన్ అని , కాబట్టి చెట్లను ప్రతి ఒక్కరు పెంచాలని, పచ్చని ప్రకృతి అందరికీ ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు . భోజనం కార్యక్రమం అనంతరం క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించారు . కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ కనక లక్ష్మీ విద్యార్థులతో క్యాన్సర్ రాకుండా కుటుంబ పరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు . విద్యార్థులు పౌష్టికాహారం తీసుకొని మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. మహిళల ఆరోగ్య విషయాలను తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో అవగాహన లేకుండా ఇచ్చే ఆహారపు అలవాట్లు చూడవద్దని, నిజంగా మీ శరీరం ఏం చెప్తుందో అది గమనించాలని తెలియజేశారు. ఫోన్ లో అనవసరమైన చెత్త విషయాలను చూడవద్దని వివరించారు. సెల్ ఫోన్ చూడడానికి కూడా కొంత చిన్న సమయం కేటాయించుకోవాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, పాఠశాల సోషల్ స్కూల్ అసిస్టెంట్ శ్రీమతి శ్రీదేవి మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారిక విద్య, సాధారణ ఉపాధి వివరాల సేకరించిన విద్యార్థులు

- ముఖ్యఅతిథిగా పాల్గొని అవగాహన కల్పించిన ఎస్సై కూచిపూడి జగదీష్

తెలంగాణ పత్రిక జనవరి 5 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో




తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం, జాతీయ సేవా పథకం మూడవరోజు శిబిరం ఏర్పాటు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తిరుమలాయ పాలెం గ్రామంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో విద్యార్థులు అధికారిక విద్య, సాధారణ ఉపాధిలో లేని యువత వివరాలు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించారు . యువత వయస్సు, చదువు వివరాలు , ఉద్యోగ వ్యాపార వివరములు, వారి యొక్క ఆదాయ వివరములు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించారు . తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతూ, చట్టాలు, సమాజం , విద్యార్థుల పాత్ర గురించి వివరించారు . మహిళలకు ఉన్న రక్షణ చట్టాలను గురించి వివరించారు . సమాజంలో ఉన్న వివిధ రకాల నేరాలను గురించి తెలిపారు. విద్యార్థినులు సమాజంలో ఏ విధంగా మంచి ప్రవర్తనను కలిగి ఉండాలో తెలిపారు. యువత డ్రగ్స్ కి బానిస కాకూడదని తెలియజేశారు. మహిళలు సాధించిన విజయం లను గురించి తెలుపుతూ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. మధ్యాహ్నం భోజన కార్యక్రమం ముగిసిన తర్వాత మోటివేషన్ కార్యక్రమంలో భాగంగా ఏకాగ్రత , యోగాసనాలు గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి విద్యార్థులతో యోగాసనాలు వేయించి ఏకాగ్రత గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రామ కుమారస్వామి కళాశాల జువాలజీ అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువులో ధ్యానం ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ 1 శ్యామల దేవి, కళాశాల సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోధన మున్సిపల్ కుర్చీకి పంచతంత్రం. పెద్దాయన కను సన్నుల్లోనే అసలైన రాజకీయం.

తెలంగాణ పత్రిక. ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం. జనవరి. 5.




నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మునిసిపల్ కుర్చీకి పంచతంత్రం. వచ్చే నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల వేల చైర్మన్ పీఠం కోసం కుతుకుతూ ఉడుకుతుంది. కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ పీఠం కోసం ఆ ఐదుగురు మహా మహులు టికెట్ కోసం కాచుకొని కూర్చున్నారు. ఇప్పుడు ఒకరినొకరు చెక్ పెట్టుకునే పనిలో పడ్డారు రిజర్వేషన్లు అటు ఇటు అయితే సీటు తేజారిపోతుందన్న భయంతో కొందరు పార్టీకి పాత ముగ్గులశీ మేమేనంటూ. పీఠం మాకే కావాలి అని భీష్మించు కుని కూర్చున్న మరికొందరు ఇలా ఎవరికి వారు తెర వెనుక చక్రం తిప్పుతున్నారు. కానీ బోధన్ కోటపై జెండా ఎగిరేది ఎవరిది.ఆ అయిదుగురిలో. ఆ లక్కీ నాయకుడు ఎవరు అన్నది ప్రశ్నగా మారింది అయితే ఆ ప్రశ్నకు సమాధానం కేవలం ఆ పెద్దాయన జేబులోనే ఉందనీ మేధావి వర్గం గుసగుసలాడుతుందిబోధన్ లో కౌన్సిలర్లుగా గెలవడం గల్లీ లెక్క అయితే పెద్దాయన ఆశీస్సులతో చైర్మన్ అవ్వడం ఢిల్లీ లెక్క అన్నట్లుగా బోధన్ లో ప్రస్తుతం గుసగుసలు నడుస్తున్నాయి ఏ న్ని పై ఎత్తు లేసిన ఎన్ని కోట్లు కుమ్మరించిన పెద్దాయన వేసి మాస్టర్ ప్లాన్ ముందు ఈ అయిదుగురి పప్పు లు ఉడుకుతాయా. లేదా ఏదైనా కొత్త ప్లాన్ వేస్తారా అనేది ఇప్పుడు బోధన్ పట్టణమంతా హాట్ కేక్ గా మారింది. మరి ఆ కుర్చీ ఎవరికి దక్కుతుందో మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే ఇది బోధన్ మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం అందరీ చూపు అటువైపు

## అర్హులైన ప్రతి ఒక్కరికి మోపెడ్, బైక్, ఈ-బైక్‌లు అందించాలి

- ముస్లిం ఫకీర్ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 5

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న "ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన" మరియు "రేవంతన్నా కా సహారా మిస్కీన్‌ల కోసం" పథకాల కింద అర్హులైన మైనారిటీ వర్గాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఎ. భారతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన**

ఈ పథకం ద్వారా మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు వర్గాల మహిళలకు ముఖ్యంగా వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాధలు, అవివాహిత మహిళలకు స్వయం ఉపాధి కల్పనతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఒకేసారి గ్రాంట్ రూపంలో యూనిట్‌కు గరిష్ఠంగా రూ.50,000/- (సుమారు) ఆర్థిక సహాయం అందించనున్నారు.

**రేవంతన్నా కా సహారా మిస్కీన్‌ల కోసం**

జిల్లాలోని ఫకీర్, దూదేకుల, దుదేకుల ముస్లిం కమ్యూనిటీల అభ్యున్నతి, సంక్షేమాన్ని లక్ష్యంగా ఈ పథకం అమలు చేయబడుతోందని ముస్లిం ఫకీర్ బీసీఈ (4) సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్ తెలిపారు.

ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు మోపెడ్‌లు, బైక్‌లు, ఈ-బైక్‌లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి యూనిట్‌కు గరిష్ఠంగా రూ.1,00,000/- (సుమారు) వరకు ఆర్థిక సహాయం అందిస్తారని, ఉపాధి కల్పనతో పాటు స్వయం స్థిరత్వం సాధించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో షేక్ షబ్బీర్ మాట్లాడుతూ, అర్హత కలిగి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఓబీఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా 05-01-2026 ఉదయం 10:30 గంటల నుండి 10-01-2026 రాత్రి 11:59 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్లిం ఫకీర్ బీసీఈ (4)



వర్గానికి చెందిన అర్హులైన సోదరులు అధిక సంఖ్యలో ఈ అద్భుతమైన ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ, ఫకీర్ సోదరులకు ఏవైనా సమస్యలు ఎదురైతే ఫకీర్ సంక్షేమ సంఘం జిల్లా నాయకులను సంప్రదించాలని సూచించారు.

# మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎక్సక్యూటివ్ మీటింగ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 5:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, పిలుపు మేరకు మిర్యాలగూడ అసెంబ్లీ ఎక్సక్యూటివ్ మీటింగ్ స్థానిక రాజీవ్ భవన్ లో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజారుద్దీన్ మాట్లాడు తూ మొన్న జరిగిన గ్రామ స్థాయి ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు అత్యధిక గా ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారని, వారి అందరికి శుభాకాంక్షలు




తెలుపుతూ ఓడినా అభ్యర్థులు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని వారికి ధైర్యం చెప్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించాలి అని వారికీ సూచించారు. అలాగే ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు విత్ ఐక్ అప్ ని వినియోగించాలని, రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమంకి హాజరు అవ్వాలని, అలాగే విత్ ఐక్ అప్ లో మీ యొక్క అటెండన్స్ వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ సభ్యులు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష కార్య దర్శులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, మరియు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెనిజులా పై అమెరికా దాడిని ఖండించండి

- అమెరికా యుద్ధోన్మాద చర్యలు ప్రపంచ శాంతికి ముప్పు
- వెనిజులా దేశ అధ్యక్షులు నికోలస్ మధురో అతని భార్యను తక్షణమే విడుదల చేయాలి
- సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్
- సంగారెడ్డిలో వెనిజులా పై దాడిని ఖండిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

సదాశివపేట, జనవరి 5, (తెలంగాణ పత్రిక)

వెనిజులాపై అమెరికా దాడిని ఖండించాలని, ప్రపంచ బందిపోటులాగా అమెరికా వెనెజులా మీద అమానుషంగా విరుచుకు పడి దురాక్రమణ దాడి చేయడాన్ని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. తన పెత్తనాన్ని నిలబెట్టుకునేందుకు ముఖ్యంగా ఆయిల్ కంపెనీల ఒత్తిడికి లొంగి వాళ్ల ప్రయోజనాల కోసం ఈ రోజు వెనుజులా మీద అమెరికా దాడి చేసిందన్నారు. అమెరికా యుద్ధోన్మాద చర్యలతో ప్రపంచ శాంతికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈరోజు సదాశివపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో వెనిజులపై దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వెనిజులా దేశ అధ్యక్షులు నికోలస్ మధురో అతని



భార్యను తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రపంచం యావత్తు ఈ దాడిని ముక్తకంఠంతో ఖండిస్తుందని పేర్కొన్నారు. ఒక సార్వభౌమత్వ దేశం మీద, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు మదురో ఆయన కుటుంబాన్ని అక్రమంగా నిర్బంధించి అమెరికాకు తరలించడాన్ని తప్పుబట్టారు. వీరిపై విచారణ చేసి శిక్షిస్తామనే హక్కు అమెరికాకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. అమెరికా ఏమైనా ప్రపంచ పోలీసా?, లేక ప్రపంచ రాజ్యాధిపతా, ఈ అహంకార పూరితమైన దోరణిని యావత్ ప్రపంచం ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ పేరుతో ఈ చర్యకు పాల్పడినట్లు అమెరికా చెబుతుందని, ఐక్య రాజ్య సమితి విడుదల చేసిన డ్రగ్స్ సరఫరా చేసే దేశాల జాబితాలో వెనుజులా లేదన్నారు. ఈ విషయం అన్ని దేశాలకు తెలుసని చెప్పారు. అయిన్నపటికీ డ్రగ్స్ పేరుతో దాడి చేయడానికి ప్రధానమైన కారణం ప్రపంచంలోనే 17 శాతం ఆయిల్ నిక్షేపాలు, బంగారం, గ్యాస్ నిక్షేపాలు వెనుజులాలో ఉండటంతో ఈ సహజ సంపదపై ఆధిపత్యాన్ని కోల్పోయిన అమెరికా కంపెనీలు తిరిగి ఆ పెత్తనాన్ని సాధించడానికే, అమెరికా ఈ అక్రమదాడికి పాల్పడినట్లు వెల్లడించారు. దీనిని ప్రపంచ దేశాలైన రష్యా, చైనా, బ్రిజిల్, యూరోపియన్ యూనియన్, ఫ్రాన్స్ వంటి దేశాలన్నీ ఖండిస్తున్నా సరేడ మన పాలకులు మాత్రం మౌనంగా ఉన్నారని తెలిపారు. ఇది దేశానికే సిగ్గు చేటైన విషయమని పేర్కొన్నారు. దేశ ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి ఈ దాడిపై నోరు తెరవలేదన్నారు. బహుశా ట్రంప్ కు, అమెరికాకు వ్యతిరేకంగా మాట్లాడితే వీళ్లను కూడా జైలులో పెడతారనే భయం వాళ్లను పీడిస్తున్నట్లు కనిపిస్తుందని చెప్పారు. ఇంత బలహీనమైన, అవకాశవాద విధానాలు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి ఈ దుర్మార్గమైన, దురాక్రమణ దాడిని ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నర్సింలు యాదవ రెడ్డి ,ఎం డి హాజీ, లక్ష్మణ్ శ్రీనివాస్ , ఎండి ఖయ్యూం దొబ్బల అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు సేవలు అన్నదాతలు సద్వినియోగ పరచుకోవాలి

- ఏజిఎం మధు

నల్లబెల్లి జనవరి 05 తెలంగాణ పత్రిక

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలను అన్నదాతలతోపాటు మండల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఏజీఎం ఎస్ మధు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా సహకార బ్యాంకును ఆయన సందర్శించారు. రికార్డుల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు బ్యాంకు ద్వారా తీసుకున్న వ్యవసాయ రుణాలు సకాలంలో చెల్లించినట్లయితే కేంద్ర ప్రభుత్వం ద్వారా మూడు శాతం రాయితీ పొందవచ్చని ఆయన సూచించారు. గడువు తేదీలోపు బ్యాంకు సూచనల మేరకు రుణాలు సకాలంలో చెల్లిస్తే బ్యాంకు ద్వారా అధిక సదుపాయాలు పొందవచ్చు అన్నారు. నిర్దేశ గడువు దాటిన తర్వాత వ్యవసాయం చెల్లించినట్లయితే వారిపై అపరాధ రుసుము కింద రెండు శాతం వడ్డీ అదనంగా పడుతుందని దీంతో ఆర్థిక భారం ఏర్పడడమే కాక



సిబిల్ స్కోర్ దెబ్బతిని మరి ఏ బ్యాంకులో సైతం రుణం పొందే అవకాశం రాదని తెలిపారు. అన్నదాతలు ప్రభుత్వం కల్పించే బ్యాంకు సేవలను సద్వినియోగపరచుకొని ఆర్థికంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. రైతులు ప్రైవేటు ఫైనాన్స్, బ్యాంకుల్లో రుణం తీసుకొని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవద్దని ఆయన సూచించారు. మన జిల్లా సహకార బ్యాంకులో డిపాజిట్లు చేసినట్లయితే 8.40%అధిక వడ్డీ ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ ఇస్తుందన్నారు. రికరింగ్ డిపాజిట్, సేవింగ్స్ సదుపాయాల తోపాటు లాకర్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రుణాలు అందించడమే కాక పౌల్ట్రీ ఫార్మ్ రంగం. నాటు కోళ్ల పెంపకం లాంటి చిన్న పరిశ్రమలకు సైతం రుణాలు పొందే అవకాశం ఉందన్నారు. బ్యాంకులో ఖాతాదారునిగా ఉన్న ప్రతి వ్యక్తికి పిఎం సురక్ష బీమా యోజన పథకం జీవనజ్యోతి బీమా యోజన పథకం వర్తిస్తుందన్నారు. కేంద్ర సహకార బ్యాంకులో కేవలం రూ.500/- రూపాయలతో ఖాతా ప్రారంభించే అవకాశం కల్పించ బడిందన్నారు. ఇన్ని అవకాశాలు కల్పించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మండల ప్రజలు రైతులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్ ఎండి యాకుబ్ పాషా నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ కే విజయ్ కుమార్. ఫీల్డ్ ఆఫీసర్ టీ శోభన్ స్థానిక బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం కార్యాలయంలో పట్టణ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

కోదాడ : జనవరి 05(తెలంగాణ పత్రిక)

రెండవ సాదరణ ఎన్నికల నిర్వహణ భాగంగా కోదాడ పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం పట్టణ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమును ఏర్పాటు చేశారు. సందర్భంగా ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి లు పాల్గొని మాట్లాడుతూ. ఎన్నికల సంఘం యొక్క ఆదేశంలో ప్రకారం తారీకు 01-10 -25 న ఉన్నటువంటి ఓటర్ల జాబితా ప్రకారముగా పట్టణంలో 35 వార్డులలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారుచేసి తేదీ 01-01-26 ప్రచురించుట జరిగిందని దీనిపై ఏమైనా అభ్యంతరములు ఉన్నచో దరఖాస్తు చేసుకోవల సిందిగా కోరనైనదని ప్రభుత్వం వారు ఎన్నికల నిర్వహణకు ప్రకటన ఇచ్చే లోపు పోటీ చేయదలచిన అభ్యర్థి తప్పనిసరిగా వారి పేరు మీద కొత్త బ్యాంక్ అకౌంట్ తీసుకోవాల్సిందిగా నో డ్యూస్ సర్టిఫికెట్, రిజర్వు కేటగిరీలోకి రాబడి అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రము తీసుకొని ముందస్తుగా సిద్ధం కాగలరని తెలిపారు. అభ్యంతర దరఖాస్తులను పరిశీలించిన పిదప తుది ఓటర్ల జాబితా తేదీ 10-01-26 నాడు ప్రకటించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ వంగవీటి రామారావు, పాలూరి సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ నుండి షేక్ నయుం, కర్ల చంద్రబాబు, బిజెపి పార్టీ వి. పరుశురాం, లక్ష్మణ్, తెలుగుదేశం పార్టీ ఓరుగంటి ప్రభాకర్ రావు, సిపిఐ పార్టీ షేక్ లతీఫ్, సిపిఎం పార్టీ ముత్యాలు, బిఎస్పి పార్టీ కే వీరస్వామి, మరియు ఇతర ప్రతినిధులు వై. నవీన్, ఎస్. కోటేశ్వరరావు, ట్రైని కమిషనర్లు, డి శారద, జూనియర్ అకౌంట్ ఆఫీసర్, ఎన్ అనిత, రెవెన్యూ




అధికారి ఎం ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి సిహెచ్ సోమయ్య, సిహెచ్ రాజయ్య, సీనియర్ అసిస్టెంట్లు, షేక్ హమీద్ బాబా మరియు తదితరులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ వార్డు సభ్యుడినీ సన్మానించిన బోయ వాల్మీకి సంఘం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ స్థానిక మూడో వార్డు మెంబర్ ఎగదండి స్వామి లను బోయ వాల్మీక సంఘం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు స్థానిక వార్డు సభ్యుడు ఎగదండి స్వామి మాట్లాడుతూ వార్డు అభివృద్ధిలో కృషి చేస్తానని నాకు సహాయ సహకారాలు అందించాలని కోరారు తమనీ గెలిపించినందుకు సర్పంచ్ వార్డు సభ్యుడు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మా అనాధ వ్యవస్థాపకుడు మల్లుగారి నర్సాగౌడ్ మండ్ల బాలరాజ్ మండ్ల లక్ష్మణ్ దన్నపు నారాయణ దన్నపు చంద్రం మనీ నరేష్ బాలయ్య పెరిక పెంటయ్య భాను తదితరులు ఉన్నారు.

# చందంపేటలో సపాయి కార్మికులకు దుప్పట్లు అందజేత



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జనవరి. 5

చందంపేట గ్రామ పంచాయతీ సఫాయి కార్మికులకు వాసవి క్లబ్ నాయకుడు నాగరాజు సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. పంచాయతీ ఆవరణలో సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. చలి తీవ్రత దృష్ట్యా కార్మికులకు అండగా నిలిచిన వాసవి క్లబ్ సేవలను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పద్మ, వార్డు సభ్యులు భూపాల్, రామకృష్ణ, స్వామి, గౌతమి, లావణ్య, మౌనిక పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026లో భాగంగా 22 ద్విచక్ర వాహనాలు సీజ్..

- పట్టుబడిన వాహనదారులకు అవగాహన కల్పించిన సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

తెలంగాణ పత్రిక, సూర్యాపేట జనవరి5



మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యం లో సూర్యాపేట పట్టణంలో మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 22 వాహనాలను సీజ్ చేసి వాహనాలు నడుపుతున్న వారికి సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించి మళ్లీ ఇలాంటి తప్పు చేయవద్దని రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తలు సూచనలపై అవగాహన కల్పించారు.

# నో హెల్మెట్ నో పెట్రోల్

- మాడ్గులపల్లి మండల కేంద్రంలో ప్రమాదాలపై అవేర్నెస్ ప్రోగ్రాం ఎస్సై కృష్ణయ్య

మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి 05:(తెలంగాణపత్రిక):-



జాతీయ రహదారి భద్రత అవగాహన 2026 కార్యక్రమంలో భాగంగా నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మాడ్గులపల్లి మండల ఎస్ఐ కృష్ణయ్య మరియు పోలీస్ వారి ఆధ్వర్యంలో మాడ్గులపల్లి టోల్గేట్ దగ్గర హెచ్ పి పెట్రోల్ బంకులో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వారికి పెట్రోల్ సరఫరా నిలిపివేయాలనే 'నో హెల్మెట్ నో పెట్రోల్' నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో తల గాయాల వల్ల ప్రాణనష్టం అధికంగా జరుగుతున్న నేపథ్యంలో, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా ఐ ఎస్ ఐ బ్రాండ్ గల హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతతో పాటు కుటుంబ భవిష్యత్తును కాపాడే కీలక అంశమని పోలీసులు పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలను పాటించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని మాడ్గులపల్లి పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి



నల్లబెల్లి జనవరి 05 తెలంగాణ పత్రిక

కొండాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు ఉడుత శ్రీకాంత్ నానమ్మ మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉడుత రాజు తల్లి గారైన ఉడుత పాపమ్మ నిన్న రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా ఈ నాగుర్ల పల్లి గ్రామంలో వారి భౌతిక దేహానికి పూల మాల వేసి, నివాళులు అర్పించి వారి అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, మరియు మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్ గూబ రాజు, అబ్బు అఖిల్, ఈర్ల రామ్మూర్తి, కృష్ణం రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోచారం మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 5 తెలంగాణ పత్రిక

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని పోచారం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం,జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కోదూరి బిక్షపతి, తలారి బిక్షపతి, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## టిజీవో సేవలు అమోఘం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)05 జనవరి

సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టిజిఓస్ యూనియన్ తరపున జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీజీవో అధ్యక్షులు విట్టల్ సెక్రెటరీ నాగభూషణం ట్రెజరర్ శ్రీనివాస్ అసోసియేట్స్ ప్రెసిడెంట్ ఎల్లయ్య వైస్ ప్రెసిడెంట్ వేణు జాయింట్ సెక్రెటరీ నాగ రాజు ఆర్గనైజర్ సెక్రెటరీ సుదర్శన్ ఆఫీస్ సెక్రటరీ బాల్ రెడ్డి డి పి ఆర్ ఓ రాజు మరియు లింగేశ్వర్ వారితో పాటు వివిధ శాఖలకు చెందిన శాఖాదికారులు దేవకుమార్ ఎల్లయ్య శ్రీనివాస్ అనిల్ కుమార్ మొదలగున్నవారు ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచినారు. జిల్లా కలెక్టర్ మట్లాడుతు అధికారులు మంచిగా పనిచేసి ముందు వరుసలో మెదక్ జిల్లాను తీసుకెళ్లాలని ఆదేశాలు ఇచ్చినారు.

## తెలంగాణలో గురుకుల పాఠశాలలకు దరఖాస్తుల ఆహ్వానం..

– ప్రిన్సిపల్ సృజన..




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 5

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. సృజన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ గురుకుల పాఠశాల లో ఐదవ తరగతి నుంచి 9వ తరగతి వరకు పాఠశాలలో చేరేందుకు దరఖాస్తులు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీలోగా అవసరమైన ధ్రువపత్రాలతో మీ సేవ కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 22న ఎంపిక చేసుకున్న పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా మొదటి ప్రాధాన్యత ఇచ్చిన పాఠశాలలో ప్రవేశం పొందుతారని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న 32ఆవులను గోశాలకు తరలింపు

– విశ్వ హిందూ పరిషత్ గోరక్షక ప్రముఖ్ దేవులపల్లి నవీన్

హుజురాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామానికి చెందిన జక్కుల ఓదెలు మెట్లపెల్లి గ్రామం నుండి ధర్మరాజు పల్లెకు తరలించే క్రమంలో గమనించిన వావిలాల ప్రజలు అనుమానం రావడం తో జమ్మికుంట మండలం గోరక్ష ప్రముఖ్ దేవులపల్లి నవీన్‌కి సమాచారం అందించగా వెంటనే స్పందించిన నవీన్ వావిలాలకు చేరుకొని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై అందే సతీష్ అక్కడికి చేరుకుని విచారించగా ఓదెలు తను పెంచుకొనుటకు



కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన సంగని సంపత్ వద్ద విక్రయించానని వాటిని పెంచు కొనుటకు తీసుకెళుతున్నానని చెప్పగా అక్కడి గ్రామస్తులు వాటిపై అనుమానం ఉందని ఎస్ఐకి తెలపగా గ్రామంలో ఉన్న గౌడ సంఘ భవనంలోని స్థలంలో వాటిని ఉంచి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఓదెలపై కేసు నమోదు చేసి ఆవులను భూపాలపల్లి గోశాలకు నవీన్ ఆధ్వర్యంలో పోలీసులు తరలించారు. ఈ సందర్భంగా దేవులపల్లి నవీన్ మాట్లాడుతూ ఈ ఆవుల సమాచారం అందించిన గ్రామ సర్పంచ్ కొండ అర్జున్ కు గ్రామ ప్రజలకు ముఖ్యంగా పోలీస్ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆవులను పెంచు కోవడానికి తప్ప క్రయవిక్రయాలను చేయడం చట్టరీత్యా నేరమని ఈ సందర్భంగా నవీన్ తెలియజేశారు.వీరి వెంట గంధం అంజి, చిలుక రాజు, బిసాడి రాజు, కౌశిక్, వీరగోని రాజయ్య , జెసిబి సదానందం, రాజేందర్, సందీప్, జయకర్, కొండ హరీష్, రాగల్ల మహేష్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రాథమిక సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

– తోమిటి సదానంద చారి.

– కాసుల కిరణ్ కుమార్

హుజురాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాదు సంస్థకు అనుబంధ సంఘాలైన ప్రాథమిక విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీల లిమిటెడ్ సంఘాలకు గత ప్రభుత్వం 2018/19 సంవత్సరంలో ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఒక్క రూపాయి బడ్జెట్ ఇవ్వలేదు 2023 సంవత్సరంలో జూన్ నెలలో గత ప్రభుత్వం ఐదో నెంబర్ జీవో తీసి చేతివృత్తులకు అనే లక్ష రూపాయల సబ్సిడీ ప్రకటించి గతంలో ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తులను పట్టించుకోకుండా వ్యక్తిగత రుణాలు వారికి ఇష్టం వచ్చిన వారికి ఇవ్వడం జరిగింది అభయా హస్తం మేనిఫెస్టో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికలు 2023 సంవత్సరం పేజీ నెంబర్ 16 బిసి డిక్లరేషన్ ఈ చేతి వృత్తులకు సహాయం క్రమ సంఖ్య నెంబర్ 13 లో బీసీ కార్పొరేషన్ల ఫెడరేషన్ కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ మరియు పది లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించిన నేపథ్యంలో మా యొక్క తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సోసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ అనుబంధ సొసైటీలకు బడ్జెట్ కేటాయించాలని గతంలో 2018 సంవత్సరంలో ఆన్ లైన్ దరఖాస్తులను లబ్ధిదారుల పెండింగు దరఖాస్తుల కు నిధులు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం 1964 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సహకార





చట్ట ప్రకారంగా 11 మంది నుండి 15 మంది వరకు సభ్యులు కలిసి రిజిస్ట్రేషన్ చేసుకుని అట్టి సంఘాలను తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కో ఆపరేటివ్ సోసైటిస్ కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ నందు అనుబంధ సంఘాలు గుర్తింపు పొందినవి ఇట్టి సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు సబ్సిడీ ఇస్తామని ఏనాటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులైన 1 ఇనుము 2 కర్ర 3 ఇత్తడి 4 శిల్పి 5 బంగారం కుల చేతివృత్తులతో పాటుగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినది ఈప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వము బిసి కామారెడ్డి డెకరేషన్‌లో చెప్పిన విధంగా వెంటనే కో ఆపరేటివ్ సొసైటీలకు 10లక్షల సబ్సిడీ రుణాలు ఆర్థిక సహాయం బడ్జెట్ కేటాయించాలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నడుస్తున్న 11 బిసి కులాల ఫెడరేషన్ల లను కార్పొరేషన్ సంబంధించిన 11 మంది 15 మంది వరకు సహకార సంఘాలను ఏర్పాటు చేసు కున్నటకు గతంలో ఆన్ లైన్ సిస్టం లను కాంగ్రెస్ ప్రభుత్వము సి సి జి ఆన్ లైన్ నిలిపి వేసినది సి సి జి కి కట్టవలసిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి ఆన్ లైన్ లను పునరుద్దించాలని డిమాండ్ చేస్తున్నాం మరియు 11 బీసీ కులాల ఫెడరేషన్ లను కార్పొరేషన్లను సంబంధించిన సహకార సంఘాలను మరియు మహిళ సొసైటీలను డ్వాక్రా మరియు శ్రీనిధి మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీతో అప్పు గ్రామీణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా స్వయం సహాయక మహిళా బృందాలకు మంజూరు చేస్తున్న ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వము ఈ విశ్వబ్రాహ్మణ ప్రాథమిక మహిళ సహకార సంఘాల పాటుగా 11 బీసీ కులాల ఫెడరేషన్ల కార్పొరేషన్ల మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయంని అందించాలని డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సహకార సొసైటీలకు 11 ఫెడరేషన్ల కార్పొరేషన్ల సహకార సంఘాలకు రిజిస్టర్ అయినటువంటి సొసైటీలకు రాష్ట్ర ప్రభుత్వము ఒకే సమయంలో ఎన్నికలు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తొవిటి సదానందచారి ,రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు కటుకోజ్వల సదానందం, ఆకారపు రమేష్, కలికోట శారద, జిల్లా నాయకులు తేలుకుంట్ల వెంకటేష్, నాంపల్లి విశ్వరూప చారి పాల్గొన్నారు.

# సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలను విజయవంతం చేయండి

– కోదాడ మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, సహాయ కార్యదర్శి పోతురాజు

కోదాడ: జనవరి 05(తెలంగాణ పత్రిక)

భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు ముగింపు వేడుకల సందర్భంగా జనవరి 18 వ తారీకున ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోదాడ మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు సహాయ కార్యదర్శి పోతురాజు రాజేశ్వరరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు సోమవారం కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామంలో స్థానిక బత్తినేని శ్రీనివాసరావు నివాస గృహములో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ 19, 25 డిసెంబర్ 26వ తారీకు ఉత్తరప్రదేశ్లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ



ఆనాటి నుండి నేటి వరకు దేశంలో అంటరాని తనము కులవివక్షత జరగాలని దున్నేవానికే భూమి కావాలని వ్యవసాయ కూలీలు పారిశ్రామిక కార్మికులు కూలిరేట్లు పెంచాలని సమసమాజ స్థాపన జరగాలని నిరంతరం పేదల పక్షాన పోరాటం నిర్వహించిన ఏకైక ఎర్ర జెండా కమ్యూనిస్టు పార్టీ అని అని తెలిపారు, జనవరి 18వ తారీకు ఖమ్మం మహానగరంలో ఐదు లక్షల మంది కార్యకర్తలతో జరిగే భారీ బహిరంగ సభను కోదాడ మండలం నుండి భారీ ఎత్తున తరలి ఖమ్మం సభను విజయవంతం చేయాలని తెలిపారు మండల పరిధిలో ఉన్న మండల పరి ధి ఉన్న అన్ని గ్రామాలలో కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు మహోత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని నూతన జండాల దిమ్మెల ఏర్పాటు చేసుకోవాలని గ్రామ పుర వీదులలో ఎర్ర తోరణాలతో అలంకరించుకొని ఖమ్మం కదం తొక్కాలని కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ , అల్వాల్ పురం గ్రామ కార్యదర్శి గొను నగేష్, గొట్టేముక్కల కోటి నారాయణ బత్తినేని శ్రీనివాసరావు, రాయపూడి కాటంరాజు, కమతం కుటుంబరావు కొండా కోటేశ్వరరావు సయ్యద్ నాగుల మీరా ,నిడికొండ శ్రీనివాసరావు, ,ఖాజమియా నిడిగొండ రాంబాబు ,రేపల్లె శ్రీను, ఎల్లయ్య, అల్వాల శ్రీను, మల్లారెడ్డిగూడెం బాబు, చర్ల నవీన్, మధ్యానపు శీను ,తదితరులు పాల్గొన్నారు.

## చిన్న శంకరంపేట మండలం సర్పంచి ఫోరం అధ్యక్షునిగా మోహన్ నాయకు నియామక పత్రం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం జనవరి 5 (తెలంగాణ పత్రిక)

మెదక్ జిల్లా కేంద్రంలో వెంకటేశ్వర గార్డెన్లో నిర్వహించిన జిల్లా సర్పంచుల సమావేశంలో జిల్లా సర్పంచుల ఫోరం కార్యవర్గంను ఎన్నుకోబడింది. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామానికి చెందిన హలవత్ మోహన్ నాయక్ ను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు చల్లగొని వెంకటేష్ యాదవ్, జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు గారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు, చిట్కుల మైపాల్ రెడ్డి గారు,కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.



# సూర్యారాధనతో శుభారంభం. సంక్రాంతి సంబరాల సాంస్కృతిక వైభవం..

- పంటల పండుగ నుంచి ప్రజల పండుగగా మారిన మహోత్సవం..
- కాంగ్రెస్ పార్టీ యువనేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 05, (తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ వేముకుంట గౌతమి నగర్, శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలిత పోచమ్మ మందిర ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ యువనేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు, నిర్వహించరు,ఈ ముగ్గుల పోటీలో స్థానిక మహిళలే కాకుండా ఇతర కాలనీలకు చెందిన మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు ప్రజల జీవన విధానానికి, వ్యవసాయ సంస్కృతికి, ఆధ్యాత్మిక భావనలకు ప్రతీకగా నిలిచే అతిపెద్ద పండుగ సంక్రాంతి. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు.ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, కష్టానికి ఫలితం దక్కిన ఆనందానికి, కుటుంబ బంధాల బలానికి ప్రతిరూపం. తరతరాలుగా కొనసాగుతున్న ఈ మహా పండుగ నేటికీ అదే ఉత్సాహంతో, అదే సంప్రదాయ ఘనతతో జరుపుకుంటుండటం విశేషం. సంక్రాంతి అంటే రైతు చిరునవ్వు. పొలాల్లో పండిన పంట చేతికి రావడంతో భూమాతకు, సూర్యదేవునికి కృతజ్ఞతలు తెలుపుకునే సమయం. అందుకే ఈ పండుగను కృతజ్ఞతా పండుగగా కూడా భావిస్తారు. భోగి, మకర సంక్రాంతి, కనుమగా మూడు రోజుల పాటు జరుపుకునే ఈ సంబరాలు గ్రామీణ జీవనాన్ని మరింత ఉత్సాహంగా మారుస్తాయి. అలాగే భోగి, పాతదాన్ని వీడి కొత్తదానికి స్వాగతం సంక్రాంతి సంబరాలకు ఆరంభం భోగి పండుగతోనే. పాతదాన్ని విడిచి కొత్త ఆశలతో ముందుకు సాగాలనే సందేశాన్ని భోగి మంటలు తెలియజేస్తాయి. ఇంటి ముందు భోగి మంటలు వేయడం ద్వారా దుష్టశక్తులు దూరమవుతాయని, శుభశక్తులు ప్రవేశిస్తాయని సనాతన ప్రజల నమ్మకం. ఈ రోజున ఇళ్లను శుభ్రపరచడం, కొత్త వస్తువులను కొనుగోలు చేయడం, పిల్లలకు భోగి



పళ్ళు పోయడం వంటి సంప్రదాయాలు కుటుంబ వాతావరణాన్ని మరింత ఆనందంగా మారుస్తాయి. మకర సంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాల ఆరంభం మకర సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు. ఈ రోజుతో ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవు తుందని శాస్త్రాలు చెబుతాయి. సూర్యుడు సమస్త జీవరాశికి ప్రాణాధారం కావడంతో ఆయనను ప్రత్యక్ష దేవుడిగా ఆరాధించడం మన భారతీయ సనాతన సంప్రదాయం. ఈ సందర్భంగా తెల్లవారుజామునే స్నానాదులు చేసి సూర్యదేవునికి అర్ఘ్యప్రదానం చేస్తారు. నూతన ధాన్యాలు, నువ్వులు, బెల్లం, చెరకు, పాయసం వంటి నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజల ద్వారా ఆరోగ్యం, ఆయుష్షు, సమృద్ధి లభిస్తాయని భక్తుల విశ్వాసం. మకర సంక్రాంతి మనకు క్రమశిక్షణ, ధర్మం, ప్రకృతితో సమన్వయంగా జీవించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది..

**రంగురంగుల ముగ్గులు. మహిళల కళాత్మక ప్రతిభకు వేదిక..**

సంక్రాంతి పండుగ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది రంగురంగుల ముగ్గులే. తెల్లవారుజామున ఇళ్ల ముందు మహిళలు వేసే ముగ్గులు శుభ సూచకాలు మాత్రమే కాకుండా, సంప్రదాయ కళలకు నిలువెత్తు నిదర్శనం. పంటలు, సూర్యుడు, దేవతలు, ప్రకృతి, గ్రామీణ జీవన దృశ్యాలతో అలంకరించిన ముగ్గులు పల్లె సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతను వెలికి తీస్తూ, సామాజిక ఐక్యతను పెంపొందిస్తున్నాయి. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ ఈ పోటీలను ఆసక్తిగా తిలకిస్తారు. సంప్రదాయాన్ని కొత్త తరానికి చేరవేసే వేదికగా ఇవి నిలుస్తున్నాయి. కనుమ రైతు జీవనానికి అంకితం సంక్రాంతి పండుగలో చివరి రోజు కనుమ. ఇది పూర్తిగా రైతు జీవితానికి అంకితం.



పశువులను అలంకరించి పూజలు చేయడం, వ్యవసాయ పనిముట్లను శుభ్రపరచి గౌరవించడం ఈ రోజు ప్రత్యేకత. వ్యవసాయం, పశుసంపద మధ్య ఉన్న అనుబంధాన్ని కనుమ పండుగ గుర్తు చేస్తుంది. ఈ రోజు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది..

**సంస్కృతి, సంప్రదాయం, సమరసత. సంక్రాంతి సందేశం..**

సంక్రాంతి పండుగ మనకు కేవలం ఆనందాన్ని మాత్రమే కాదు, జీవన విలువలను కూడా నేర్పుతుంది. కుటుంబ సభ్యులంతా కలిసి గడపడం, పెద్దలకు గౌరవం ఇవ్వడం, ప్రకృతిని కాపాడుకోవడం వంటి విలువలను ఈ పండుగ గుర్తు చేస్తుంది. ఆధునికత ఎంత పెరిగినా, సంక్రాంతి లాంటి పండుగలు మన మూలాలను గుర్తు చేస్తూ సమాజాన్ని ఏకం చేస్తున్నాయి. తరతరాలుగా కొనసాగుతున్న ఈ మహా పండుగ తెలుగు సంస్కృతికి చిరస్థాయిగా నిలుస్తూ, రాబోయే తరాలకు కూడా అదే విలువలను అందిస్తోంది. అంటూ, కట్ల చంద్రశేఖర్ రెడ్డి. సంక్రాంతి పండుగ గురించి క్షుణ్ణంగా విస్తృతంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ ధర్మకర్త గుర్రపు రవీందర్ రావు మాజీ కౌన్సిలర్. గుర్రపు విజయలక్ష్మి. గుర్రపు శ్రీకాంత్. కాలనీ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు హయాజ్ అహ్మద్ ఖాన్. సౌందర్య రాజన్. హరి కిషన్, మహిళా కాంగ్రెస్ నాయకులు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, యువతులు, స్థానిక నాయకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొని ముగ్గుల పోటీలను వీక్షించారు. విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ ముగ్గుల పోటీలు సంక్రాంతి పండుగ ఉత్సాహాన్ని ప్రజల్లో మరింత పెంచి, ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు..

# ఆర్టీసీ గ్రాడ్యుయేట్ ట్రైనీల 'శిక్షణ' వృథానేనా?

- మూడేళ్ల సేవలకు విలువ ఎక్కడ?

హుజురాబాద్ జనవరి 05 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన టీజీఆర్టీసీలో మూడేళ్లుగా నిరంతరంగా సేవలందిస్తున్న గ్రాడ్యుయేట్ ట్రైనీలు ఇంజినీరింగ్, నాన్ఇంజినీరింగ్ తమ భవిష్యత్తు ఏమవుతుందన్న ఆందోళన పట్టించుకోని ఆర్ టీ సి అధికారులు కొట్టుమిట్టాడుతున్న ఆర్టీసీ గ్రాడ్యుయేట్ ట్రైనింగ్‌లు. ప్రభుత్వ సంస్థలో పనిచేస్తూ అనుభవం సంపాదించినా, ఆ అనుభవానికి ఎలాంటి గుర్తింపు లేకపోవడం తమను తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తోందని ట్రైనీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 350 మంది గ్రాడ్యుయేట్ ట్రైనీలు టీజీఆర్టీసీ లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తుండగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే 33 మంది ట్రైనీలు మూడేళ్లుగా సంస్థ సేవలో కొనసాగుతున్నారు. డిపోలు, వర్క్‌షాపులు, పరిపాలనా విభాగాల్లో పూర్తి స్థాయి ఉద్యోగుల్లానే బాధ్యతలు మోస్తున్నామని, అయినా తమను ఇప్పటికీ 'ట్రైనీలు'గానే చూస్తుండటం అన్యాయమని వారు వాపోతున్నారు.ప్రభుత్వం విడుదల చేస్తున్న టీఎస్‌టీఎంఎస్, టీఎస్‌పీఎస్సీ తదితర నోటిఫికేషన్ల లో తమకు ఒక్క మార్కు కూడా వెయిటేజీ ఇవ్వకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని



ట్రైనీలు అంటున్నారు. "ప్రైవేట్ సంస్థల్లో అనుభవానికి ప్రాధాన్యం ఇస్తారు, కానీ ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేసిన అనుభవానికి విలువ లేకపోవడం బాధాకరం" అని వారు ప్రశ్నిస్తున్నారు.మూడేళ్లుగా ప్రజా రవాణా వ్యవస్థను నిలబెట్టేందుకు కష్టకాలంలోనూ విధులు నిర్వర్తించామని, కష్ట కాలంలోనూ ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందించామని గుర్తు చేస్తున్నారు. "అనుభవం ఉన్నా లాభం లేకపోతే, ఈ శిక్షణ వల్ల ఉపయో గమేంటి? ఈ మూడు సంవత్సరాలు మా జీవితంలో వృథానేనా?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు.గ్రాడ్యుయేట్ ట్రైనీల నియామక సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని, శిక్షణ అనంతరం ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఇప్పుడు మౌనంగా ఉండటం నమ్మకద్రోహమని ట్రైనీలు ఆరోపిస్తున్నారు. పూర్తి కాల ఉద్యోగుల్లా పని చేయించుకుని, ఉద్యోగ హక్కులు ఇవ్వకపోవడం శ్రమ దోపిడీతో సమానమని వ్యాఖ్యానిస్తున్నారు. ఇక పై కూడా ఇదే పరిస్థితి కొనసాగితే తమ కుటుంబ భవిష్యత్తు అంధకార మవుతుందని, వయస్సు పెరిగిపోతే ఇతర పోటీ పరీక్షలకు కూడా అనర్హులవుతామన్న భయం వెంటాడుతోందని ట్రైనీలు చెబుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, టీజీఆర్టీసీ గ్రాడ్యుయేట్ ట్రైనీల అనుభవానికి తగిన వెయిటేజీ ఇవ్వాలని, ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.కనీసం ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా అయినా తమకు న్యాయం చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు. ప్రజా రవాణా వ్యవస్థ కోసం మూడేళ్లుగా శ్రమించిన తమ సేవలను ప్రభుత్వం గుర్తించాలనే ఒక్కటే తమ ఆశగా ట్రైనీలు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, గ్రాడ్యుయేట్ ట్రైనీల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందా? లేక మూడేళ్ల అనుభవం కాగితాలకే పరిమితమవుతుందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగుతున్నాయి.

# ఎలాంటి పైరవీలు లేకుండాపోలీస్ అధికారులను సంప్రదించాలి

- ప్రజావాణి కార్యక్రమములో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 05



జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, వివాదాల ను, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పిర్యాదిదారులా నుండి నేరుగా స్వీకరించారు. కార్యక్రమంలో ఎస్పీ ఒక్కొక్క ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుని, సమస్య లను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై సంబంధిత ఎస్.ఎచ్.ఓ లతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని, చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం మా ప్రధాన బాధ్యతని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం ఉందని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలనువెల్లడించాలని,ఇప్పటికే ప్రజావాణి ద్వారా పరిష్కారమైన అనేక కేసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని ఎస్పీ తెలిపారు.

## దేవరుప్పుల వాగు నుండి ఇతర మండలాలకు వెళ్ళే ఇసుక ట్రాక్టర్లకు అనుమతులివ్వొద్దని కలెక్టర్‌కు వినతి..



జనగామ జిల్లా:

రెండు రోజుల క్రితం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరిట దేవరుప్పుల గ్రామ వాగు నుండి ఇసుకను ఇతర మండలాలకు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్న విషయాన్ని తెలుసుకొని ఇసుక ట్రాక్టర్ లను అడ్డుకొని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బైఠాయించి దేవరుప్పుల గ్రామం నుండి ఇసుకను తరలించే టాక్టర్లకు పర్మిషన్ లు ఇవ్వొద్దని ధర్నా నిర్వహించిన దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్,వార్డు సభ్యులు,అతని వర్గీయులు,రైతులు. అందులో భాగంగానే ఈ రోజు దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్,అతని వర్గీయులు,వార్డు సభ్యులు,రైతులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషను కలిసి దేవరుప్పుల గ్రామ వాగు నుండి ఇతర మండలాలకు ఇసుకను తరలిసున్న ఇసుక ట్రాక్టర్ లకు అనుమతులు ఇవ్వొద్దని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య,తోటకూరి రమేష్, గోడిశాల శ్రీను,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్,పెద్ది వర్గం నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి విలువిద్య పోటీలకు మద్దుల శ్రీనిక



విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, జబ్లానవారు 6, తెలంగాణ పత్రిక

జాతీయస్థాయి విలువిద్య పోటీలకు నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలంలోని తొండాకూరు గ్రామానికి చెందిన ప్రముఖ మద్దుల శ్రీనిక ఎంపికయ్యారు. జాతీయ స్థాయి క్రీడాకారుడు ఖేలో ఇండియా విలువిద్య శిక్షకుని కుమార్తె నే ఈ శ్రీనిక. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 69వ జాతీయస్థాయి పోటీలకు అండర్ -17 విభాగంలో పాల్గొంటుంది.ఈ పోటీలు ఈనెల 6 నుంచి 10 వరకు జార్ఖండ్ రాష్ట్రం లో గల రాంచిలో జరగనున్నాయి..

## బీజేపీ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పణ



పాపన్నపేట, ప్రతినిధి జనవరి 05: (తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో సోమవారం రోజు పలు రైతాంగ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ చారి మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా పేరు పొందిన తెలంగాణలో శుష్క వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు.రైతులకు సన్న వడ్లపై క్వింటాలకు రూ.500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రగాల్బాలు పలికిన రేవంత్ రెడ్డి సర్కారు ఇంకా 45 శాతం మందికి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. తక్షణం బోనస్ అందించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తున్నామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 60 శాతం మంది రైతులకు మాత్రమే చేశారని మిగిలిన 40 శాతం మంది రైతులు ఇంకా బ్యాంకుల ముందు పడిగాపులు కాస్తున్నారని తక్షణమే వారందరికీ రుణమాఫీ చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.సాదా బైనామాలలో పట్టాలు చేస్తామని చెప్పి చాలా కాలం గడుస్తున్నా ఇప్పటివరకు కూడా ఆ దిశగా అడుగులు వేయకపోవడం పట్ల బిజెపి నాయకులు తక్షణమే పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు.సింగూరు సాగు జలాలపై ఆధారపడి ఎక్కువ ఆయకట్టు పాపన్నపేట మండలంలో సాగు చేయడం జరుగుతుంది రెండు సంవత్సరాల పాటు వనదుర్గా ప్రాజెక్టులోకి నీరు రావు అని ప్రకటించిన నేపథ్యంలో ఆ రెండు సంవత్సరాలలో పంట నష్టపోయేటటువంటి రైతులకు ప్రభుత్వం ఏరకంగా ఆదుకుంటుందో సింగూరు నీటి విడుదలపై స్పష్టమైన హామీని రైతులకు ఇవ్వాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ నరేష్, సీనియర్ నాయకులు ఆకుల సుధాకర్, దుర్గయ్య, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు బాగేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వడ్లభాగేష్,యువ మోర్చా అధ్యక్షులు జగదీష్, కార్యదర్శులు మొక్కల గోపాల్,పెంటయ్య,ఏసు, దుర్గయ్య,సాయిబాబా, కోశాధికారి రాజేందర్, బూత్ అధ్యక్షులు సత్యం, గోపాల్,బాబు, జిన్న గోపాల్,జిన్న విజయ్, తిరుపతి, సత్యనారాయణ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగస్తుల ముందస్తు అరెస్ట్

**– అదుపులోకి తీసుకున్నసిరిసిల్ల పట్టణ పోలీసులు**




సిరిసిల్ల టౌన్ జనవరి 5 (తెలంగాణ పత్రిక )

రిటైర్డ్ ఉద్యోగస్తుల బకాయిల సాధన కొరకు చలో అసెంబ్లీకి కార్యక్రమానికి వెళ్లకుండా నిన్న రాత్రి ముందస్తుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లారపు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి ధ్యానపల్లి పరమేష్, కార్యదర్శి మద్దికుంట లక్ష్మణ్ లను ఆదివారం రాత్రి ముందస్తుగా అదుపులోనికి తీసుకున్నారు. ఈ సందర్భం గా జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లారపు పురుషోత్తం మాట్లాడుతూ 2024 మార్చి నుండి ఇప్పటివరకు దాదాపు 22 మాసంలు గడిచిన రాష్ట్రంలో సుమారు 20,500 మంది రిటైర్ అయినప్పటికీ చాలామందికి ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు రాలేదని ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లడానికి ఇంతవరకు మేము నిరసనలు, ధర్నా కార్యక్రమాలు, నిరాహార దీక్షలు కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని చివరికి ఈరోజు చలో అసెంబ్లీ కార్యక్రమం రాష్ట్ర నాయకత్వం ఏర్పాటు చేశారని తెలిపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని ఈ విషయం అడిగినప్పటికీ కూడా ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల విషయంలో దాట వేసే వైఖరి అవలంబిస్తుందని తెలిపారు. కావున ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మాత్యులు వెంటనే స్పందించి రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కి మనవి చేస్తున్నామని తెలిపారు.

## చనిపోయిన బాలింత కుటుంబాన్ని పరామర్శించిన కొండూరి...



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ఇటీవల ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చి చనిపోయిన బాలింత కుటుంబాన్ని మాజీ నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు సోమవారం రోజున పరామర్శించారు ఇలా జరగడం చాలా బాధాకరమని కుటుంబ మానికి అండగా ఉంటామని తెలిపారు.

## రాయికోడ్ లో ఆర్ సి ఎం షాప్ ప్రారంభోత్సవం

తెలంగాణ పత్రిక రైకోడ్ మండల్ :జనవరి 5: –న్యూస్



రైట్ కాన్సెప్ట్ మార్కెటింగ్ కంపెనీ ఉత్పత్తుల దుకాణం ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది,షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా టెక్నికల్ అచ్యువల్ ముస్తరి రాజ్ కుమార్, కేదార్నాథ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైట్ కాన్సెప్ట్ మార్కెటింగ్ అనేది భారతదేశంకు చెందిన డైరెక్ట్ సెల్లింగ్ నెట్వర్క్ మార్కెటింగ్ కంపెనీ,ఈ కంపెనీ ఉత్పత్తి చేసే అందరూ వాడే కిరాణా సరుకులు, ఆరోగ్య ఉత్పత్తులు, వ్యక్తిగత సంరక్షణ, గృహోపకరణాలు తదితర వస్తువులను కస్టమర్ కు డైరెక్ట్ గా విక్రయిస్తూ వారు తెలిసిన వారికి,వాళ్ళు ఇంకొకరికి తమ కంపెనీ ఉత్పత్తులను అమ్మడం ద్వారా జట్టు నిర్మాణం ద్వారా అధిక ఆదాయం సంపాదించే అవకాశాన్ని కల్పిస్తుందని,రైట్ కాన్సెప్ట్ మార్కెటింగ్ కంపెనీ 2000వ సంవత్సరం లో టీసీ చోప్రా అనే వ్యక్తి ప్రారంభించడం జరిగిందని, ఈ కంపెనీ భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం పని చేస్తుందని, ఎంతో మంది విద్యార్థులు,గృహిణులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారస్తులు తమకు అవసరం అయ్యే వివిధ రకాల వస్తువులను కొంటూ తెలిసిన వారిని జాయిన్ చేస్తూ అధిక ఆదాయాన్ని సంపాదిస్తున్నారని కావున ఎటువంటి సందేహం లేకుండా కంపెనీ వస్తువుల గురించి పూర్తిగా తెలుసుకుని వాటిని కోని మీకు తెలిసిన వారిని జాయిన్ చేస్తూ అధిక ఆదాయాన్ని సంపాదించాలని తెలిపారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం

**–మొదటిపేజీ తరువాయి:** ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం తాము మద్దతిచ్చినా కొన్ని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వానికి భయపడి రాజీ పడుతున్నాయన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యా సమస్యలపై ఏబీవీపీ చేస్తున్న ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్సాస్సార్ కన్వెన్షన్ లో సోమవారం ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సభలకు రాష్ట్ర విద్యార్థి పరిషత్ అధ్యక్షులు హెచ్ సీయూ ప్రొఫెసర్ రావుల క్రిష్ణ, కార్యదర్శి రాంబాబు, కర్నె రామచందర్, గీతాసింగ్, భీమనపల్లి శ్రీకాంత్ హాజరైన ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పానగల్ కు చెందిన సామాజిక కార్యకర్త, హెచ్ఐవీ బాధితులకు, వారి పిల్లలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న భీమనపల్లి శ్రీకాంత్ కు 'జనమంచి గౌరీశంకర్ జీ యువ పురస్కార్ ను' కేంద్ర మంత్రి అందజేశారు. అనంతరం మహాసభలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగం చేశారు. ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 'జనమంచి గౌరీశంకర్ జీ' యువ పురస్కార్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. జనమంచి గౌరీశంకర్ జీ వ్యక్తి. విద్యార్థులకు ఐకాన్. ఇంటిపేరును సార్థకం చేసుకున్న జనం మనిషి గౌరీజీ. ఏబీవీపీయే ఆయన జీవితం. బాల్యం నుండి చనిపోయేదాకా ఏబీవీపీకే సిద్ధాంతాలకే అంకితమైన నాయకుడు. ఉమ్మడి ఏపీలో విద్యార్థి పరిషత్ ను అంచెలంచెలుగా ఎదిగేలా చేసిన వ్యక్తి గౌరీజీ. విద్యార్థి నాయకులకు శిక్షణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. క్యాపిటేషన్ ఫీజులకు వ్యతిరేకంగా, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక రూపాల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. 1983లో నక్సల్స్‌కు వ్యతిరేకంగా తొలి ఉద్యమం ప్రారంభించిన ఏబీవీపీ నాయకుడు గౌరీశంకర్ జీ. ఉగ్రవాదంపై కూడా విద్యార్థులను చైతన్యం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం పోరాడారని బండి సంజయ్ గుర్తు చేశారు. ఏబీవీపీ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, జనసంఘ్ నాయకులు మాత్రమే 370 ఆర్టికల్ కోసం పోరాడారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వంటి వారు బలిదానం చేశారు. వారి త్యాగాలు వృధా పోకూడదనే మోదీ ప్రభుత్వం 370 ఆర్టికల్ ను రద్దు చేశారు. అట్లాగే అయోధ్య రామమందిరంలో కరసేవకుల త్యాగాలు, బలిదానాలు వృధా కావొద్దని రామ మందిరాన్ని నిర్మించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ దేశంలో ఎలాంటి సమాజం నిర్మాణం కావాలో ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నా. పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో క్లాస్ రూముల్లో చీకటి రాజ్యమేలుతోంది. స్కూళ్లో టీచర్ లేడు. టాయిలెట్లు లేవు. బెంచ్ లు లేవు. అయినా ఈ ప్రభుత్వానికి సిగ్గు కూడా లేదు. ఒక ప్రభుత్వం విఫలమైతే ఒక ఎన్నిక పోతుంది. విద్య విఫలమైతే ? ఒక తరం పోతుంది! కాంగ్రెస్ రెండేళ్ల పాలనతో రెండు తరాలు నష్టపోయేంతగా విద్యా వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని అన్నారు.

# ప్రతి మంగళ గురు శనివారాల్లో ఇకనుండి విద్యుత్ శాఖ - ప్రజా బాట

**– విద్యుత్ వినియోగదారులకు ఫిర్యాదులకై 1912 టోల్ ఫ్రీ సేవలు.**

**– ప్రజలకు 24/7 అందుబాటులో టోల్ ఫ్రీ నంబర్: ఎస్ఈ వెల్లడి**

కామారెడ్డి టౌన్, జనవరి 5, ( తెలంగాణ పత్రిక )




టిజిఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృత పరిచామని కామారెడ్డి సర్కిల్ విద్యుత్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ. ఆర్ రవీందర్ తెలిపారు. కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ సేవలు నిర్వహించబడుతున్నాయని, 16 సర్కిళ్ల విద్యుత్ వినియోగదారులు ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. సాంకేతికతను జోడించి సిబ్బందిని పెంచి టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు. ప్రజల్లోకి విస్తృతంగా ఈ టోల్ ఫ్రీ నంబర్ ను తీసుకువెళ్తున్నామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు, విద్యుత్ సరఫరాలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తిన, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు , అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు, క్యాటగిరి మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు. ఇందులో భాగంగా విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి , నమోదు తాలూకు సమాచారం సంబంధిత అధికారికి వెళ్తుంది , అలాగే ఫిర్యాదు దారునికి, మెసేజ్ రూపంలో వెళ్తుందన్నారు. అట్టి ఫిర్యాదు ఆ అధికారి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు. 1912 పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు . సమీక్షా చేయడం వలన త్వరిత గతిన పరిష్కారం అవుతాయాని వివరించారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు . ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 1912 ద్వారా 3974 సమస్యలు పరిష్కరించమని ఈ సందర్భంగా వివరించారు . విద్యుత్ అధికారుల ప్రజా బాట , పల్లె బాట , పొలం బాట : పొలం బాట ద్వారా ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 73 పొలంబాట కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు పేర్కొన్నారు. 1796 వంగిన స్తంభాలను సరిచేశామని , 1495 చోట్ల లూజ్ లైన్లను (వేలాడుతున్న వైర్లు) బిగించామని చెప్పారు. 2310 మధ్య స్తంభాలను ఏర్పాటు చేశామని చెప్పారు . వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని వివరించారు . గౌరవనీయులైన తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి మంగళ గురు మరియు శని వారములలో ప్రజాబాట నిర్వహిస్తున్నట్టు జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ రవీందర్ గారు తెలిపినారు ఈ ప్రజా బాటలో లోకల్ ప్రజాప్రతినిధులను ఆహ్వానిస్తున్నామని తెలిపినారు ఈ ప్రజా బాటలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపినారు.

# తెలంగాణ జాగృతి బాధితుల ఐక్యవేదిక

సిరిసిల్ల టౌన్ జనవరి 5 (తెలంగాణ పత్రిక)




తెలంగాణ జాగృతి దాదాపుగా 20 సంవత్సరాల క్రితం పిరియడ్ మందితో మొదలై, తెలంగాణ ఉద్యమంలో మమేకమై పోరాడినటువంటి సంస్థలో, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీల సహకారంతో జాగృతి అంచలంచెలు ఎదిగిన విషయం వాస్తవం. అప్పటి బడుగు బలహీనవర్గాల కార్యకర్తల కృషితో కల్వకుంట్ల కవిత అధికారం వచ్చిన తర్వాత అందలమెక్కి, అధికార గర్వంతో కార్యకర్తల భుజాలను తొక్కి విలాసవంతమైన జీవితం అనుభవించి, తన గురించి పని చేసిన కార్యకర్తలను మరిచి, అప్పుడు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించకుండా ఈరోజు తమ ఉనికి చాటుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా జాగృతి జనం బాట అనే కార్యక్రమంతో రావడం సిగ్గుచేటు. జాగృతి జనం పాట కార్యక్రమంలో భాగంగా రేపు సిరిసిల్ల జిల్లా పర్యటన కి వచ్చే సందర్భంలో ఎక్కడ కూడా ఆదరణ లభించకపోవడంతో డబ్బులు పంచి, జనాలను మభ్యపెట్టి కొంతమందిని కూడా పెట్టి ఉనికి చాటుకోవడం కోసం మాత్రమే ఈ పర్యటన. పర్యటనకు ముందు సాహితీవేత్తలను, కళాకారులను, బడుగు బలహీన వర్గాలను, మేధావులతో సమావేశాలు పెడతా అని చెప్పి కనీసం వీరిలో ఎవరిని కలవడం లేదు. ఎందుకంటే వీరెవరు కూడా కవితతో కలవడానికి ఇష్టం లేక ముఖం చాటేస్తున్నారు. అందుగురించి ఎక్కడైతే జనాలు ఉంటారో అక్కడికి వెళ్లి వారిని కలవడానికి కార్యక్రమాలు పెట్టుకుంటున్నారు. గుడిలోకి పోతే భక్తులతో, హాస్పిటల్ కి వెళ్తే రోగులతో, స్కూల్లోకి వెళితే విద్యార్థులతో కలిసి మాత్రమే మాకు చాలా ఆదరణ ఉందని చెప్పుకుంటున్నారు. సిరిసిల్ల జిల్లాలో జరిగిన నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి అధికారం కోల్పోయిన తర్వాత రావడం సిగ్గుచేటు. సిరిసిల్లలో ఉన్న బీడీ కార్మికులకు కనీసం పెన్షన్ విషయంలో ఇంతవరకు మాట్లాడని కవిత ఈరోజు మాట్లాడానికి వస్తుండడం మనం ఆలోచించాలి. రాష్ట్రంలో మహిళా సాధికారత గురించి కృషి చేస్తా అన్న కవిత రాష్ట్రంలో ఎంతోమంది మహిళలకు అన్యాయం జరిగినప్పుడు పని నెత్తి కూడా మాట్లాడలేదు. ఖమ్మం జిల్లా చింతపల్లి మండలంలో మరియమ్మ లాక్ అప్డేట్ గాని, ఎల్బీనగర్ లో లక్ష్మీ అనే మహిళను అప్పటి పోలీసులు విచక్షణారహితంగా కొట్టినప్పుడు మాట్లాడలేదు, గ్రూప్ వన్ అభ్యర్థిని చనిపోయినప్పుడు కనీసం పరామర్శించిన పాపాన పోలేదు, వరంగల్ విద్యార్థిని చనిపోయినప్పుడు కూడా సానుభూతి తెలియజేయలేదు. ఇలాంటి అంశాలు ఎన్నింటినో జాగృతి బాధితుల ఐక్యవేదిక నుండి ప్రతి జిల్లాలో ఎండ కట్టడానికి జాగృతి బాధితులు మరియు వారి కుటుంబాలు కవితను ప్రశ్నించడానికి ఐక్యవేదికగా ఏర్పాటు చేయనున్నాం.

# అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలి

**– సీతారాంపురం సర్పంచ్ బస్వ ఏలేంద్ర**

దేవ రుప్పుల, జనవరి 5 (తెలంగాణ పత్రిక):



అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని సీతారాంపురం గ్రామ సర్పంచ్ బసవ ఎలేంద్ర కోరారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి, సంపోషణ దివాస్, అన్నప్రాసన కార్యక్రమం జరగగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ ఎలేంద్ర మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే చిన్న పిల్లలకు నాణ్యమైన విద్యను అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తేనే పాఠశాలలకు వెళ్లాక వారు సులువుగా చదువుకుంటారన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు మంచి ప్రవర్తన కలిగి ఉంటేనే ఉన్నత చదువులకు వీలుగా ఉంటుందన్నారు. అదేవిధంగా గర్భిణీలు బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటేనే కడుపులోని బిడ్డ, డెలివరీ అయ్యాక తల్లులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, ఉపసర్పంచ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఏఎన్ఎం సరిత, అంగన్వాడి టీచర్లు అన్నపూర్ణ, సువర్ణ, యాకమ్మ, ఆయాలు, కమిటీ సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మండలాలో జరిగే ప్రజావాణి మరింత బలోపేతం చేస్తాం కలెక్టర్

- ప్రజలకు చేరువగా మండలంలో ప్రజావాణి కార్యక్రమం
- మండలంలోని ప్రజావాణి కోసం నోడల్ అధికారి నియమిస్తాం
- రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని గ్రామస్తుల విన్నపం
- 47 దరఖాస్తులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 జనవరి



ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం రేగోడు మండలంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రత్యేక అధికారిని నియమిస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేగోడు ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 47 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. భూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కోర్టు పరిధిలో, పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు. జిల్లాలోని ప్రతి మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉన్న కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, ఆయా దరఖాస్తులు ఏ అధికారి స్థాయిలో ఉన్నాయో తెలిపే సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి, వర్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తుందని, గౌరవ ముఖ్యమంత్రి గారితో కలెక్టర్ల కు జరిగిన ముఖ్య సమావేశంలో మండల స్థాయిలో ప్రజా సమస్యల కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఆదేశాలనుసారమే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దాని బలోపేతం కోసం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజల సమర్పించే ఫిర్యాదుల్లో రెండు రకాల ఫిర్యాదులు ఉంటాయని అందులో సమస్యల కోసం ఫిర్యాదులు, సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు వీటిని వేరువేరుగా పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రేగోడు ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని వారం పది రోజుల్లో పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు. రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని గ్రామస్తుల విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్తారెడ్డి, ఎంపీడీవో సీతారామమ్మ, మండల స్థాయి అధికారులు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# విస్మరణకు గురవుతున్న ఆధ్యాత్మిక వైభవం: బిక్కనూరు సిద్ధ రామేశ్వరాలయానికి నిధులెప్పుడు?

కామారెడ్డి టౌన్, జనవరి 5 ( తెలంగాణ పత్రిక )

ఒకవైపు చారిత్రక కట్టడాల పునరుద్ధరణకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుంటే, మరోవైపు అపారమైన ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన ఆలయాలు పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఇటీవల కౌలాస్ కోట, నిజాంసాగర్ నాగన్న బావి వంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించడం శుభపరిణామం. అయితే, ఇదే ఉత్సాహం రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బిక్కనూరు స్వయంభూ సిద్ధ రామేశ్వర స్వామి ఆలయంపై ఎందుకు లేదనే ప్రశ్న భక్తుల నుండి వినిపిస్తోంది.

**చారిత్రక నేపథ్యం – వర్తమాన దుస్థితి**

దక్షిణ కాశీగా పేరుగాంచిన బిక్కనూరు సిద్ధ రామేశ్వర ఆలయం భక్తుల పాలిట కల్పవల్లి. ఇక్కడి శివలింగం స్వయంభువుగా వెలియడం, ఆలయ శిల్పకళా చాతుర్యం ఎంతో విశిష్టమైనవి. కానీ, నేడు ఈ క్షేత్రం సరైన ఆదరణ లేక వెలవెలబోతోంది. ముఖ్యంగా ఆలయ ప్రాంగణంలోని కోనేరు (పుష్కరిణి) పరిస్థితి అనుకున్న స్థాయిలో మార్పులు లేవనే చెప్పుకోవాలి. ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడిన కోనేరు అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదని చెప్పాలి. దీనిని ఆధునీకరించి, మెట్లు బాగుచేసి, పర్యాటక హంగులు అద్దాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం కౌలాస్ కోట వంటి ప్రాంతాలకు ఇస్తున్న ప్రాధాన్యతను సిద్ధ రామేశ్వరాలయానికి కూడా ఇవ్వాలి. ప్రత్యేక నిధులు కేటాయిస్తేనే ఈ పురాతన కట్టడాలను భావి తరాలకు అందించగలం. భక్తుల కొరకు గదులను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెద్ద పెద్ద పండుగలకు భక్తులకు సరిపడా గదులు లేవనే విమర్శ ఎప్పుడు వినిపిస్తూ ఉంది.ప్రజాప్రతినిధులు ఇట్టి విషయంలో దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదు. నిజాంసాగర్ మరియు కౌలాస్ ప్రాంతాల అభివృద్ధికి నిధులు తెచ్చిన ప్రజాప్రతినిధులు, జిల్లాలోనే అత్యంత పేరున్న బిక్కనూరు ఆలయానికి నిధులు పెద్ద ఎత్తున తీసుకురాలేకపోతున్నారని విమర్శ వినబడుతోంది. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నా, కనీస వసతుల కల్పనలో యంత్రాంగం విఫలమవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. “బిక్కనూరు సిద్ధ రామేశ్వరాలయ అభివృద్ధి కేవలం ఒక ఆలయ పునరుద్ధరణ మాత్రమే కాదు, అది మన ప్రాంత సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం. వెంటనే ప్రభుత్వం స్పందించి మాస్టర్ ప్లాన్ రూపొందించాలి.

**స్థానిక భక్తుల ఆవేదన.**
**డిమాండ్లు ఇవే:**

-ఆలయ కోనేరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి.
-భక్తుల సౌకర్యార్థం వసతి గృహాలు, మౌలిక సదుపాయాలనుమెరుగుపరచాలి.
-ఆలయ విశిష్టతను చాటిచెప్పేలా పర్యాటక శాఖ ద్వారా ప్రచారం కల్పించాలి. చారిత్రక కౌలాస్ కోట తరహాలోనే సిద్ధ రామేశ్వర క్షేత్రం కూడా అభివృద్ధి బాట పట్టాలని, ఈ దిశగా పాలకులు తక్షణమే దృష్టి సారించాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# భిక్కనూరు ప్రాణవాయువుకు ఎం ఎస్ ఎన్ కంపెనీ గ్రహణం

-రాత్రివేళ నరకప్రాయం!
-కలుషిత గాలికి ఊపిరి సలపక గ్రామస్తుల విలవిల..
-పట్టించుకోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్..
-కొత్త పాలకవర్గంపైనే ఆశలు.

భిక్కనూరు,జనవరి 05(తెలంగాణ పత్రిక మండలప్రతినిధి )




భిక్కనూరు పట్టణ మండల కేంద్రం సమీపంలో గల ఎం.ఎస్.ఎన్ కంపెనీ నుండి వెలువడే కలుషిత గాలికి ఊపిరాడక అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు, అది రాత్రి సమయం.. పగటి బడలిక తీర్చుకోవడానికి ప్రజలు నిద్రకు ఉపక్రమించే వేళ. కానీ భిక్కనూరు గ్రామస్తులకు చుట్టు పక్కన ఉన్న గ్రామాల ప్రజలకు మాత్రం అది ఒక పీడకల. గ్రామానికి ఆనుకుని ఉన్న ఎం, ఎస్,ఎం కంపెనీ పరిశ్రమ నుండి వెలువడుతున్న విపరీతమైన దుర్గంధం మండల ప్రజలు, ముఖ్యంగా దగ్గర్లో ఉన్నటువంటి శ్రీరామ నగర్ కాలనీ వాసులు, ఊపిరి ఆడక నానా అవస్థలు పడుతున్నారు, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. గాలిలో కలిసిపోతున్న రసాయన వ్యర్థాల వాసనతో ఊపిరి పీల్చుకోవడం కూడా గగనమైపోతోంది.

**విషతుల్యమవుతున్న గాలి.. కుదేలవుతున్న ఆరోగ్యం**

పరిశ్రమల యాజమాన్యం పగటిపూట నిబంధనలు పాటిస్తున్నట్లు నటిస్తూ, చీకటి పడగానే యథేచ్ఛగా కాలుష్య కారకాలను గాలిలోకి వదులుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీని ఫలితంగా శ్వాసకోస వ్యాధులు అధికంగా ప్రభాలుతున్నాయి విష జ్వరాలతో అల్లాడుతున్నారు చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఆస్తమా, బ్రోన్కైటిస్ వంటిఊపిరితిత్తులసమస్యలతోసతమతమవుతున్నారు. అంతుచిక్కని జ్వరాలతో గ్రామంలో గత కొద్ది రోజులుగా తీవ్రమైన జ్వరాలు ప్రబలుతున్నాయి. కలుషిత గాలి, నీటి ప్రభావంతోనే ఇవి వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిద్రలేని రాత్రులతో ప్రజలు రాత్రిళ్ళు కిటికీలు, తలుపులు మూసుకున్నా కూడా ఆ ఘాటైన వాసన ఇళ్లలోకి చొరబడుతుండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

**కనుచూపు మేరలో లేని కాలుష్య నియంత్రణ బోర్డు పి,సి,బి**

ఇంత జరుగుతున్నా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. పత్రికల్లో కథనాలు వస్తున్నా, సోషల్ మీడియాలో గోడు వెళ్లబోసుకున్నా అధికారుల్లో చలనం లేకపోవడం వెనుక ఉన్న ‘అంతర్యం‘ ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పరిశ్రమల నుండి వెలువడే ఉద్గారాలను పరిశీలించాల్సిన బాధ్యతను గాలికొదిలేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్య ప్రజల పట్ల కఠినంగా ఉండే అధికారులు ఇంత జరుగుతున్నా అధికారుల్లో మార్పు రాకపోవడం ఇటువైపు చూడకపోవడం బేతాల రహస్యం..

**పాలకవర్గం మారినా.. రాత మారుతుందా?**

కొత్తగా ఎన్నికైన స్థానిక పాలకవర్గాలు ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన లోపాలను సరిదిద్ది, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవడానికి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదా కాలుష్య నియంత్రణ పద్ధతులను పాటించేలా ఒత్తిడి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అదే విదంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.. భిక్కనూరు,పెద్దమల్లారెడ్డి, కాచాపూరు, బస్వాపూర్, లక్ష్మీదేవునిపల్లి, జంగంపల్లి గ్రామ పాలక వర్గాలు ఆ దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. అభివృద్ధి పేరుతో పరిశ్రమలు స్థాపించడం తప్పు కాదు, కానీ ఆ పరిశ్రమలు ప్రజల ప్రాణాలను బలితీసుకోవడం క్షమించరాని నేరం. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి ఎం,ఎస్,ఎన్, పరిశ్రమపై క్షేత్రస్థాయి విచారణ జరపాలి. భిక్కనూరు మండల వాసులకు స్వచ్ఛమైన గాలిని, ఆరోగ్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

# చెరువుల అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుందాం

-కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి



దేవరుప్పుల, జనవరి 5 (తెలంగాణ పత్రిక):

మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో సర్వే నెంబర్: 817 లో వున్న గుర్జకుంట శిఖం మొత్తం విస్తీర్ణం 6:0 ఎకరాలు కాగా, సోమవారం దేవరుప్పుల తహసీల్దార్ అహ్మద్ కు గ్రామ సర్పంచ్ చింత రవి చెరువు శిఖం హద్దు ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పందించిన తహసిల్దార్ సంబంధిత అధికారీ ఎంసీ అరుణ జ్యోతికి వెంటనే ఆదేశాలు జారీ చేశారు. అరుణ జ్యోతి కుంటను సందర్శించి సర్వే చేసి ఉండవల్సిన శిఖం హద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింత రవి మాట్లాడుతూ ఇట్టి హద్దులు ఎవరు అతిక్రమణ చేసి కుంట శిఖం కబ్జాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులిపంపుల భాస్కర్, వార్డు మెంబర్స్ మరాఠీ కొండయ్య, చింత లక్ష్మయ్య, లింగాల సతీష్, కుంట చుట్టు పక్కల రైతులు చిందం బీరయ్య, కంచర్ల ఉప్పలయ్య, మహమ్మద్ అబ్బాస్, హైమాద్, పాషా, సర్వర్, తాటిపెల్లి సోమయ్య, కట్ల. యాదవ రెడ్డి, పడమటింటి దుర్గరాజు, చింత శ్రావణ్, తదితరులు ఉన్నారు.

# అంకంపాలెం లో ఫ్రెండ్షిప్ ఆధ్వర్యంలో

## టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఘన ప్రారంభం



తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 5

దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామంలో ఈరోజు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రముఖులు... ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటీసీ శ్రీ పైడి వెంకటేశ్వరావు ,ఎంఎల్ఏ సోదరుడు శ్రీకాంత్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం వాణి , అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ.గురుమూర్తి , పట్వారిగూడెం సర్పంచ్ కూరం . అర్జున్ రావు ,మాజీ ఎంపీటీసీ సోడెం.గంగరాజు ,పా సర్పంచ్ కొమరం.శ్యామల పట్వారిగూడెం ఉప సర్పంచ్ బొల్లికొండ నాగేశ్వరావు ,ఆర్లపెంట ఉప సర్పంచ్ కట్టం.ప్రసాద్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక



కామారెడ్డి , జనవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి దేవునిపల్లి కి చెందిన 34వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు లధురి శ్రీనివాస్ యాదవ్, లధురి రామ్ యాదవ్, లధురి నాగార్జున యాదవ్ గార్లు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వనికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వనిత రవి , వైస్ ఎంపీపీ నరేష్ , వెంకటి పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కామారెడ్డి, జనవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబీబీపేట్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన అల్వాల శ్రీనివాస్ అనే స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ 97-98 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ముందుకు వచ్చి 30,000 ఆర్థిక సహాయం అందించారు తమ వంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సేకరించిన రూ.30,000 రూలు నగదును మృతుని కూతురు పేరు మీదు పోస్ట్ ఆఫీస్ లో జమ చేసి ధ్రువపత్రాలను మిత్రుని దశదినకర్మ రోజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం నాగరాజ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, విశ్వనాథం,బాల్ చంద్రం, కిషన్, పండరి, మాధవ్ రెడ్డి ఉమాకర్ రెడ్డి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## లింగాయపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్

-26,183 నగదు స్వాధీనం



పాపన్నపేట మండలం (తెలంగాణ పత్రిక) జనవరి 05

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం లింగాయపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు, పాపన్నపేట పోలీస్ సిబ్బంది కలిసి జూదంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది. దాదిగారి కృష్ణగౌడ్, పుట్టి బాగయ్య, వగ్గు యాదయ్య, మెగావత్ కిషన్, నీరుడి లక్ష్మణ్ అదేవిధంగా పేకాటలో పాల్గొని పరారైన వ్యక్తులు గుండమ్మ సాయిలు,పుట్టి బండాల సత్యనారాయణ,బెస్త వెంకటేశం,బుద్ధి సాయమ్మ,కర్రె సాయమ్మ సాయిలు,కోలా ధన్సింగ్ జూదం ఆడుతున్న ప్రదేశం నుండి మొత్తం రూ.26,183/- నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి పై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. పరారైన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారు మాట్లాడుతూజిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. కష్టపడానిదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

## కథలకు ప్రశంస పత్రాలు అందుకున్న లింగన్నపేట విద్యార్థులు




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 5

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట విద్యార్థులు మణికొండ వేదకుమార్ సంపాదకులుగ బాలచెలిమి మాసపత్రిక వారు నిర్వహించిన జాతీయ కథలపోటీలకు 714 కథలు రాగ 92 కథలను ఎంపిక చేయగా అందులో లింగన్నపేట 9వ తరగతి విద్యార్థులవి 3 కథలు ఉండడం విశేషం.వారు ముద్రించిన కథల పుస్తకంలో పి.రిషిక, జి.తేజస్విని, ఎన్ జోగేశ్వర్ లు రాసిన కథలకు చోటు దక్కినందుకు గాను ప్రధానోపాధ్యాయుల గంగారాం చక్కని సన్మానం చేయడంతో పాటు బాలచెలిమి వారు పంపిన పుస్తకాలను, ప్రశంసా పత్రాలతో పాటు కథలు పంపిన విద్యార్థులకు కూడా ప్రశంసా పత్రాలను అందించి, అభినందించారు. పిల్లలను సాహిత్యంవైపు నడిపిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు ఎం నరేందర్,కె రాజయ్యలను కూడా అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తుల సత్వరమే పరిష్కారం

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 05 జనవరి

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సంబంధిత దరఖాస్తులు 32, పెన్షన్ 10, ఇందిరమ్మ ఇండ్లు 2, ఇతర 18, తో కలిపి మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగారావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ల డ్రైవింగ్ మృత్యుపాశం: నిబంధనలు అతిక్రమిస్తే యజమానులపై క్రిమినల్ కేసులు

-మంచిర్యాల ఎంవీఐ కిషోర్ చంద్ర హెచ్చరిక
-రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రాఘవేంద్ర పాఠశాలలో అవగాహన సదస్సు

తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 5 :

రోడ్డు ప్రమాదాల రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2026' మండల కేంద్రంలో వేగంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంచిర్యాల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (MVI) కిషోర్ చంద్ర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు.






**మైనర్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం**

మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు కేవలం ఒక కుటుంబానికే కాకుండా సమాజానికే తీరని లోటని కిషోర్ చంద్ర పేర్కొన్నారు. "మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదు. ఒకవేళ 18 ఏళ్ల లోపు పిల్లలు వాహనం నడుపుతూ కనిపిస్తే, వాహన చట్టం ప్రకారం సంబంధిత యజమానులను బాధ్యులుగా చేస్తూ కేసులు నమోదు చేయడం జరుగుతుంది" అని స్పష్టం చేశారు. లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల యజమానులు జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**రక్షణ కవచాలే ప్రాణధారం**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్లే అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయని సదస్సులో గణాంకాలతో సహా వివరించారు. ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరూ నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, అలాగే ఫోర్ వీలర్స్ నడిపే వారు సీట్ బెల్ట్ ధరించడం ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఇతర వాహనదారుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.

**తనిఖీలు ముమ్మరం - పత్రాలు తప్పనిసరి**

వాహనదారులు రోడ్డుపైకి వచ్చే ముందు వాహన కండిషన్‌ను నిశితంగా పరిశీలించుకోవాలని, ముఖ్యంగా బ్రేక్ సిస్టమ్, లైటింగ్, టైర్ల పరిస్థితి బాగుండాలని సూచించారు. వాహనానికి సంబంధించిన ఆర్‌సీ (=జ), ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అన్ని ధ్రువీకరణ పత్రాలను వెంట కలిగి ఉండాలని, తనిఖీల సమయంలో పత్రాలు లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

**విద్యాసంస్థల బాధ్యత**

రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన డ్రైవింగ్ అలవాట్లు చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థుల చేత రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీన్ హేమలత షిండే మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**వార్తా ముఖ్యాంశాలు:**

మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులకు జైలు శిక్ష తప్పదు.
హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి.
వాహన పత్రాలు లేని పక్షంలో భారీ జరిమానాలు.
ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి.

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం







-ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

అనంతగిరి : జనవరి 01(తెలంగాణ పత్రిక)

అనంతగిరి మండలంలోని గోండ్రియాల గ్రామంలో నిర్వహించిన అనంతగిరి మండలం బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరయ్యారు.సభ ప్రారంభానికి ముందు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, మోసపూరిత హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే పద్ధతిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అనేక హామీలు ఇచ్చి గెలుపు కోసం ప్రయత్నించినప్పటికీ ప్రజలు వారికి గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్షగా ప్రజలు భావిస్తున్నారని, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలు సాధించడం ద్వారా ఇది స్పష్టంగా నిరూపితమైందని తెలిపారు. రాజకీయాల్లో గెలుపు-ఓటములు సహజమని, ఓటమికి నిరాశ చెందకుండా వైఫల్యాలకు కారణాలను విశ్లేషించుకుని ముందుకు సాగితే భవిష్యత్తులో తప్పకుండా విజయాలు సాధించవచ్చని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అలాగే ప్రజాప్రతినిధులలో సర్పంచ్ పదవి అత్యంత గొప్పదైన బాధ్యతాయుతమైన పదవని, ఈ అవకాశం అందరికీ లభించదని,లభించిన ఈ అవకాశాన్ని గ్రామ అభివృద్ధికి వినియోగిస్తూ, మీపై నమ్మకం ఉంచిన ప్రజలకు పూర్తి న్యాయం చేయాలని సూచించారు. ప్రజాక్షేత్రంలో గెలుపొందలేని కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికైన సర్పంచులను ప్రలోభాలకు గురిచేసి తమ పార్టీలో చేర్చుకునే ప్రయత్నాలు చేస్తుందని, అలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు వచ్చేలా మీరు నిలబడి భవిష్యత్ లో మరింత ఎత్తుకు ఎదగాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి ప్రచారం నిర్వహించిన ప్రతి కార్యకర్తను బీఆర్ఎస్ పార్టీ కాపాడుకుంటుందని, రాబోయే రోజుల్లో పార్టీ తరపున అందరికీ న్యాయం జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంతగిరి మండల పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో 91 దరఖాస్తులు

-కామారెడ్డిజిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,జనవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి లో 91 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించిన ఆయా దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇస్తూ అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూమ్, వ్యవసాయం, పంచాయితీ, తదితర దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూ భారతి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆన్నారు. అనంతరం 90 వ జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశం సోమవారం లో జిల్లా చైర్మన్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన, ఐఖూజ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ TGIPASS ఆన్లైన్ ద్వారా అందిన మొత్తం 1,552 దరఖాస్తులు పరిశీలనకు రాగా, వాటిలో 1,507 దరఖాస్తులు పరిశీలించి ఆమోదించబడినవని, వివిధ కారణాల వల్ల 210 దరఖాస్తులు తిరస్కరించబడినవని అన్నారు. అదేవిధంగా T`PRIDE పథకం (SCP) కింద అజెండా అంశాలను కమిటీ చర్చించింది. ఈ పథకం కింద 5 దరఖాస్తులకు పెట్టుబడి రాయితీగా రూ.16,71,090/- (పదహారు లక్షల డెబ్బై ఒక వేల తొంభై రూపాయలు మాత్రమే) మంజూరు చేయబడిందన్నారు. అలాగే కేటగిరీ కింద 5 దరఖాస్తులకు పెట్టుబడి సబ్సిడీగా రూ.18,05,206/- (పద్దెనిమిది లక్షల ఐదు వేల రెండువందల ఆరు రూపాయలు మాత్రమే)



మంజూరు చేయబడిందని ఇంకా, రెండు కోల్ అలాట్‌మెంట్ ప్రతిపాదనలను కమిటీ ఆమోదించి, తదుపరి చర్యల నిమిత్తం ప్రధాన కార్యాలయానికి పంపించడం జరిగిందన్నారు. ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమొహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇండస్ట్రీ ఆఫీసర్ లాలూ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, డిఐపిసి కమిటీ సభ్యులు , తదితరుకు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2 నుండి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , జనవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు 2026 ఫిబ్రవరి 2 నుండి 2026 ఫిబ్రవరి 21 వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 2026 (సాధారణ & ఒకేషనల్ కోర్సులు) మార్చి2026లో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు (I & II సంవత్సరం) కు సంబంధించి ప్రాక్టికల్ మరియు థియరీ పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాక్టికల్ పరీక్షలు ఒకేషనల్ కోర్సులలో II సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు 02-02-2026 నుండి 21-02-2026 వరకు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 35 పరీక్షా కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

**పరీక్షా సమయాలు :**

ఉదయం 9.00 నుండి 12.00 గంటల వరకు (FN సెషన్)

మధ్యాహ్నం 2.00 నుండి 5.00 గంటల వరకు (AN సెషన్)

మొత్తం ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు : 4,363

ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల సంఖ్య : 35

ప్రభుత్వ కళాశాలలు : 18

ప్రభుత్వ రంగం : 7

ప్రైవేట్ కళాశాలలు : 10

ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలకు సంబంధిత జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు చీఫ్ సూపరింటెండెంట్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. థియరీ పరీక్షలు 25-02-2026 నుండి 18-03-2026 వరకు కామారెడ్డి జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలలో థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పరీక్ష సమయం :

ఉదయం 9.00 నుండి 12.00 గంటల వరకు

పరీక్షా కేంద్రాల వివరాలు :

మొత్తం కేంద్రాలు : 37

ప్రభుత్వ కళాశాలలు : 21

ప్రభుత్వ రంగం : 6

ప్రైవేట్ కళాశాలలు : 10

విద్యార్థుల సంఖ్య :

I సంవత్సరం : 9,013

II సంవత్సరం : 8,926

మొత్తం : 17,939

పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు మార్చి2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం సెక్రటరీ, TSBIE, హైదరాబాద్ ద్వారా ఒక సీనియర్ మోస్ట్ ప్రిన్సిపల్ ఒక సీనియర్ లెక్చరర్‌తో కూడిన జిల్లా పరీక్షా కమిటీని నియమించనున్నట్లు తెలిపారు. TSBIE మార్గదర్శకాల ప్రకారం, థియరీ పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు,ఎ ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులను



నియమించడం జరిగిందన్నారు. ఇతర సౌకర్యాలు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ (02-02-2026 నుండి 21-02-2026 వరకు) కోసం : విద్యార్థులకు వారి సంబంధిత కళాశాలల నుండి పరీక్షా కేంద్రాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఉదయం 7.00 నుండి 8.00 గంటల వరకు మధ్యాహ్నం 12.00 నుండి 2.00 గంటల వరకు TSRTC రీజనల్ మేనేజర్‌ను ఆదేశించారు. ప్రాక్టికల్ పరీక్షల సమయంలో ప్రశ్నాపత్రాల డౌన్‌లోడ్ మరియు ఆన్‌లైన్ మార్కుల అప్‌లోడ్‌కు ఇబ్బందులు తలెత్తకుండా 02-02-2026 నుండి 21-02-2026 వరకు ఉదయం 7.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకుని, పరీక్షా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఆన్ లైన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు.

# వెనిజులాపై అమెరికా దురాక్రమణ యుద్ధం ఆపాలి

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 5

వెనుజుల అధ్యక్షుడు నికోలస్ మధురో, తన భార్యను అమెరికా వెంటనే విడుదల చేయాలని వెనిజులా దేశంపై అమెరికా దురాక్రమణ యుద్ధాన్ని నిలిపివేయాలి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో వెనిజుల దేశంపై అమెరికా అర్ధరాత్రి పూట యుద్ధం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. గండుగులపల్లి,దమ్మపేటల లో అమెరికా అధ్యక్షుడు ట్రంపు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలియజేయటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ అమెరికా దేశం వెనుకబడ్డ దేశాలపై, అధిక ఖనిజాలు ఉన్న, చమురు సంపద ఉన్న వెనిజులని ఆక్రమించడం కోసం సంపదపై ఆధిపత్యం కోసమే దాడులను చేస్తూ యుద్ధాలకు పాల్పడుతూ ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవడానికి చేస్తున్న సామ్రాజ్యవాదం ప్రత్యేకంగా పోరాడాలని,వెనుజుల దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, తన భార్యను అమెరికా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచ ఆధిపత్యానికి వ్యతిరేకంగా వెనుజుల ప్రజల కు అండగా నిలబడదామనిఅన్నారు అలాగే భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండి




ఆదినారాయణ, కేసరి వెంకటేష్, పద్దం జోగయ్య, పండూరి వీరబాబు, కాక లక్ష్మయ్య, శ్రీరామ్ మూర్తి, కిరణ్,శీలం మార్కండేయులు, పిచ్చయ్య, గంగాధర రాఘవులు, తదితరులు పాల్గొన్నారూ

# ఇదిగో మీ పత్రిక శైలిలో సవరించిన, క్రమబద్ధమైన వార్త కథనం

-పట్టు వదలని విక్రమార్కుడు ఎమ్మెల్యే జీఎంఆర్ ఫలించిన కృషి

-మరికొద్ది రోజుల్లో పటాన్చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 5 తెలంగాణ పత్రిక

రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు శుభవార్త. పటాన్చెరు పట్టణ కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు సంబంధించిన న్యాయపరమైన చిక్కులు తొలగిపోయాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) పట్టుదలతో సాగించిన దీర్ఘకాలిక ప్రయత్నాలు చివరికి ఫలించాయి. పటాన్చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు హైకోర్టులో లైన్ క్లియర్ అయ్యిందని ఎమ్మెల్యే జీఎంఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కార్యాలయం ఏర్పాటు కోసం చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు రిజిస్ట్రేషన్, స్టాంప్స్ ఇన్స్పెక్టర్ జనరల్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్చెరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 2023లో జీఓ నెంబర్ 30 జారీ కాగా, అందులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సైతం పటాన్చెరులో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అయితే, ఈ నిర్ణయంపై కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో జీఓ నెంబర్ 30 అమలుపై స్టే విధించబడింది. ఫలితంగా



పటాన్చెరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు ప్రక్రియకు ఆటంకం ఏర్పడింది. ఈ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో గత రెండేళ్లుగా నిరంతరంగా సాగిన ప్రయత్నాలకు తాజాగా సానుకూల ఫలితం లభించింది. ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం సంగారెడ్డిలోనే కొనసాగించడంతో పాటు, పటాన్చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు ప్రారంభించేందుకు తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని హైకోర్టుకు తెలియజేయడంతో అడ్డంకులు తొలగిపోయాయి.

**అతి త్వరలో సేవల ప్రారంభం**

న్యాయపరమైన సమస్యలు పరిష్కారమవడంతో



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Revenue (Registration.II) Department – Re-organisation of Sub District of Sangareddy and creation of Sub District of Patancheru in Medak Registration District-Orders Issued.

REVENUE (REGISTRATION-II) DEPARTMENT

G.O.Ms.No.176 Date: 31-12-2025.

Read the following:-

1. G.O.Ms.No.30, Revenue (Regn.II) Department, dated: 25.03.2023.
2. Orders of the Hon'ble High Court in W.P No.9005 of 2023, dt: 06.10.2025.
3. From the Commissioner & Inspector General of Registration & Stamps Hyderabad Lr. No. G3/5205-1/2016, Dated: 16.10.2025.

*****

ORDER:

In the references 1st read above, orders were issued for re-organisation of Sub District (Sub- Registrar Office) of Sangareddy, and to create a new Sub District (Sub Registrar Office) to amalgamate the said office with the Registrar Office, Medak at Patancheru and to change the Head Quarters of Registrar Office, Medak from Sangareddy to Patancheru, subject to the condition that the staff will be adjusted, on redeployment basis.

2. In the reference 3rd read above, the Commissioner & Inspector General of Registration & Stamps, Hyderabad informed that, certain requests have been made by the public representatives for shifting the SRO Patancheru from Sangareddy to Patancheru without resorting to shifting of Office of the District Registrar, Medak from Sangareddy to Patancheru. Further, the District Collector Sangareddy requested to retain the District Registrar Office Medak at Sangareddy as it as existing at Sangareddy headquarters and new Sub-Register Office may be created at Patancheru to cater the Mandals of Patancheru, Amenpur and Ramachandrapuram. The Hon'ble High Court in the reference 2nd read above, have permitted the Government to issue a fresh G.O to the extent of not shifting the District Registrar office from Sangareddy to patancheru and be retained at Sangareddy and to annul G.O.Ms No.30, Revenue (Regn.II) Department Dt: 25.03.2023.

3. In the circumstances reported by the Commissioner and Inspector General of Registration & Stamps, Telangana, Hyderabad and in pursuance of the orders of the Hon'ble High Court, Government, hereby order for reorganisation of Sub Registrar Office (SRO) of Sangareddy to create new Sub-District (SRO) at Patancheru, subject to the condition that, the staff will be adjusted on redeployment basis, duly annulling the earlier orders issued vide the reference 1st read above.

4. Accordingly, the following notifications will be published in an Extraordinary issue of Telangana Gazette dt:-31-12-2025.

NOTIFICATION-I

In exercise of the powers conferred under sections 5 read with Section 7 (1) of the Registration Act, 1908 (Act 16 of 1908) and in partial modification of the earlier notifications issued in this behalf, Government of Telangana hereby reorganize the Sub-District (Sub Registrar office) of Sangareddy and create new Sub-District (Sub Registrar Office) at Patancheru as following. The jurisdiction of the Sub-Districts so reorganized/created at Column No. (4) is mentioned in Column No. (5). These orders shall come into effect on and from 01.01.2026.

Contd...2

అతి త్వరలో పటాన్చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. తొలుత పటాన్చెరు డివిజన్ పరిధిలోని పాత ఎమ్మార్వో కార్యాలయంలో తాత్కాలికంగా కార్యకలాపాలు కొనసాగుతాయని చెప్పారు. శాశ్వత భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాల స్థలం కేటాయించాలని గతంలోనే ప్రభుత్వానికి విన్నవించినట్లు ఆయన పేర్కొన్నారు. అమీన్పూర్, రామచంద్రాపురం, పటాన్చెరు రెవెన్యూ మండలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఇకపై పటాన్చెరులోనే జరగనున్నాయి. దీంతో ప్రజల సమయం, వ్యయం ఆదా అవుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పీఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజన మోడల్ సోలార్ విలేజ్ పథకానికి భిక్కనూరు ఎంపిక






కామారెడ్డి , జనవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పీఎంసూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన – మోడల్ సోలార్ విలేజ్ పథకంలో భాగంగా, కామారెడ్డి జిల్లాలో భిక్నూర్ గ్రామం మోడల్ సోలార్ విలేజ్ గ్రామంగా గత అక్టోబర్, 2025లో జిల్లా స్థాయి కమిటీ పీఎంసూర్యఘర్ మార్గదర్శకాల ప్రకారం ఎంపిక చేయడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి కమిటీ, ఆదేశాలనుసారం, టిజి రెడ్కో, పంచాయతీ అధికార్లు క్షేత్ర స్థాయిలో భిక్నూర్ గ్రామంలో పర్యటించి అవసరమైన ప్రభుత్వ భవనాలకు, వివిధ స్థల్లో సోలార్ సిస్టంలను ఏర్పాటుకోసం వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను తయారు చేసి జిల్లా స్థాయి కమిటీకి సమర్పించడం జరిగింది. దీనిలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటి సమావేశం, కలెక్టరేట్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మోడల్ సోలార్ విలేజ్ అయిన భిక్నూర్ గ్రామంలో గల వివిధ రకాల ప్రభుత్వ భవనాలపై 116 కె.వి సామర్థ్యం గల 28 ప్రభుత్వ భవనాలపై సోలార్ గ్రిడ్ కనెక్టెడ్ సోలార్ పవర్ సిస్టంలు ఏర్పాటు కోసం,28 గ్రామంలోని గుర్తించిన వివిధ స్థలల్లో 20అంశం సోలార్ వీధి దీపాలు ఏర్పాటు కోసం, 1500లీ గల సోలార్ వాటర్ హీటర్ గ్రామంలో గల రెసిడెన్షియల్ హాస్టల్లో ఏర్పాటుకు వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను ను కలెక్టర్, జిల్లా స్థాయి కమిటి పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సమావేశం లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# “రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి!




సదాశివనగర్, జనవరి5(తెలంగాణ పత్రిక):

రహదారి భద్రతా నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని రోడ్డు రవాణా శాఖ అధికారులు సూచించారు.జాతీయ రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా సదాశివనగర్ మండలం పద్మాజీవాడి పురస్కరించుకుని శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని కోరారువాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు.అవగాహన లోపం,అధిక వేగం,నిర్లక్ష్యం,మద్యం సేవించి వాహనాలు నడపడం,సెల్‌ఫోన్ డ్రైవింగ్,ట్రిపుల్ డ్రైవింగ్,ఓవర్ టేకింగ్ తదితర తప్పుల వలన ప్రమాదాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి,ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# “ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎన్నిక‘



సదాశివనగర్, జనవరి5(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు.అధ్యక్షుడిగా కయ్యాల నర్సింలు యాదవ్,ఉపాధ్యక్షుడిగా ఎడ్ల గంగారంతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగారెడ్డి,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు లింగగౌడ్,సిడిసి చైర్మన్ ఈర్దదుర్గేన్,ఏఎంసీ చైర్మన్ సంగ్యానాయక్,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్,సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి,సర్పంచ్ రాధాబాయి శ్యామ్రావు,నాయకులు,సోమల రూపేందర్ రెడ్డి,గాదారి శ్రీనివాసరెడ్డి,శంకర్ నాయక్,పొన్న దేవేందర్,గ్రామ అధ్యక్షుడు చిన్నన్న,వార్డు సభ్యులు కాట్యాడ హరీష్ రావు,శ్రీనివాస్ గౌడ్,ఆయా గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు



కామారెడ్డి, జనవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పిట్లం, బాన్సువాడ, కామారెడ్డి ప్రాంతాల్లో స్కూల్ బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ పత్రాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు తదితర భద్రతా ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి స్నిగ్ధ స్కూల్ బస్సు డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి డ్రైవర్ వాహనానికి సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అలాగే అనుమతించిన పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించకూడదని, విద్యార్థుల భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వాహనాలను నడపాలని విజ్ఞప్తి చేశారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనని విజయవంతం చేయండి

-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 5



భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జనవరి 7వ తేది అనగా బుధవారం ఉదయం 10గం.లకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేయుచున్నారు.పర్యటన లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులకు(సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు) జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన "ఆత్మీయ అభినందనసభ" ఏర్పాటు చేసారు, ఈసభలో ముఖ్యతిధిగా కెటీఆర్ పాల్గొని గ్రామ ప్రజాప్రతినిధులను శాలువాతో సత్కరించి,అభినందిస్తారని,అలాగే పోటీ చేసిన అభ్యర్థులందరితో ఆత్మీయంగా పలకరిస్తారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ పత్రిక ప్రకటనలో తెలియజేసినారు.ఈ సభకు మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షులు,స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ,సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, అలాగే సీనియర్ నాయకులు, విద్యార్థి, యువజన విభాగం నాయకులు,మహిళా నాయకులు, ఎస్ సి, ఎస్ టీ, బీసీ మైనారిటీ,రైతు సంఘాల ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, ఉద్యమకారులు,కార్మిక సంఘాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై అభినందనసభను విజయవంతం చేయవలసిందిగా దొడ్డా రమేష్ కోరారు

## రోడ్డు భద్రత అధికారుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత ఆరోగ్య శిబిరం



కామారెడ్డి ,జనవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా అధికారి శ్రీ జె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జిల్లా మెడికల్ అధికారుల సహకారంతో డ్రైవర్లు మరియు క్లీనర్లకు ఉచిత కంటి పరీక్షలు సహా ఇతర వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ, డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. రహదారి భద్రతకు డ్రైవర్ ఆరోగ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.

## బిబిపేట అయ్యప్ప స్వాముల శబరిమలయాత్ర




కామారెడ్డి ,జనవరి 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిబిపేట శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో 41 రోజుల మాల దీక్ష వేసుకొని ఈరోజు 39 మంది స్వాములు చంద్రశేఖర్ గురుస్వామి మరియు మనోజ్ పాండే పంతులు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి ధరించి శబరిమలై పోవడం జరిగింది, ఇరుముడి కార్యక్రమానికి వచ్చిన స్వాములందరికీ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు స్వామి, కార్యదర్శి నాగేశ్వర్ స్వామి, కోశాధికారి పరశురామగౌడ్ స్వామి మరియు అయ్యప్ప సేవా సంఘం భక్తులు, మాల స్వాములు కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు తొలగించి అన్ని సౌకర్యాలతో నూతన స్మశాన వాటిక నిర్మించాలి

(కరీంనగర్ జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి)జనవరి-5



కలెక్టరేట్ ప్రజావాణిలో 50 మంది సంతకాలతో అలుగునూరు గ్రామ ప్రజల వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు గ్రామ ప్రజలు మానేరు వాగు తీరాన ఉన్న డంపింగ్ యార్డు వల్ల గ్రామంలో ఆరోగ్య,పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అదే సమయంలో మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు కారణంగా కోల్పోతున్న పాత స్మశాన వాటికకు ప్రత్యామ్యంగా అన్ని మౌలిక సౌకర్యాలతో నూతన స్మశాన వాటిక నిర్మించాలని కోరుతూ 50 మంది సంతకాలతో నేడు కరీంనగర్ కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు.ఇది రాజకీయ అంశం కాదని, గ్రామ ప్రజల ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ,పూర్వీకుల గౌరవానికి సంబంధించిన ప్రజల సమస్య మాత్రమేనని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సింగం శ్రీనివాస్, కుంభాల లింగయ్య, తమ్మనవేణి అంజి యాదవ్, లంక స్వామి, సిరిసిల్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ ఓటర్ల జాబితా పై పార్టీ నాయకుల ఆందోళన

కామారెడ్డి టౌన్,జనవరి 5, ( తెలంగాణ పత్రిక )

మున్సిపాలిటీలో ఎన్నికల సన్నాహకాలు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో, వివిధ రాజకీయ పార్టీల నాయకులను అధికారులు ప్రత్యేకంగా పిలిచి ఓటర్ల జాబితా పరిశీలన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలు ఉన్నాయని పేర్కొన్నారు.నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఓటర్ల లెక్కలు వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉన్నట్టు మాకు సమాచారం అందింది. అనేక పేర్లు పునరావృతమైనా, కొంతమంది నిజమైన ఓటర్ల పేర్లు లేకపోయాయి. అర్హతలు లేని వ్యక్తులు కూడా జాబితాలో ఉన్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులను నేరుగా ప్రశ్నించిన పార్టీ నాయకులు, ఎన్నికల నిష్పాక్షిక నిర్వహణ కోసం ఓటర్ల జాబితాను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది అని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఎన్నికల ప్రక్రియపై భరోసా నిలపాలంటే ఈ ప్రక్షాళన తక్షణమే చేపట్టాలని వారు సూచించారు.సమావేశం అనంతరం పలు పార్టీలు సంయుక్తంగా తీర్మానిస్తూ, జాబితా సవరణ పనిని పారదర్శకంగా నిర్వహించేందుకు స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని అధికారులను కోరాయి. సభలో అధికారులు కూడా ప్రజా అభిప్రాయం మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ



సమావేశం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఓటర్ల జాబితా ఖచ్చితతపై ఉద్భవించిన ఈ ఆందోళన రాబోయే ఎన్నికలపై కూడా ప్రభావం చూపవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కుంచం వీరమ్మ పార్థివ దేహానికి నివాళులు.... ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 5:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్యాలగూడ నియోజకవర్గం వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు కుంచం బక్కయ్య సతీమణి వీరమ్మ అకాల మరణం చెందడం జరిగింది. ఆ విషయం అక్కడి స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి పార్థవ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించరు. అనంతరం వారి కుటుంబ సభ్యులను



కలిసి వారికీ ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికీ మనోధైర్యం కల్పించారు. అనంతరం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి సతీమణి బత్తుల మాధవి ఆమె



పార్థివ దేహానికి నివాళులర్పించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు ఉన్నారు.

## విద్యా సంవత్సరం పూర్తి కాక ముందే ఫీజులు కట్టాలని వేధిస్తున్న కార్పొరేట్ కాలేజీలు

-అలాంటి జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

-ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 5:(తెలంగాణ పత్రిక):-

కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. విద్యా సంవత్సరం పూర్తి కాకముందే 80శాతం ఫీజులు కట్టిన పూర్తి ఫీజులు కట్టాలని విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తూ రికార్డ్స్ ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నయని ఇలా వేధింపులకు గురి చేస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నాంపల్లి లోని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి లేకపోవడం వల్ల కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తునాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజులు మొత్తం ఒకే సారి కట్టాలని ఒత్తిడి చేసే కళాశాలలపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణా ఆదిత్య సానుకూలంగా స్పందించినట్లు లింగం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ ఉన్నారు.



## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

-పాలకవర్గాన్ని సన్మానించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 5



సుజాతనగర్ పాత అంజనాపురం సర్పంచ్ ఎట్టి నిర్మల, ఉప సర్పంచ్ స్వరూప రాణి, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి హాజరయిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు. పాతఅంజనాపురం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత అంజనాపురం నూతన సర్పంచ్ గా నిర్మలమ్మ ఎన్నికవ్వడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. నిర్మల గెలుపుకు గ్రామస్తులు కృషి చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు.

## పద్మావతి ఖని మైన్ ను సందర్శించిన కోల్ క్వాలిటీ ఆర్గనైజషన్ బృందం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 5



సోమవారం న కొత్తగూడెం ఏరియా లోని పద్మావతి ఖని మైన్ ను కోల్ క్వాలిటీ ఆర్గనైజషన్ బృందం వారు సందర్శించారు. పద్మావతి ఖని మైన్ నందు అన్యువల్ కోల్ గ్రేడ్ వెరిఫికేషన్ కొరకు కోల్ క్వాలిటీ ఆర్గనైజషన్ బృందం వారు సందర్శించారు. ప్రతి సంవత్సరం ఉత్పత్తి అవుతున్న బొగ్గు నాణ్యతను తనిఖీ లో భాగంగా కోల్ క్వాలిటీ ఆర్గనైజషన్ బృందం వారు సందర్శించి పద్మావతి ఖని మైన్ నందు ఉత్పత్తి అవుతున్న బొగ్గు యొక్క నాణ్యతను మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు అండర్ గ్రౌండ్ మైన్ కి వెళ్ళి బొగ్గు ఉత్పత్తి చేయు ప్రదేశాలకు వెళ్లి పరిశీలించారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీనివాస్ (సీసీఓ), దుర్గ ప్రసాద్, (డీజీఎం) కోల్ క్వాలిటీ కంట్రోల్, కార్పొరేట్, కే.ఎస్.ఎన్ రాజు, డీజీఎం (కోల్ క్వాలిటీ కంట్రోల్), కొత్తగూడెం ఏరియా, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహాతో, మేనేజర్ డాక్టర్ ఎం.వి.ఎన్ శ్యామ్ ప్రసాద్, క్వాలిటీ కంట్రోల్ ఇంచార్జి శ్రావణ్ కుమార్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా సర్పంచ్ల సంఘం కార్యవర్గం ఎన్నిక జిల్లా అధ్యక్షునిగా మన్నె కళ్యాణ్ ముదిరాజ్





-ఉపాధ్యక్షుడిగా బాలయ్య గారి సంధ్యా రామకృష్ణారావు
-వర్కింగ్ అధ్యక్షుడిగా వీరన్న గారి కృష్ణారెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 05 (తెలంగాణ పత్రిక):
గ్రామాల సమగ్ర అభివృద్ధికి మెదక్ జిల్లా సర్పంచుల సంఘం కార్యవర్గం అంకితభావంతో కృషి చేయాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం మాసాపేట మండల పరిధి ఓ ప్రైవేటు వెంచర్లో జిల్లావ్యాప్తంగా ఉన్న సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులతో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల వ్యవస్థాపకుడు భూమన యాదవ్ రాష్ట్ర సర్పంచుల అధ్యక్షుడు ఆశాదీప్ రెడ్డి అధ్యక్షతన మెదక్ జిల్లా సర్పంచ్ల సంఘం కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యవర్గంలో మెదక్ జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా మనోరబాద్ మండలం కోనయ్య పల్లి చెందిన మన్నే కళ్యాణ్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామానికి చెందిన బాలయ్య గారి సంధ్యా రామకృష్ణారావు, వర్కింగ్ అధ్యక్షుడిగా మాసాయిపేట్ మండలానికి చెందిన వీరన్న గారి కృష్ణారెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఆశా దీపా రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు అంకితభావంతో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని నడిపించాలని సూచించారు. రెండేళ్లుగా నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులు త్వరలోనే విడుదలవుతాయి అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడారు. అనుభవం గల సర్పంచులు ఉన్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి బాటలో నడుచుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. నరసాపూర్



# పల్లె దవాఖానాల్లో“ కానరాని వైద్య సేవలు

-సమయపాలన పాటించని వైద్య సిబ్బంది
-వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్న జిల్లా వైద్యాధికారి.....
-వారి మాటలను బేఖాతర్ చేస్తున్న పల్లె వైద్యాధికారి సిబ్బంది
-నోటి కందని ద్రాక్షల వైద్యుల పనితీరు
-తమదైన శైలిలో రిజిస్టర్లో సంతకాలు






పరకాల /గీసుకొండ జనవరి 05 తెలంగాణ పత్రిక
గీసుకొండ మండలంలోని కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ పల్లె దవాఖాన తీరు చూస్తే శోచనీయం , ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ పల్లె దవాఖాన లు , వైద్య సిబ్బంది, పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యం వల్ల, సమయపాలన పాటించకుండా తమ ఇష్టమొచ్చిన సమయానికి హాజరై సేవలందించడంలో విఫలమవుతున్నారు , గీసుకొండ మండల పరిధిలోని కొమ్మాల పల్లె దవఖానలో వైద్యాధికారి తో పాటు అదే బాటలో వైద్య సిబ్బంది, అలాగే కొమ్మల పల్లె దవఖాన లో వైద్యాధికారి తోపాటు ఆశాలు ఒక ఏఎన్ఎం ఉన్నారు, వీరు విధి నిర్వహణలో భాగంగా ఉదయం 9 నుండి సాయంకాలం 4వరకు విధులు నిర్వర్తించవలెను కానీ ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారాని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు... వైద్యాధికారి సిబ్బంది సమయపాలన పాటించకపోవడం పొంతన లేని సమాధానం చెప్పుడం వల్ల సరైన సమయంలో సరియైన వైద్యం అందుతలేదని ప్రజలు మండిపడుతున్నారు..... మండల వైద్యాధికారిణి వివరణ కోరగా నోటీసు జరిచేస్తానని నెక్స్ట్ టైం ఇలా జరగకుండా లెటర్ రాయించుకుంటానని వారు అన్నారు.

# మున్నూరు కాపు ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం






నర్సంపేట జనవరి 05 తెలంగాణ పత్రిక
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాల నుండి ఇటీవల స్థానిక ఎన్నికలలో విజయం సాధించిన, 3 ముగ్గురు ఉపసర్పంచ్ లు 13 మంది వార్డు సభ్యులకు నెక్కొండ మండల కేంద్రంలోని మండల మున్నూరు కాపు సంఘం భవనం కార్యాలయం నందు మండల సంఘం అధ్యక్షులు మాదాసు రవి అద్యక్షతన జరిగిన సమావేశంలో గెలుపొందిన మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు మండల సంఘం నుండి ఘనంగ సన్మానం చేసి ప్రతి ఒక్కరికి సీల్డ్ మేమొంటో అందించారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాదాసు రవి గారు మాట్లాడుతూ కాపులు గ్రామ గ్రామాన రాజకీయాలకు అతీతంగా ఐక్యతగా ఉంటూ ముందుకు సాగాలన్నారు అలాగే గ్రామ అభివృద్ధిలో భాగస్వాములై గ్రామాలలో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలలో ముందుండి పాల్గొనాలన్నారు మొన్న జరిగిన ఎన్నికలలో కొన్నిచోట్ల కాపులకు మనవాళ్లు పూర్తిస్థాయిలో సహకరించలేదని కొంత మనస్థాపం చెందినారు ఇకనుండి ఏ పార్టీ తరపున పోటీ చేసిన గాని మన కులస్తులకు రానున్న ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలలో పోటీ చేసే కాపు కులాస్తులకు పార్టీలకు అతీతంగా సహకరించాలని మాట్లాడడం జరిగినది ఈ సందర్భంగా మండల మున్నూరు కాపు భవనం స్థల దాతలకు భవనం నిర్మాణంనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఇకనుండి ప్రతినెల 5వ తారీఖున సభ్యులందరం సమావేశమై యధావిధిగా చిట్టి నడిపే కార్యక్రమం ఉంటుందని తెలిపారు అతి త్వరలో నూతన భవనం ప్రారంభోత్సవం కార్యక్రమం కూడ జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సంఘం గౌరవ అధ్యక్షులు కోల జెనార్దన్ ప్రధాన కార్యదర్శి పడాల రవికుమార్ కోశాధికారి బొల్లం రాములు ఉపాధ్యక్షులు యాసం కుమారస్వామి సహాయ కోశాధికారి సుంకర ప్రసాద్ సహాయ కార్యదర్శి ఎడ్ల సురేందర్ మద్దికుంట నాగేందర్ గౌరవ సలహాదారులు బైరు కుమార్ స్వామి గై సంపత్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్ పడాల సురేందర్ ముఖ్య అతిధులు ఆవుల శ్రీనివాస్ పాల్గొన్నారు సన్మానం చేసిన ప్రజాప్రతినిధులు మాదాసు వెంకన్న ఉపసర్పంచ్ బండారు మమత రాజుమహేందర్ ఉపసర్పంచ్ పసునూటి యాకయ్య ఉపసర్పంచ్ చీకటి వెంకన్న వార్డు మెంబర్ తాత హైమ వార్డ్ మెంబర్ కోల రజిత వార్డ్ మెంబర్ చింతల పురుషోత్తం వార్డ్ మెంబర్ యాసం హరికృష్ణ వార్డు మెంబర్ గుండెబోయిన కవిత వార్డు మెంబర్ గై స్వప్న వార్డ్ మెంబర్ సలుగు సుప్రియ వార్డ్ మెంబర్ గంట అజయ్ వార్డ్ మెంబర్ కొండపర్తి శ్రావణి వార్డ్ మెంబర్ గజ్జల సుమత వార్డ్ మెంబర్ పులి రాజు వార్డ్ మెంబర్ వీరందరికీ ఈరోజు మండల సంఘం నుండి ఘనంగ సన్మానం చేయడం జరిగినది

# వెల్దుర్తి మండల మాజీ వైస్ ఎంపీపీ ని పరామర్శించిన నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి



వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 05 (తెలంగాణ పత్రిక):
వెల్దుర్తి మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ అంగడిపేట సుధాకర్ గౌడ్ కుమారుడు యెల్లందర్ గౌడ్ శనివారం నాడు స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి సోమవారం నాడు వెల్దుర్తి గ్రామంలో సుధాకర్ గౌడ్ నివాసానికి విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ జడ్పీటీసీ సభ్యుడు రమేష్ గౌడ్, పడిగే నరసింహులు,మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, శేఖర్ గౌడ్, నంబూద్రి గుప్తా, జగ్గ అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తోట నరసింహులు, రమేష్ గుప్తా, వెల్దుర్తి ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపల్ కమిషనర్ ను కలిసిన సిపిఎస్ నాయకులు



చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 5
చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశంను చండూరు చేనేత పరిరక్షణ సేవా సమితి (సీపీఎస్)నాయకులు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారు. మున్సిపాలిటీలోని సమస్యలను తెలిపిన వెంటనే స్పందిస్తున్నందుకు సిపిఎస్ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. సిపిఎస్ నాయకులు తెలిపిన వెంటనే చండూరు మున్సిపాలిటీకి స్వర్గపురి వాహనం సమకూర్చడంలో భాగంగా ప్రాధాన్యత జాబితాలో వాహన ఏర్పాటును చేర్చినందుకు సిపిఎస్ నాయకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. 10న ఓటర్ తుది జాబితా విడుదల ఉంటుందని... రిజర్వేషన్ల విషయమై పైనుంచి ఇప్పటికి ఎలాంటి ఉత్తర్వులు లేవని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్,అధ్యక్షుడు చెరిపెల్లి కృష్ణ, నాయకులు రాపోలు జగదీష్,సంగెపు శ్రీనివాసులు, అప్పం శంకర్,మార్కండేయ యువజన సంఘం అధ్యక్షప్రధాన కార్యదర్శులు గంజి గంగాధర్,గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు యూరియా విక్రయాలు



నర్సంపేట/నల్లబెల్లి జనవరి 05 తెలంగాణ పత్రిక
ఒకపక్క యూరియా దొరకగా రైతులు నాన్న ఇబ్బందులు పడుతుంటే యూరియా దొరికిన రైతుల నుంచి అదనంగా బస్తాకు 34 రూపాయలు చొప్పున వసూలు చేస్తు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ఈ తతంగం వరంగల్ జిల్లా నల్లవెల్లి మండలం లో ప్రైవేటు డీలర్ల వద్ద జరుగుతుందని ఇదంతా వ్యవసాయ అధికారుల కను సన్నుల్లోనే జరుగుతుందని రైతులు మండిపడుతున్నారు, ఒక బస్తా కు 266 ప్రభుత్వం సబ్సిడీ రేటు ఉండగా దీనికి అదనంగా 34 రూపాయలు కలిపి ఒక బస్తకు రైతు వద్ద 300 రూపాయలు ప్రైవేట్ డీలర్లు వసులు చేస్తున్నారని అన్నారు, అధికారులే డీలర్లతో కుమ్మక్కై రైతులను నిలుదోపిడి చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు అక్కడే ఉన్న మండల వ్యవసాయ అధికారి ని వివరణ కోరగా హమాలి పేరిట వసూలు చేస్తున్నారని మండల వ్యవసాయ అధికారి అన్నారు.

## ముున్సిపాలిటీ పరిధిలో లేని ఓట్లను ఇక్కడ నమోదు చేయడానికి గల కారణాం ఏంటి

-బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్



నర్సంపేట జనవరి 05 తెలంగాణ పత్రిక

భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో..నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీలో ఉన్నటువంటి 30 వార్డులలో ఓటరు జాబితాలలో అంతా అవకతవకగా మారి ఒక వార్డులోని ఓట్లు మరొక వార్డులో రావడం జరిగింది. అలాగే నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో కాకుండా వేరే మండలాలకు సంబంధించిన ఓటర్లు కూడా ఈ ఓటరు జాబితాలో ఉండడం మరియు వేరే జిల్లాలకు సంబంధించిన ఓట్లు బోగస్ ఓట్లు కూడా ఇక్కడ నమోదు కావడం జరిగింది. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో లేని ఓట్లను ఇక్కడ నమోదు చేయడానికి గల కారణం ఏంటి ఇలా చేయడం ఎవరికి మేలు చేయడం కోసం చేశారు, కావున 30 వార్డుల ఓటరు జాబితాలను మళ్ళీ పరిశీలించి సరియైన విధానంలో ఓటరు జాబితాలను తయారు చేయాలని నర్సంపేట మున్సిపల్ కమిషనర్ కి లిఖితపూర్వకంగా రాసి మెమోరండం ఇచ్చి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జూలూరు మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, కొంకిస విగ్నేష్ గౌడ్, కోమండ్ల సప్తగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, చిలువేరు అన్వేష్, తాళ్లపల్లి రాము మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## చాపలబండ సర్పంచ్ అల్లాటి ప్రభును సత్కరించిన ఆరె కుల సంగం



నర్సంపేట /దుగ్గొండి జనవరి 05 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన అల్లాటి ప్రభు గత నెల 14 నా జరిగిన ఎలక్షన్లు ప్రభు గ్రామ ప్రథమ పౌరునిగా సర్పంచ్ గా గెలుపొందారు చాపలబండ గ్రామానికి చెందిన ఆరే కుల సంఘం తరపున అల్లాటి ప్రభువును శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గ్రామ ప్రథమ పౌరునిగా బాధ్యతలు అప్పగించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని తెలియజేశారు అలాగే కులం తరపున ఈ చిరు సత్కారం ఏర్పాటు చేసినటువంటి కుల సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అలాగే గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి ఎప్పుడు ఉంటుంది అని తెలియజేశాడు గ్రామ అభివృద్ధి తన లక్ష్యంగా ముందుకు వెళ్తానని పేర్కొన్నారు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆరె కుల సంఘం సభ్యులు ఉప సర్పంచ్ ఇతరులు పాల్గొన్నారు

## జిల్లా జడ్జి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి నరసింహ



తెలంగాణ పత్రిక ,సూర్యాపేట జనవరి 5

నూతన సంవత్సరం పురస్కరించుకుని ఈరోజు కోర్టు భవనం నందు జిల్లా జడ్జి లక్ష్మి శారదా గారిని ఎస్పీ నరసింహ గారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేసుల దర్యాప్తు, కోర్టు క్యాలెండర్, నేరస్తులకు శిక్షణ అమలు, లోకాదాలత్ నిర్వహణ గురించి ఈ సందర్భంగా చర్చించారు.

## మోతి మాత క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న నూతన సర్పంచ్ బోయిని రాజు





-అన్న అడుగు జాడలో తమ్ముడు

తెలంగాణ పత్రిక మొగుడంపల్లి ప్రతినిధి జనవరి 05,

మొగుడంపల్లి మండలం లోని మీర్జాపల్లి తాండ లో మోతిమాత జాతర ఉత్సవాలు సందర్భంగా మండలంలోని సర్పంచ్ అయిన బోయిని రాజు(మాజీ సైనికుడు) ముఖ్య అతిథి గా పాల్గొని అనంతరం క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ఆయన మాట్లాడుతూ యువత శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్రతి యువత క్రికెట్,ఫుట్ బాల్,హాకీ లాంటి ఆటలు ఆడుతూ ఉండాలని ఆయన యువతతో అన్నారు. అనంతరం వారి తమ్ముడు బి.విష్ణువర్ధన్(యూత్ కాంగ్రెస్) మాట్లాడుతూ యూవత ఎప్పుడు కూడా వారి యొక్క లక్ష్యనికి దగ్గర ఉంటూ దేశ సేవలో భాగంగా ఉండాలని క్రీడాలో భాగంగా యువత భాగస్వామ్యం కావాలని,యువత చెడు అలవాటులకు దూరంగా ఉండాలని మాట్లాడుతూ అవినాష్,మరియు శ్రీకాంత్ తదితరులు కలిసి 21,000/- రూపాయలు టోర్నమెంట్ కి స్పాన్సర్ చేయడం జరిగింది.

## కోటగిరిలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 5.

కోటగిరి మండల కేంద్రంలోని రోడ్డు భద్రత వార్షికోత్సవాల్లో భాగంగా కోటగిరి ఎస్సై సునీల్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రోడ్డు భద్రత పై ఏ ఎం వి ఐ మణికాంత్ శ్రీనివాస్ తో కలిసి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా కోటగిరి ఎస్సై సునీల్ మాట్లాడుతూ... ఫోర్ వీలర్ వాహనాలలో ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని తెలియజేశారు. వాహనం నడిపేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడొద్దని సూచించారు. వాహనాల ను నడిపేవారు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు .నిబంధనలను ఉల్లంఘించారాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఎస్ఐ సునీల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ బృందం పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ కు సన్మానం

కొత్తగూడ మహిళ మండలి వివో అధ్యక్షులు, సభ్యుల ఆధ్వర్యంలో



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 05. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన, మల్లెల భాగ్యమ్మ ను సోమవారం మహిళా మండలి వివో అధ్యక్షులు, సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులు సర్పంచ్‌కు శాలువా కప్పి, పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు మాట్లాడుతూ.. సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ నాయకత్వంలో కొత్తగూడ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ముఖ్యంగా మహిళల సమస్యల పరిష్కారానికి ఆమె కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం. సర్పంచ్ భాగ్యమ్మ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, తనను గౌరవించిన మహిళా సంఘాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి వివో ప్రతినిధులు, సీసీ విజయ, వివోలు సురేష్, ప్రమీల, జానకి, గ్రామ ప్రముఖులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గూడూరు సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్న వెన్నం శ్రీకాంత్ రెడ్డి

-మానుకోట జిల్లా ప్రజలను సుభిక్షంగా చూడాలని వేడుకోలు





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 05. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

- మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండల కేంద్రం పరిధిలోని వట్టివాగు సమీపంలో గల ప్రసిద్ధ సమ్మక్క, సారలమ్మ ఆలయాన్ని టీపీసీసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెన్నం శ్రీకాంత్ రెడ్డికి ఆలయ పూజారులు దారం సిద్దు, తాటి సుధాకర్, వాసం రమేష్, కోర్స గోవర్ధన్, దారం నరేశ్, పోతయ్య, బుచ్చమ్మ, భద్రమ్మ లు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, మానుకోట ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని దేవతలను ప్రార్థించారు. అనంతరం వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. సమ్మక్క, సారలమ్మ ఆశీస్సులతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తదానంతరం రెడ్యాల గ్రామ అభివృద్ధి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు,మురుగు కాల్వల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్,జనవరి5(తెలంగాణ పత్రిక)





విద్యానగర్ 21 వ డివిజన్ లో 20 లక్షలతో సిసి రోడ్డు,మురుగు కాల్వ నిర్మాణానికి రాంచంద్రాపూర్ కాలనీ 11 వ డివిజన్ లో 25 లక్షలతో సిసి రోడ్లు,మురుగుకాల్వ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ఈ అంతర్గత రోడ్లు,మురుగు కాలువలు నిర్మిస్తున్నామని రాబోయే రోజుల్లో మిగిలిపోయిన అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలలో బోనాల శ్రీనివాస్,వరాల నర్సింగం,చేవెళ్ల మల్లికార్జున్, ఊరడి లత,వెన్నం రజితా రెడ్డి మిర్యాల శ్రీధర్ రెడ్డి,గుడిపాటి రమణా రెడ్డి,తాళ్లపల్లి మహేష్ గౌడ్, భూపతి జగన్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,సుతారి శ్రీనివాస్,నాగరాజు, అనిత,స్వప్న,కవిత తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన....నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 5:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం రోజు మిర్యాలగూడ మెడికల్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షునిగా కొంపెల్లి గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా చిదిరాన శ్రీనివాస్, జనరల్ సెక్రటరి గా శ్రీధర్, ట్రేజరరి గా నల్లమెట్ల నరేష్, ఆర్గనైసింగ్ సెక్రటరి గా ఎండి.రషీద్ ని ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. కావున వారిని సిద్ధార్థ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూనియన్ తరపున మిర్యాలగూడ లో ఎటువంటి సమస్యలు మీ దృష్టికి వచ్చిన సున్నితంగా పరిష్కరించి మెడికల్ యాజమాన్యాలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.షోయబ్, కుటాల రాంబాబు, దెందే నరసింహ తదితరులు పాల్గొన్నారు.